WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, మే 18, 2024 | సంపుటి - 20 | సంచిక 247 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## గ్రూప్-4 ఉద్యోగాలకు త్వరలో సర్టిఫికెట్ వెరిఫికేషన్

హైదరాబాద్, నినాదం:

గ్రూప్–4 ఉద్యోగాల భర్తీకి సంబంధించి త్వరలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. జనరల్ ర్యాంకింగ్ జాబితాను ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. జనరల్ అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో, పీడబ్ల్యూడీ అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో పిలవనున్నారు. కమ్యూనిటీ, నాన్ క్రిమి లేయర్(బీసీలకు), పీడబ్ల్యూడీ సర్టిఫికెట్స్, స్టడీ లేదా రెసిడెన్స్ సర్టిఫికెట్స్ (క్లాస్ 1 నుంచి ఏడు వరకు), రిజర్వేషన్ కలిగి ఉంటే దానికి సంబంధించి డాక్యుమెంట్లు, ఏజ్ రిలాక్సేషన్, క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లు రెడీగా ఉంచుకోవాలని టీఎస్‌పీఎస్సీ సూచించింది.

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ హాల్‌టిక్కెట్ల విడుదల

హైదరాబాద్, నినాదం:

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ 3వ తేదీ వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి మ. 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు.

02

## కాశ్మీర్‌లో రాజకీయ డ్రామాలను కట్టిపెట్టాలి

04

- పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- వలస వెళ్లిన పండిట్లకు భరోసా కల్పించాలి




## కవితపై రాజకీయదురుద్దేశంతో కేసులు

### ఆమె ధైర్యంగా ఉన్నారన్న ప్రవీణ్ కుమార్- ఉదయం తీహార్ జైలులో కవితతో భేటీ

న్యూఢిల్లీ, నినాదం:

లిక్కర్ స్కామ్‌లో అరెస్టై జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ నేతలు ములాఖత్ అయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ పది గంటలకు తీహార్ జైలుకు వెళ్లి ఆమెతో మాట్లాడారు. జైలులో కవితతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్..' కవిత చాలా ధైర్యంగా ఉన్నారు. నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటాననే నమ్మకంతో ఉన్నారు.

02



## మానవత్వం మరచిన తనయులు

- ఆస్తి పంపకాల్లో తేడాతో రెండ్రోజులు తల్లి దహన సంస్కారాలు నిలిపివేత
- చివరకు పంచాయితీ తెగడంతో దహనం
- సూర్యాపేట జిల్లాలో కలచివేసిన ఘటన

వివరాలు 2లో..



## రుణమాఫీపై నిర్ణయం..?

### నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

02

- విభజన అంశాలతో పాటు పలు సమస్యలపై చర్చ
- సచివాలయంలో సిఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం

హైదరాబాద్,మే17(నినాదం):

కొద్ది రోజుల విరామం తరవాత తెలంగాణ మంత్రి వర్గం శనివారం సమావేశం అవుతోంది. పార్లమెంట్ ఎన్నిక లనేపథ్యంలో ప్రభుత్వ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిరది. కోడ్ కారణంగా ఏ పనీ చేయలేక పోయారు. ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు సిఎం రేవంత్, మంత్రులు సచివాలయం నుంచి తమ విధులను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం జరుగనుంది. ఇందులో ప్రధానంగా రైతుల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.



# మాదే విజయం..

### మేం హ్యాట్రిక్ సాధించబోతున్నాం

### ఇండియా కూటమి బలహీనతే మా బలం

02


- రామాలయాన్ని బుల్‌డోజర్లతో కూలుస్తామంటున్నారు
- అలాంటి వారికి ఓటర్లు బుద్ధి చెప్పాలి
- బుల్‌డోజర్ల ఉపయోగం యోగి నుంచి తెలుసుకోవాలి

## యూపి ఎన్నికల ప్రచారంలో మోడీ వ్యాఖ్యలు

**మేం 'హ్యాట్రిక్' కొట్టేందుకు, సమాజంలోని అన్నివర్గాల కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. 500 ఏళ్ల తర్వాత రామాలయం కల సాకారమైందంటే దానికి ప్రజల ఓటు బలమే అందుకు కారణమని అన్నారు. రామమందిరంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తోసిరాజనేందుకు, మందిరంపై బుల్‌డోజర్ నడిపేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్టు తమకు తెలిసిందని, న్యాయబద్ధంగా బుల్డోజర్ నడిపించడం ఎలాగో యోగి ఆదిత్యనాథ్ నుంచి కాంగ్రెస్ వాళ్లు తెలుసుకోవాలని సూచించారు.**

లక్నో, మే17(నినాదం):

రాయబరేలి ప్రజలు ప్రధానిని ఎన్నుకుంటారంటూ కాంగ్రెస్ నేత ఒకరు చెప్పడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం 'హ్యాట్రిక్' సాధించి తీరుతుందని అన్నారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. 'ఇండియా' కూటమి నేతలు ఒక్కొక్కరే జారుకుంటున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ రాజకుమారుడు అఖిలేష్ యాదవ్ ఒక కొత్త ఆంటీ (మమతా బెనర్జీ) గొడుగు కింద చేరారు. ఆ కొత్త ఆంటీ పశ్చిమబెంగాల్‌లో ఉంది. మీకు బయట నుంచి మద్దతు ఇస్తామని ఆ కొత్త ఆంటీ ఇండియా కూటమికి చెబుతోందని మోదీ వ్యాఖ్యానించారు.





# కాంగ్రెస్‌తో.. కరెంట్ కష్టాలు

### తప్పు పాలకులదా ? అధికారులదా ?

### ప్రతినోట.. ఇదే మాట

బిఆర్ఎస్ ప్రభుత్వం కంటె మెరుగైన పాలన అంది స్తారనే ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి కష్టాలు కొనితెచ్చుకున్నట్లుగా ప్రజలు ఫీల్ అవుతున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయడంలో జరుగుతున్న జాప్యం విషయమై అంత వ్యతిరేకత కనిపించక పోయినా కరంట్ విషయంలో మాత్రం ప్రభుత్వ తీరు పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

02

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నినాదం:

చీటికిమాటికి కరంట్ పోవడం, ఎక్కడ పోయిందో తిరిగి ఎంతసేపటికి సప్లై వస్తుందో సంబంధిత అధికారులు ప్రజలకు జవాబుదారీగా కనీసం సోషల్ మీడియా ద్వారా అయినా సమాచారం రిలీజ్ చేయక పోవడం తీవ్రమైన బాధ్యతారాహిత్యంగా జనం భావిస్తున్నారు. ఈ విషయంలో తప్పు పాలక ప్రభుత్వానిదా లేక ట్రాన్స్‌కో అధికారులదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి లాగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరంట్ ఇలా చీటికిమాటికి పోయేది కాదని, ఒకవేళ సప్లై నిలిచిపోతే ఏదోవిధంగా అధికారులు ప్రజలకు సమాచారం అందించేవారు. కరంట్ పోతే ప్రభుత్వానికి ఎక్కడ చెడ్డపేరు వస్తుందో అనే భయంతో బిఆర్ఎస్ నాయకులుగానీ, ఆ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జిలుగానీ ట్రాన్స్‌కో అధికారులకు ఫోన్‌చేసి సప్లై ఎక్కడపోయింది,

## రాజకీయాలకూ ఓ హద్దు ఉండాల్సిందే !

- సుప్రీం నిర్ణయాన్ని తప్పు పట్టడం దారుణం
- న్యాయవ్యవస్థను రాజకీయాల్లోకి లాగరాదు
- కేజ్రీవాల్‌కు బెయిల్‌పై షా వ్యాఖ్యలు అనుచితం

02

న్యూఢిల్లీ, నినాదం:

జకీయాల్లో అధికారమే అంతిమ లక్ష్యంగా రాజకీయ పార్టీలు అన్నీ పని చేస్తున్నాయి. ఇందుకు ఏ పార్టీ కూడా అతీతం కాదు. విభిన్నంగా ఎదిగిన బిజెపి కూడా ఇప్పుడు అధికారమే లక్ష్యంగా పనిచేస్తోంది. అన్నాహజారే మద్దతులో అవినీతి వ్యతిరేకతే అంశంగా రాజకీయాల్లో అడుగు పెట్టిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ కూడా తన మూలాలను మరచిపోయారు. అవినీతి కాంగ్రెస్ అంటూ విమర్శించిన కేజ్రీవాల్ ఇప్పుడు అదే కూటమి లో చేరిపోవడమే గాకుండా...ఇండియా కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు.

## కాపీ పేస్టు ఐజిబిసి షో వేస్టు ?

IGBC

- పచ్చదనం పేరుతో ప్రజల్ని మభ్యపెడుతున్న షోలు
- సందర్శకులే రాలే, వచ్చినోళ్లను పట్టించుకోలే
- పాత కంపెనీలు కొత్తరకం ప్రచారమంటూ వ్యాఖ్య
- షోల పేరుతో లక్షలు గుంజుతున్నారంటూ రియల్టర్ల ఆవేదన



హైదరాబాద్, మే17(నినాదం):

కొత్త సీసాలో పాత సారా అనే విధంగా మారింది ఐజిబిసి ప్రాపర్టీ షో పరిస్థితి. మూడు రోజుల వ్యవధి లక్ష్యంతో పచ్చదనం ప్రాపర్టీ షో పేరుతో శుక్రవారం హైదరాబాదు హైటెక్స్ లో ప్రారంభించిన ఐజిబిసి ప్రాపర్టీ షో పాయిదా లేకుండాపోయింది.

02

# అమేథీతోనే ఉన్నాను.. ఉంటాను..

- అమేథీ నుంచే రాజకీయ ఓనమాలు
- నాకు ఈ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఉద్వేగం

02

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరఫున శుక్రవారంనాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్‌తో పాటు అఖిలేష్ కూడా ప్రచారానికి హాజరయ్యారు.



అమేథి,మే17(నినాదం):

ఐదో విడత పోలింగ్‌లో భాగంగా మే 20న అమేథీలో పోలింగ్ జరుగనుంది. రాహుల్ తన ప్రసంగంలో 42 ఏళ్ల క్రితం తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి అమేథీకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల గురించి తాను ఏది నేర్చుకున్నా అది ఇక్కడి (అమేథీ) నుంచే నేర్చుకున్నానని, ప్రజలే తనకు నేర్పారని చెప్పారు. తాను తొలిసారి అమేథికి వచ్చిన సమయంలో అప్పుడు రోడ్లు కానీ, అభివృద్ధి కానీ లేదన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ హాల్‌టిక్కెట్ల విడుదల

**మొదటిపేజీ తరువాయి**

ఈ నేపథ్యంలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు నేరుగా ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకున్న తర్వాత విద్యార్థులు తమ ఫొటో, సంతకం, పేరు, మీడియంతో పాటు ఏయే స్జబెక్టులు రాస్తున్నామో వాటిని గమనించాలి. వాటిలో ఏవైనా తప్పులు ఉంటే తక్షణమే సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలి. హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్స్ సంతకాలు లేకపోయినప్పటికీ పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఇంటర్ బోర్డు చీఫ్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు జారీ చేసింది.

## కవితపై రాజకీయదురుద్దేశ్యంతో కేసులు

**మొదటిపేజీ తరువాయి**

రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసులని లాయర్‌కి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ అరెస్టు చేసిరంటేనే ఎంత దారుణంగా ఉన్నారో అర్థం అవుతుంది. రాత్రికి రాత్రి జడ్జిని మార్చారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆ ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తారు, అందులో ఉన్నవాళ్ళందరిని దోషులుగా చేరుస్తామంటే ఎలా?. రైతు చట్టాలు సహా అనేక పాలసీలు మోడీ తీసుకొచ్చారు. అవి ఎవరి ప్రయోజనాలకోసం తీసుకొచ్చారని అన్నారు. కవిత దగ్గర నుంచి ఒక్క రూపాయి డబ్బు దొరక్కుండా పీఎంఎల్‌ఏ ఎలా వర్తిస్తుందని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. లంచం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేవని... అవినీతి నిరోధక చట్టం ప్రకారం సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తారని నిలదీశారు. వాళ్ళ పేర్లు, వీళ్లా పేర్లు చెప్పండి అంటూ కవితపై అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లుగా కవిత చెప్పారు. ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బీజేపీ లో చేరినవారిపై ఒకలా, చేరనివారిపై మరోలా సెలెక్టివ్ గా ఈడీ వ్యవహరిస్తోంది. విపక్షాల గొంతు నొక్కేందుకు సీబీఐ, ఈడీ ని బీజేపీ వాడుకుంటుంది. బాల్క సుమన్ మాట్లాడుతూ... 'కవిత మానసికంగా బలంగా ఉన్నారు. విపక్ష నాయకులను అణిచివేయలనే అన్యాయంగా కవితను ఈకేసులో ఇరికించారు. న్యాయస్థానలపై నమ్మకం ఉంది, న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నారు. బీజేపీకి ఎవరు ఎదురు ఉండకూడదనే ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేసింది. ఢిల్లీ లిక్కర్ కేసు కేసే కాదు, అదొక పాలసీ... దాన్ని బూచిగా చూపించి తెలంగాణలో బిఆరెస్, ఢిల్లీలో ఆప్ పార్టీని దెబ్బతీసే కుట్ర. లిక్కర్ పాలసీతో ఢిల్లీ ప్రభుత్వానికి లాభమే జరిగింది. బీజేపీ వంటకాన్ని వండి....సీబీఐ, ఈడీని ఆప్, బిఅరెస్ మీదకి వదిలింది. ఇలాంటి కేసులతో మమ్మల్ని భయభ్రాంతులకు గురి అవుతామనే భ్రమలో బీజేపీ నేతలు ఉన్నారు, కానీ భయపడే ప్రసక్తే లేదు. దేశంలో పాసిస్ట్ పాలన నడుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా దెబ్బతిన్నది. బీజేపీ 220 సీట్లు దాటదు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ప్రతిపక్షాల నేతలను జైల్లో పెట్టి ప్రజాతీర్పును వారికి అనుకూలంగా మార్చుకునే ఎత్తుగడలకు ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పనున్నారు. బీజేపీ కి వ్యతిరేకంగా ఎన్ని కేసులు పెట్టిన తలవంచకుండా పోరాటం చేస్తాం. మొండిగానే పోరాడుతామని కవిత చెప్పారు.

## మానవత్వం మరచిన తనయులు

సూర్యాపేట:

మానవత్వం మంట కలిసిపోతుంది. మానవ సంబంధాలు, విలువలు రోజురోజుకు దిగజారుతూ అంతరించిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ఒకప్పుడు ప్రేమానురాగాలు ఉండేవి. రాను రాను డబ్బుపై వ్యామోహం పెరిగి బంధుత్వాలు తగ్గుకుంటూ వస్తున్నాయి. ఆస్తి పాస్తులు ఉంటే చాలు తల్లిదండ్రులు కూడా అవసరం లేదని రుజువు చేస్తున్న ఘటనలు చూస్తున్నాం. తల్లిదండ్రులు తమ బిడ్డలను ఎంతో ప్రేమానురాగాలతో పెంచి పెద్ద చేస్తారు. కానీ చివరికి అలాంటి తల్లిదండ్రులని పట్టించుకోని దీన స్థితి నెలకొంది. బంగారం, డబ్బుల కోసం చివరకు చనిపోయిన తల్లి అంత్యక్రియలు నిర్వహించకుండా రెండు రోజులు రోజులు ఆపిన ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని కందులవారి గూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కందులవారి గూడేనికి చెందిన వేము వెంకటరెడ్డి, లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు కూడా చనిపోయారు . దీంతో నేరేడుచర్లలో ఉంటున్న చిన్న కుమార్తె వద్ద గత ఐదేళ్లుగా లక్ష్మమ్మ ఉంటుంది. లక్ష్మమ్మ ఇటీవల కాలు జారి కింద పడిరది. దాంతో ఆమెను మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు . ఆమె పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు సూచించారు. దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్ సపోర్ట్‌తో చిన్నకుమార్తె తన ఇంటికి తీసుకెళ్లింది. బుధవారం రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన్న వెంచర్ వద్ద అంబులెన్స్ వచ్చి ఆగింది. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు అక్కడికి చేరుకుని.. పెద్దమనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెం తీసుకెళ్తానని చెప్పడంతో.. మిగతా కూతుళ్లు ఆస్తి పంపకాలు తేలే వరకు అంబులెన్స్ కదిలేది లేదని పట్టుపట్టారు. చివరకు రాత్రి 11 గంటల సమయంలో లక్ష్మమ్మ కన్నుమూశారు. మృతదేహాన్ని కందులవారిగూడెం తరలించినా కొడుకు కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు. లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షల వరకు పలువురికి అప్పులిచ్చారు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభరణాలున్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్నకూతురికి రూ.21 లక్షల్లోంచి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. మిగిలిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కుమారుడికి అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్లు పంచుకున్నారు. అంతా అయిపోయిందిలే అనుకుంటున్నా సమయంలోనే కుమారుడు కొత్త పేచీ పెట్టాడు. తాను అంత్యక్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే తలకొరివి పెడతానన్నాడు. శుక్రవారం ఉదయం పెద్ద మనుషులు అంత్యక్రియల ఖర్చుకు రెండు లక్షలు ఇప్పియడంతో ఆ పంచాయితీ కొలిక్కి వచ్చింది. తర్వాత ఆమె అంత్యక్రియలను నిర్వహించారు.

## కాంగ్రెస్‌తో కరెంట్ కష్టాలు

**మొదటిపేజీ తరువాయి**

రావడానికి ఎంతసేపు పడుతుందనేది తెలుసుకొని ఆ సమాచారం వాట్సప్ గ్రూపుల్లో పోస్టుచేసి ప్రజలకు జవాబుదారిగా ఉండేవారు. ఈ విషయంలో ప్రజలు వారిని అభినందించిన సందర్భాలు అనేకం. కానీ ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ పరిస్థితిలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ వాళ్ళు ప్రచార ఆర్భాటంగా ప్రభుత్వ లేదా పార్టీకి సంబంధించిన పోస్టులు వాట్సప్ గ్రూపుల్లో పెట్టి మురిసిపోవడం తప్ప ప్రజాసమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని జనం బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం. గతంలో ఇంతదారుణంగా పోని సప్లై కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాతనే ఎందుకు పోతోందనేది ప్రజలకు అంతుచిక్కని విషయం. కరంట్ పోయినపుడు విద్యుత్ సబ్‌స్టేషన్‌కి లేదా ట్రాన్స్‌కో అధికారులకు ఫోన్ చేస్తే లిఫ్టుచేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికార యంత్రాంగానికి జవాబుదారీతనం లోపించిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సమస్యపై దృష్టిపెట్టి లోపం సరిచేసుకోకపోతే ప్రజల కరంట్ కష్టాల ఎఫెక్టు స్థానిక సంస్థల ఎన్నికలపై తీవ్రంగాపడే ప్రమాదం లేకపోలేదు.

## మాదే విజయం

దేశాన్ని మెరుగుపరచేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఒకవైపు, దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఇండియా కూటమి ఒకవైపు ఉందని, ఎన్నికలు నడుస్తున్న కొద్దీ ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరే కూటమి నుంచి జారిపోరుతున్నారని చెప్పారు. కేంద్రంలో రాబోయే కొత్త ప్రభుత్వంలో పేదలు, యువకులు, మహిళలు, రైతుల కోసం ఎన్నో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోనున్నామని మోదీ చెప్పారు. జాతీయ ప్రయోజనాలకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే అంకితమైందని చెప్పారు. ఇండియా కూటమి నేతలు ప్రధానులవుతామంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇండియా బ్లాక్‌కు ప్రజలు ఓటు వేసి అధికారం ఇస్తే, ఎస్సీ, ఎస్టీ, ఆదివాదీ, ఓబీసీల రిజర్వేషన్లను లాక్కొని తమ ఓటర్లకు ఇవ్వడం ద్వారా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని హెచ్చరించారు. ప్రధానమంత్రి యూపీలోని ఫతేపూర్, హమీర్‌పూర్‌లోనూ శనివారంనాడు బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు.



# రుణమాఫీపై నిర్ణయం..?



**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండిరగ్‌లో ఉన్నవి, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. . ఉద్యోగులు, ఆస్తులు, అప్పుల విభజనపై నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్.. ఇప్పటికే అధికారులను ఆదేశించారు. రెండు రాష్ట్రాల సయోధ్యతో ఉద్యోగుల బదిలీ సమస్యను పరిష్కరించాలన్నారు సీఎం రేవంత్. క్లిష్టమైన అంశాలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా కార్యాచరణ ఉండాలని అనుకుంటున్నారు. దీనికి సంబంధించి కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అలాగే ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. తెలంగాణలో దాదాపు 40 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీని కోసం రూ. 34 వేల కోట్ల వరకు నిధులు అవసరం అవుతాయని అంచనా. రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తాయన్న దానిపై రేవంత్‌కు క్లారిటీ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారు. ఆ దిశగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించి, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చ జరుగనుంది. రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలపై కేబినెట్ లో చర్చిస్తారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పించింది. నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూన్ నుంచి కొత్త విద్యాసంవత్సరం ఆరంభమవుతుంది. స్కూల్, కాలేజీల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ తదితర అంశాలను చర్చించనున్నారు. అలాగే కార్పొరేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణపైనా చర్చించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం హయాంలో ఈ విషయంలో అస్సలు పట్టించుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వంద రోజుల పాలన అనంతరం ఎన్నికల కోడ్ వచ్చింది. ఈ వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను హడావుడిగా అమలు చేశారు. ఆ పథకాల అమలు తీరుపైనా కేబినెట్ లో చర్చించే అవకాశాలు ఉన్నాయి. లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునేందుకు చర్చించనున్నారు. అలాగే నెరవేర్చాల్సిన హామీలు.. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు.. లోక్ సభ ఎన్నికల పోలింగ్ సరళిపైనా మంత్రులతో .. కేబినెట్ భేటీ అనంతరం రేవంత్ చర్చించే అవకాశం ఉంది.

# రాజకీయాలకూ ఓ హద్దు ఉండాల్సిందే !

**మొదటిపేజీ తరువాయి**

అంతేకాదు లిక్కర్ కేసులో జైలుకు వెళ్లారు. కేజ్రీవాల్ చర్యలను ఇప్పుడు సామాజికవేత్త అన్నాహజారే కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అవినీతికి అంటకాగే వారిని పాలన నుంచి దూరం పెట్టాలని పిలుపు నిచ్చారు. అయినా కేజ్రీవాల్ తన పద్ధతిని మార్చుకోలేదు. తన సిద్ధాంతానికి విరుద్ధంగా అవినీతి పార్టీలతో జతకట్టారు. ఆయన సిఎం కావడానికి ఉపయోగపడ్డ అవినీతి రహిత విధానాలను పక్కన పెట్టారు. మోడీని ఢీకొట్టాలి..ప్రధాని పదవిని చేపట్టాలన్న దుర్మార్గపు ఆలోచనతో అవినీతి ఊబిలో ఇరుక్కుపోయారు. లిక్కర్ కేసులో పీకల్లోతు కూరుకుపోయి..తీహార్ జైలుకు వెళ్లారు. అంతకుముందు ఇడి విచారణను కూడా ధిక్కరించారు. అయితే మోడీ ఎప్పటినుంచో కేజ్రీవాల్‌ను బొక్కలేయడానికి చూస్తున్నారు. ఎక్కడ దొరుకుతారా అని చూస్తున్నారు. ఇక లిక్కర్ కేసులో దొరకడం ఆలస్యం ఇడిని ప్రయోగించి బొక్కలో వేయించారు. ఎన్నికల్లో ఎక్కడా ప్రచారం చేయకుండా పోయిన తరుణంలో సుప్రీం దయతో కేజ్రీవాల్ బయటకు వచ్చారు. జూన్ 1న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా పూర్వ నేపథ్యం. ఇప్పుడు తాజాగా కొన్ని ఘటనలు చోటుచేసుకున్నాయి. కేజ్రీవాల్ జైలు నుంచి వచ్చాక ..ఓ కామెంట్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇక తాను జూన్1న తిరిగి జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని ప్రకటించారు. దీనిని తాజాగా ఇడి కూడా సుప్రీంలో సవాల్ చేసింది. అయితే ఈ వ్యాఖ్యలను పట్టించుకోబోమని కూడా సుప్రీం తేల్చింది. తాము అన్నీ ఆలోచించే బెయిల్ ఇచ్చామని చెప్పింది. ఇదే విషయంలో కేంద్ర హోంమత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ఒకప్పుడు గుజరాత్‌లో మంత్రిగా ఉన్న వ్యక్తి మోడీతో కలసి దేశంలో ఇప్పుడు చక్రం తిప్పుతున్నారు. హోంమంత్రిగా ఉన్న అమిత్ షా కేజ్రీవాల్ విషయంలో చేసిన వ్యాఖ్యలను సుప్రీం కూడా తప్పుపట్టేలా వ్యాఖ్యలు చేసింది. అధికారం, పార్టీ బలం చూసుకొని షా అదుపు లేకుండా మాట్లాడడం విస్మయానికి గురిచేస్తోంది. కేంద్రంలో బాధ్యత గల పదవిలో ఉంటూ దేశ ప్రధానికి కుడి భుజంగా పేరున్న అమిత్ షా ఏకంగా సుప్రీం కోర్టు ఆదేశాలు, తీర్పునే ప్రశ్నించే విధంగా మాట్లాడడం పట్ల న్యాయరంగ నిపుణులు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలపై అమిత్ షా అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం ఆయన అధికార అహానికి నిదర్శనంగా ఉందనే వ్యాఖ్యలూ వెల్లువెత్తుతున్నాయి. మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు వచ్చే నెల ఒకటో తేదీ వరకు పలు రకాల షరతులతో న్యాయమూర్తులు ఈ బెయిల్ మంజూరు చేశారు. అయితే, సుప్రీంకోర్టు కేజ్రీవాల్ ని ప్రత్యేకంగా చూసిందని అమిత్ షా వ్యాఖ్యానించడం ఆశ్చర్యానికి గురిచేసింది. దేశానికి హోంశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న నాయకుడు సుప్రీం ఆదేశాలను తప్పుపట్టే విధంగా మాట్లాడడం సమంజసం కాదనే అభిప్రాయాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం కేసులో కొన్ని నెలలుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, తెర వెనుక రాజకీయ ఎత్తుగడలు దేశ ప్రజలకు తెలియని విషయం కాదని న్యాయ, రాజకీయ రంగ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సమయంలో కేజ్రీవాల్‌కు బెయిలు రావడంపై అమిత్ షాకు మింగుడు పడడం లేదనీ, అందుకే ఆయన అసహనాన్ని సుప్రీం కోర్టు తీర్పుపై వెళ్లగక్కుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఆప్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక అమిత్ షా సహనం కోల్పోయి మాట్లాడడం కేవలం అధికార అండతో బెదిరించడమే అనే విమర్శలూ వస్తున్నాయి. రాజకీయ నాయకులు ఇలా కోర్టు అనుమతులు, ఆదేశాలు, తీర్పుల వ్యవహారాల్లో జోక్యం చేసుకొని న్యాయ వ్యవస్థను చులకన పరిచే విధంగా మాట్లాడితే సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందనే వాదనలు తెరపైకి వస్తున్నాయి. అయితే ..ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన విషయంలో తామేమీ ప్రత్యేక మినహాయింపు ఇవ్వలేదని సుప్రీంకోర్టు పేర్కొంది. 'ఎవరికీ ఎలాంటి మినహాయింపు ఇవ్వలేదు. ఏది న్యాయసమ్మతమని భావించామో దానిని మేం మా తీర్పులో స్పష్టం చేశాం' అని తెలిపింది. తాత్కాలిక బెయిల్ అంశంలో కేజ్రీవాల్‌కు కోర్టు ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇచ్చిందని దేశంలో పలువురు భావిస్తున్నారంటూ కేంద్ర హోంమంత్రి, బీజేపీ కీలకనేత అమిత్‌షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ విధంగా స్పందించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో ఈడీ తనను అరెస్టు చేయటాన్ని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ దింపకర్‌దత్తాలతో ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అమిత్‌షా పేరు ప్రస్తావించకుండా ఆయన చేసిన వ్యాఖ్యలను ఉదహరించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. తాము ఆ అంశంలోకి వెళ్లదల్చుకోలేదని చెబుతూనే, ఎవరికీ ఎలాంటి మినహాయింపు ఉండబోదని తెలిపింది. అయితే, తీర్పుపై విమర్శనాత్మక విశ్లేషణను తాము స్వాగతిస్తామని ధర్మాసనం పేర్కొనటం విశేషం. సుప్రీం కేజ్రీవాల్‌కు క్లీన్ చిట్ ఇవ్వలేదు. కేవలం తాత్కాలిక బెయిల్ మాత్రమే ఇచ్చింది. అదికూడా కేసులో ఉన్న మెరిట్స్‌ను పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకుంది. దీనిపై రాజకీయాలు ఎలా ఉన్నా సుప్రీం నిర్ణయాన్ని తప్పుపట్టరాదు. అది అమిత్ షా కావచ్చు..మరెవరైనా కావచ్చు...ఇది గమనించాలి.



# కాపీ పేస్టు ఐజిబిసి షో వేస్టు?

**మొదటిపేజీ తరువాయి**

గతంలో పలు ప్రముఖ సంస్థలు నగరంలో నిర్వహించిన షోలనే ఐజిబిసి అచ్చంగా కాపీచేసిందని పలువురు చర్చించుకుంటున్నారు. గత షోలలో చూపిన బిల్డర్లు,కంపనేల స్టాల్సునే వీరి బోర్డు తగిలించుకుని చూపారంటూ సందర్శకులు వాపోయారు.

నగరంలో జరిగే ప్రాపర్టీ షో లలో షో నిర్వహించే సంస్థలు ఏవైనా పాల్గొనే కంపెనీలు మాత్రం అవే ఉంటాయని పలువురు అంటున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఐ జి బి సి వారు నిర్వహిస్తున్న ప్రాపర్టీ షో సైతం అదేతలపిస్తోందంటున్నారు.



ప్రాపర్టీ షోలో కొత్తదనం అంతకన్నా లేదని దీనివల్ల సమయం,డబ్బు వృధా అంటూ పెదవి విరిచారు.

### సందర్శకులే రాలే వచ్చినోళ్లకు సౌకర్యాల్లేవ్

కాగా అసలే చెప్పుకోదగ్గ స్థాయిలో సందర్శకులే రాలేదంటే వచ్చినోళ్లకు కనీస సౌకర్యాలు కల్పించటంలో సదరు షో బాధ్యులు విఫలమయ్యారని ఆరోపణలు వ్యక్తమయ్యాయి. కనీస బాధ్యత, గౌరవం లేకుండానే ఐజిబిసి షో ను నిర్వహిస్తుందని పలువురు సందర్శకులు వాపోయారు. ప్రాపర్టీ షో సందర్శించిన ప్రజలు నగరం నలుమూలల నుండి ట్రాఫిక్, వ్యయప్రయాసల కోర్చి, ఇంధన ఖర్చులు భరించుకొని కారు, బైకులపై వచ్చినప్పటికీ షో ప్రాంగణంలో కనీస మంచినీటి వసతి కూడా లేదని


### కాంక్రీటు నగరంలో.. పిచ్చుకలంటూ ప్రచారం..

హైదరాబాద్ లాంటి కాంక్రీట్ మహానగరంలో వీళ్ళు గ్రీనరీని ఎక్కడి నుంచి తెస్తారో వాళ్ళకే తెలియాలని వారు ప్రశ్నిస్తున్నారు. వీరి లాభాల కోసం గృహ వినియోగదారుల నెత్తిన మోయలేనంత భారం మోపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న భూమి ధరలు, నిర్మాణ వ్యయాలే కాకుండా ఇలాంటి షో వల్ల ధరలు మరింత పెరిగి మోయలేని భారమవుతోందని సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రాపర్టీ షోల పేరుతో రియల్ ఎస్టేట్ కంపెనీ నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి షోలు నిర్వహిస్తున్న ఐ జి బి సి వంటి సంస్థలు, నిర్వహించే షోల వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని వారు పెదవి విరుస్తున్నారు. షోల పేరుతో లక్షలాది రూపాయలు తమ సంస్థల వద్ద వసూలు చేస్తున్నారని, వాటి వల్ల తమ సంస్థలకి ఏమాత్రం ప్రయోజనం ఉండకపోగా వినియోగదారులకు ధరల భారం పెరుగుతోందని షో లో పాల్గొంటున్న ప్రముఖ సంస్థల నిర్వాహకులు వ్యాఖ్యానిస్తున్నారు.

### నిబద్ధతగల సంస్థల షోలకు మాత్రమే ఆదరణ ...

కొన్ని నిబద్ధత గల సంస్థలు నిర్వహించే ప్రాపర్టీ షోలకు మాత్రమే ప్రజాదరణ ఉంటుందని, అటువంటి షోలల్లో పాల్గొనడం వల్ల తమ సంస్థకు పేరు, వ్యాపారం సైతం కలిసొస్తుందని, గ్రీన్ తదితర ప్రత్యేక లాభేచ్ఛతో నిర్వహించే షోల వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండడం లేదని పలు నిర్మాణ సంస్థల బాధ్యులు అంటున్నారు.



## ప్రతిపక్ష నేతల ప్రసంగాల్లో అభ్యంతరకర పదాలు

### ఎన్నికల ప్రసంగం నుంచి తొలగించిన ప్రసారభారతి

న్యూఢిల్లీ:

ప్రతిపక్ష నేతల ప్రసంగాల్లోని పదాలను దూరదర్శన్, ఆకాశవాణిలు తొలగించాయి. సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు జి.దేవరాజన్ ప్రసంగాల్లోని కొన్ని పదాలను ఇవి తొలగించాయి. 'మత నియంతృత్వం, క్రూరమైన చట్టాలు, ముస్లింలు' వంటి పదాలను వారి ప్రసంగాల నుండి తీసివేశారు. ఢిల్లీలోని దూరదర్శన్ స్టూడియోలో సీతారాం ఏచూరి ఇచ్చిన టెలివిజన్ ప్రసంగం నుండి రెండు పదాలను తొలగించగా, 'దివాలా' ప్రభుత్వం పదాన్ని 'వైఫల్య' ప్రభుత్వంగా మార్చారు. కాగా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు జి.దేవరాజన్ ప్రసంగంలో నుండి 'ముస్లింలు' అనే పదాన్ని తొలగించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఆకాశవాణి, దూరదర్శన్‌లలో కేటాయించిన ప్రసార సమయంలో చేసిన ప్రసంగాలలో ఈ చర్య తీసుకోబడిరది. అదే సమయంలో ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకున్నామని, ఇంతకుముందు కూడా ఇలాంటి చర్యలు చేపట్టామని ప్రసార భారతి అధికారులు వివరించారు. ఈ చర్యపై వివిధ వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కోడలు దారుణం

### అత్తా, భర్తలను దుండగులతో చంపించే చత్నం

హైదరాబాద్ : ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఓ మహిళ తన భర్త, అత్తపైనే హత్యాయత్నానికి పాల్పడిరది. ఈ దారుణ ఘటన బేగంబజార్‌లో కలకలం రేపింది. బేగంబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్టెలమండి సమీపంలో ఓ కోడలు తన బంధువులతో.. భర్త, అత్తపై దాడి చేయించింది. ఇంట్లోకి చొరబడిన దుండగులు విచక్షణా రహితంగా వారిపై దాడికి పాల్పడ్డారు. అత్తను చంపేస్తే బీమా సొమ్ము వస్తుందని కోడలు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. స్థానికులు చూస్తుండగానే దుండగులు.. భర్త, అత్తలపై కత్తులు, కర్రలతో విచక్షణా రహితంగా దాడి చేశారు. డయల్ 100కు ఫోన్ చేసినా స్పందన లేదని బాధితులు పేర్కొన్నారు. స్థానికులు బాధితులను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ఈ దాడి దృశ్యాలు సీసీ ఫుటేజీలో నమోదయ్యాయి. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా.. తమకు పోలీసులు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

# అమేథీతోనే ఉన్నాను.. ఉంటాను..

**మొదటిపేజీ తరువాయి**

తన తండ్రికి, అమేథీ ప్రజలకు మధ్య ఉన్న ప్రేమానుబంధానికి తానే సాక్షినని చెప్పారు. తాను కూడా ఇదే తరహా రాజకీయాలను పాటిస్తున్నానని తెలిపారు. తాను రాయబరేలి నుంచి పోటీ చేస్తున్నప్పటికీ అమేథీతో మొదట్నించీ తనకున్న అనుబంధం చెక్కు చెదరదని, ఎప్పటికీ అమేథీ ప్రజల వెన్నంటి ఉంటానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికలు చాలా కీలకమని రాహుల్ తెలిపారు. ఒక రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, రాజ్యాంగాన్ని బుట్టదాఖలా చేస్తామని తొలిసారి చాలా స్పష్టంగా చెబుతున్నారని పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి విమర్శించారు. రాజ్యాంగాన్ని చెరిపేద్దామా? రాజ్యాంగాన్ని తుడిచిపెట్టే శక్తి ఈ ప్రపంచంలో ఎవరికైనా ఉందా? అని ప్రజలను ఉద్దేశించి రాహుల్ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలని, రాజ్యాంగమే ప్రజావాణి, ప్రజా భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఈ దేశంలో పేద ప్రజలకు ఏది చేసినా, రైతులకు సహాయపడినా, హరిత విప్లవం తెచ్చినా రాజ్యాంగంతోనే సాధించామని చెప్పారు. రాజ్యాంగానికి చరమగీతం పాడాలని నరేంద్ర మోదీ కోరుకుంటున్నారని, రాజ్యాంగం కనుమరుగైతే ఇక ప్రభుత్వ రంగమనేదే ఉండదని, ఉద్యోగాలు ఉండవని, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుందని, రిజర్వేషన్లకు స్వస్తి పలుకుతారని, ప్రజల హక్కులు ఒక్కొక్కటి ఊడలాక్కుంటారని రాహుల్ హెచ్చరించారు. కేవలం ఎంపిక చేసిన 22`25 మంది కుబేరుల కోసం రైతులు, కార్మికులు, యువత, తల్లులు, సోదరీమణుల హక్కులను హరిస్తారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 140 సీట్లు సాధించడం కూడా కష్టమేనని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. నాలుగు విడతల ఎన్నికలు పూర్తయ్యే సరికే బీజేపీ ఓటమిదశకు చేరుకుందన్నారు. వారి రథం మునకలేస్తోందని, 400 సీట్లు తమ లక్ష్యమని నినాదాలిచ్చినా ప్రజలు 140 సీట్లకే పరిమితం చేయనున్నారని చెప్పారు. రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను మార్చాలనుకుంటున్న వారిని ప్రజలే మార్చాలనుకుంటున్నారని అన్నారు. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థిగా గాంధీ కుటుంబం విధేయుడుగా పేరున్న కిషోరి లాల్ శర్మ పోటీ చేస్తుండగా, బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, బీఎస్పీ అభ్యర్థిగా నాన్హె సింగ్ చౌహాన్ పోటీ పడుతున్నారు.



# అంతర్జాతీయ స్థాయికి కోహెడ మార్కెట్ అభివృద్ధి

**ఖమ్మం మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికలు**

**మార్కెట్ యార్డులపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు**

**జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం**

**టెస్కో ద్వారా శానిటరీ నాప్‌కిన్‌ల తయారీకి చర్యలు**

**ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు**



హైదరాబాద్,మే17(నినాదం న్యూస్) : తెలంగాణకు తలమానికంగా నిలవనున్న కొహెడ పండ్ల మార్కెట్ నుంచి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా చర్యలు తీసుకోనున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దీనిని అంతర్జాతీయ స్థాయి మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని అన్నారు. అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. అన్ని మౌళిక సదుపాయాలతో కొహెడ మార్కెట్ యార్డుని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థ గోదాములపై సౌరశక్తి ప్యానెల్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలి. తరచూ సంభవిస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం టెస్కో సంస్థ ద్వారా రాష్ట్రంలో 'శానిటరీ నాప్‌కిన్' తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలి. అలాగే, బుగ్గపాడు మెగా టెక్స్‌టైల్ పార్కులో వచ్చే నెలలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలని తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెస్కో ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్ కిన్ తయారీ యూనిట్ల ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సచివాలయంలో తుమ్మల నాగేశ్వరరావు తన శాఖలపై పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, టీ.ఎస్.ఐ.ఐ.సి ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, జౌళిశాఖ సంచాలకులు అలుగు వర్షిణి, హార్టికల్చర్ సంచాలకులు అశోక్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీబాయితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. అకాల వర్షాల వలన రైతులు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్కెటింగ్ , గిడ్డంగుల సంస్థ గోదాములపైన సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. కొహెడ పండ్ల మార్కెట్ నుండి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా అన్ని మౌళికసదుపాయాల తో అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. బుగ్గపాడు మెగా టెక్స్ టైల్ పార్కులో వచ్చేనెలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణకు తలమానికంగా నిలుస్తున్న కొహెడ పండ్ల మార్కెట్ నుంచి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కొహెడ మార్కెట్ యార్డుని అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మార్కెట్ అభివృద్ధికి సబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును సైతం అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశాలు మంత్రి నాగేశ్వర రావు జారీ చేశారు. దానితో పాటుగా రాష్ట్రంలో మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థ గోదాములపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెస్కో సంస్థ ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్‌కిన్ల తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.


बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
బ్రాంచ్: బషీర్‌బాగ్ (కోడ్ 7570), ఎఎల్ఎఫ్ఎ-విజెబిఎఎస్‌హెచ్), హైదరాబాద్-పిన్ 500001. ఫోన్ నెం. 040-23242066

**బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన**

దిగువ తెలిపిన వ్యక్తులకు తెలియజేయడమేమనగా రుణ ఖాతాలలో బకాయి చెల్లింపుటలో వారు విఫలమైనారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపగా బట్వాడా కాకుండగానే బ్యాంక్‌కు తిరిగి వచ్చినవి. ఇందుమూలముగా (తేది) 31.05.2024న లేదా ఆలోగా రుణ బకాయిని మరియు ఇతర చార్జీలను చెల్లించి తనఖా పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవలసిందిగా వారిని కోరడమైనది. విఫలమైనచో సదరు సెక్యూరిటీలను తేది: 01.06.2024న ఉ. 11.00 గం॥లకు బ్యాంక్ ఆవరణములో రుణగ్రహీత యొక్క ఖర్చులతో బహిరంగ వేలములో బ్యాంక్ ద్వారా విక్రయించబడును లేదా ఆ తరువాత ఏదేని వీలైన ఇతర తేదీన ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా బ్యాంక్ పూర్తి విచక్షణకు లోబడి నిర్వహించబడును.

| క్ర.సం. | రుణము తేది | రుణము నెం. | రుణగ్రహీత పేరు & చిరునామా |
|---|---|---|---|
| 1 | 16-10-2023 | 75700600001412 | పేరు: బొట్టి చంద్రశేఖర్, చిరునామా: నెం. 8-3-231/ఎ/282, శ్రీ కృష్ణ నగర్, యూసఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500045 |
| 2 | 18-10-2023 | 75700600001415 | |

తేది: 16.05.2024
ప్రదేశం: బషీర్‌బాగ్

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా


# మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం

**అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసిన ఇడి**

న్యూఢిల్లీ : మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శుక్రవారం మరో అనుబంధ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఇందులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్, ఆమ్‌ఆద్మీ పార్టీని నిందితులుగా పేర్కొంది. మద్యం కుంభకోణంపై ఈడీ దాఖలు చేసిన ఎనిమిదో ఛార్జ్‌షీట్ ఇది. అయితే, ఈ కేసులో కేజీవ్రాల్‌పై దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపడం ఇదే తొలిసారి. మార్చి 21న ఆయనను అరెస్టు చేయగా.. ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై బయటే ఉన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు 18 మందిని ఈడీ అరెస్టు చేసింది. మద్యం కుంభకోణం వ్యవహారంలో ప్రధాన సూత్రధారి, కింగ్‌పిన్ కేజీవ్రాల్ అని ఈడీ ఆరోపించిన సంగతి తెలిసిందే. 'నూతన మద్యం విధానం రూపకల్పనలో సీఎం కీలక పాత్ర పోషించారు. ఈ స్కామ్‌లో వివిధ వ్యక్తుల నుంచి అందిన రూ. 100 కోట్ల ముడుపులను ఆమ్ ఆద్మీ పార్టీ 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వినియోగించింది. ఆ సమయంలో కేజీవ్రాల్ బస చేసిన ఓ ఏడు నక్షత్రాల హోటల్ బిల్లులను ఈ కేసుకు సంబంధించిన నిందితుడు చెల్లించినట్లు మా వద్ద సాక్ష్యాలున్నాయి' అని ఈడీ తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు గురువారం సుప్రీంకోర్టుకు తెలిపారు. ఈ క్రమంలోనే కేజీవ్రాల్, ఆప్‌పై ఈడీ తాజాగా ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. త్వరలోనే పార్టీకి చెందిన కొన్ని ఆస్తులను అటాచ్ చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇదిలాఉండగా.. తన అరెస్టు, జ్యుడీషియల్ కస్టడీని సవాల్ చేస్తూ కేజీవ్రాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు రిజర్వ్ చేసింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లొచ్చని సీఎంకు సూచించింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం కేజీవ్రాల్‌కు ఇటీవల సుప్రీం జూన్ 1వ తేదీ వరకు మధ్యంతర బెయిల్ మంజూరుచేసిన సంగతి తెలిసిందే. జూన్ 2వ తేదీన ఆయన తిరిగి జైలుకు వెళ్లాలని స్పష్టంచేసింది.

## తెలంగాణ వ్యాప్తంగా పీజీఈసెట్ పరీక్ష వాయిదా

**జూన్ 10 నుంచి 13 వరకు తిరిగి నిర్వహణ**

హైదరాబాద్ (నినాదం న్యూస్) : తెలంగాణ వ్యాప్తంగా పీజీఈసెట్ పరీక్షను వాయిదా వేయాలని జేఎన్టీయూహెచ్ నిర్ణయించింది. జూన్ 6 నుంచి 9 వరకు జరగాల్సిన టీఎస్ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 10 నుంచి 13 వరకు నిర్వహించనున్నట్లు కన్వీనర్ అరుణ కుమారి తెలిపారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఓఖాఅ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం విద్యార్థులు ఉన్నత విద్యామండలి వెబ్ సైట్‌ని సందర్శించాలని తెలిపింది. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు చేయడానికి ప్రభుత్వం నిర్వహించే ఎంట్రన్స్ ఎగ్జామ్ పీజీఈ సెట్. అభ్యర్థులు బీఈ, బీటెక్, బీఆర్క్, బీఎ÷-లానింగ్, బీఫార్మసీ, బీఎస్సీ ఉత్తీర్ణులై వారు అర్హులు.

## ప్రశ్నించే గొంతుకనే శాసనమండలికి పంపాలి.

**పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో టిఆర్ఎస్ పట్టు సాధించాలి.**

**రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు.**



మిర్యాలగూడ, మే 17(నినాదం న్యూస్) : ప్రశ్నించే గొంతుకనే శాసనమండలికి పంపాలని రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులు కోరారు శుక్రవారం పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత నాలుగు పర్యాయాలుగా ఉమ్మడి వరంగల్. ఖమ్మం. నల్లగొండ జిల్లాలో పట్టభద్రులు బిఆర్ఎస్ అభ్యర్థులకే పట్టం కట్టారని ఈసారి కూడా టిఆర్ఎస్ కే మద్దతు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టబద్రులు ఆలోచించి అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. తమ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి విద్యావంతుడు, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి అని,రాకేష్ రెడ్డి ఇప్పటికే ఈ క్లాస్ యాప్ ద్వారా వేలాదిమంది నిరుద్యోగులకు ఉచితంగా స్కిల్ డెవలప్మెంట్ ను అందజేసి ఉద్యోగాలు ఇప్పించారని తెలిపారు. నిరుద్యోగ సమస్యల పట్ల ఎవరు స్పందిస్తారో, ఎవరు అండగా ఉంటారో మేధావి వర్గమైన పట్టభద్రులు ఆలోచించి ఓటు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన చట్టసభలలో కొట్లాడే దమ్మున్న ప్రతినిధిని ఎన్నుకోవాలని, పాలక పక్షాన్ని ఎన్నుకున్న ప్రజలే బలమైన ప్రతిపక్షాన్ని కూడా ఎంచుకుంటే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్నారు. ప్రత్యేక రాష్టం ఏర్పడిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాలలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో అర్హత గల అభ్యర్థిని గుర్తించి ఓటు చేయాలన్నారు. ఈనెల 24న స్థానిక టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో మిర్యాలగూడ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆత్మీయ సమ్మేళనంలో పట్టభద్రులందరూ హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ శాసనసభ్యులు విజయసింహారెడ్డి. డీసీఎంఎస్ చైర్మన్ దుర్గం పూడి నారాయణరెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు నాయక్,మోసినాలి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, కట్టా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసులో కోర్టుకు హాజరైన అవినాశ్

హైదరాబాద్,మే17 : వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో జగన్ సోదరి షర్మిల, వివేకా కూతురు సునీతలు జగన్, అవినాష్ రెడ్డిలపై ప్రత్యక్ష విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో కీలకంగా మారింది. తాజాగా ఎంపీ అవినాష్ రెడ్డి ఈ కేసు విషయంలో సీబీఐ కోర్టు ఎదుట హాజరయ్యారు. బెయిల్ పై ఉన్న నిందితులు భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిలతో కలిసి నాంపల్లి సీబీఐ కోర్టు ఎదుట హాజరయ్యారు అవినాష్ రెడ్డి. చంచల్ గూడా జైలులో ఉన్న నలుగురు నిందితులు ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జడ్జి ఎదుట హాజరు పరిచారు.

## స్వాతి మలివాల్‌పై దాడి

**వైరల్‌గా మారిన వీడియో**

న్యూఢిల్లీ : ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్‌పై దాడి వ్యవహారం దేశ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. సీఎం అరవింద్ కేజీవ్రాల్ నివాసంలో ఆయన పీఏ బిభవ్ కుమార్ ఆమెపై దాడి చేసిన ఘటన సంచనలంగా మారింది. నిన్న ఆమె ఢిల్లీ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. నిందితుడిపై కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్ నివేదిక ప్రకారం.. స్వాతి మలివాల్ 7-8 సార్లు కొట్టడంతో పాటు ఛాతీ, కడుపు భాగంలో తన్నడంతో పాటు సన్నితమైన శరీర భాగాలపై దాడి చేసినట్లు పేర్కొంది. ఇదిలా ఉంటే కేజీవ్రాల్ నివాసంలో భద్రతా సిబ్బందితో స్వాతి మలివాల్‌కి జరిగిన వాగ్వాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో గార్డులకు స్వాతి మలివాల్ వార్నింగ్ ఇవ్వడం చూడొచ్చు. 'తేరీ భీ నౌక్రీ ఖావుంగీ? యే గంజా సాలా' అని ఆమె చెప్పినట్లు వినవచ్చు. పోలీసులకు ఇక్కడి రారని భద్రతా సిబ్బంది చెప్పడం కనిపిస్తోంది. వైరల్ అవుతున్న వీడియోపై మలివాల్ స్పందిస్తూ.. 'తనను తాను రక్షించుకోవడానికి 'రాజకీయ హిట్‌మ్యాన్' ప్రయత్నాలు ప్రారంభించారు. తన వ్యక్తులను ట్వీట్ చేయడం, సగం సందర్భం లేని వీడియోలను అమలు చేయడం ద్వారా అతను నేరం చేసిన తర్వాత తప్పించుకోగలనని అతను భావిస్తున్నాడు. ఒకరిని కొట్టేటప్పుడు వీడియో ఎవరు తీస్తారు..? ఒక్కసారి ఇంటిలోపల సీసీటీవీ ఫుటేజీ చూస్తే అందరికి నిజం తెలుస్తుంది' అని ఆమె ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

### పోలీసుల దాడిలో మాదకద్రవ్యాలు స్వాధీనం

హైదరాబాద్ : కూకట్‌పల్లి ఠాణా పరిధిలోని శేషాద్రినగర్‌లో స్థానిక పోలీసులతో కలిసి ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. శైలేష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి అనే ఇద్దరు నిందితుల నుంచి 3 గ్రాముల ఎంఎండీఏ మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తులసీనగర్‌లో జగద్గిరిగుట్ట పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించిన ఎస్‌వోటీ బృందం రోహిత్, తిలక్ సింగ్ అనే ఇద్దరు నిందితుల నుంచి 45 గ్రాముల గంజాయితోపాటు 3 గ్రాముల ఎంఎండీఏను స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు కేసుల్లోనూ నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు.

## వారిద్దరూ ఫారిన్ ట్రిప్పుకు రెడీ

**యూపి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

లక్నో,మే17: ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో శుక్రవారం పాల్గొన్న ఆయన రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల తర్వాత నేతల ఫారిన్ టూర్ల టికెట్లు బుక్ అయ్యాయని తనకు ఎవరో సమాచారం అందించాలని అన్నారు. ఇద్దరి పేర్లను నేరుగా తీసుకోకుండా.. ' కాంగ్రెస్, ఎస్పీ పార్టీల కలలు చెదిరిపోయాయి. జూన్ 4 తర్వాత ఓటమికి ఎవరిని నిందించాలనే ఎ÷-లాన్ వేస్తున్నారు. వారి విదేశీ పర్యటన టిక్కెట్లు కూడా బుక్ అయ్యాయని ఎవరో నాకు సమాచారం ఇచ్చారు' అని ప్రధాని అన్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఉనికి లేదు, కాంగ్రెస్ మొత్తం కుటుంబ గౌరవాన్ని కాపాడటంలో నిమగ్నమైందని ఆయన ఆరోపించారు. ప్రతీ ఎన్నికల్లో భావసారూప్యత ఉన్న కాంగ్రెస్, ఎస్పీలు భాగస్వామ్యంలో పోటీ చేయతాయని, ఈ రెండు కూడా కుటుంబం, అవినీతి కోసం రాజకీయాల్లో ఉన్నాయని, రెండు పార్టీలు ఓటు బ్యాంకును సంతోషపెట్టడానిక ఏదైనా చేయగలరని, ఇరు పార్టీలు నేరస్తులు, మాఫియాను ప్రోత్సహిస్తాయని, కాంగ్రెస్-ఎస్పీలు రెండూ కూడా ఉగ్రవాదుల పట్ల సానుభూతితో ఉంటాయని ఆయన అన్నారు. వారి పార్టీ అధినేత మాఫియా సమాధిపై 'ఫాతియా' చదువుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో పాకిస్తాన్ భారత్‌పై దాడి చేసేదని, కాంగ్రెస్ వారికి క్లీన్‌చిట్ ఇచ్చేది, వారు 'కాషాయ ఉగ్రవాదం' అంటూ తప్పుడు కథనాలు అల్లేవారని ఆరోపించారు. యూపీలో గతంలో ఎస్పీ సర్కార్ అల్లర్లకు ఆతిథ్యం ఇస్తుంటే, గ్యాంగ్‌స్టర్ సీఎంని కలిసేందుకు హెలికాప్టర్లతో పర్యటించేవారని ప్రధాని అన్నారు.

## ఎమ్మెల్సీ దండె విఠల్‌కు ఊరట

**హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే**

న్యూఢిల్లీ,మే17 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎమ్మెల్సీగా ఆయన ఎన్నికల చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అత్యున్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను జులైకి వాయిదా వేసింది.ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే ఫోర్జరీ సంతకాలతో తన పేరిట నామినేషన్ ఉపసంహరణ పత్రాలు సమర్పించారని కాంగ్రెస్ అభ్యర్థి పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సుదీర్ఘ వాదనల అనంతరం దండె విఠల్ ఎన్నికల చెల్లదని హైకోర్టు ప్రకటించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దండె విఠల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ మేరకు స్టే విధించింది.

## అబద్దాల గురించి మీరే చెప్పాలే

హైదరాబాద్,మే17 : 'కాంగ్రెస్ పార్టీ బతుకే ఇంత.. రోజుకో మాట పూటకో అబద్ధం' అంటూ బీఆర్ఎస్ పార్టీ చేసిన ట్వీట్ కు కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చింది. 'ఇగ అబద్దాల గురించి మీరే చెప్పాలే మాకు..!! దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న దగ్గరి నుండి.. అదే దళితుడికి మూడెకరాల భూమి ఇస్తానన్న నిక్కమైన నిజాలే మాట్లాడే నీతిమంతులైతిరి!! సిగ్గుండాలే మాట్లాడనీకే.!!' అంటూ ఓటమితో మెదడు సన్నబారి.. సన్నవడ్ల మీద రాజకీయం మొదలెట్టిన సన్నాసి.. ఇంకెన్ని విషప్రచారాలు చేస్తావ్?మాటకు హద్దుండాలే.. గెలుపుపై ఆశలు సన్నగిల్లి.. సన్న వడ్లపై ఏంది మీ లొల్లి?! అని కేసీఆర్ ఫొటోను అటాచ్?చేస్తూ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించింది.

# ఉపాధి హామీ చట్ట రక్షణకై ఉధృత ఉద్యమాలు చేస్తాం



**ఉపాధి హామీ అవకతవకలపై మండల కేంద్రాల్లో ఆందోళన**

**ఉపాధి హామీ చట్ట రక్షణ కై మోటార్ సైకిల్ యాత్రలు..**

**జూన్ 10న కలెక్టరేట్ ముట్టడి.**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**

కోదాడ,మే 17 (నినాదం న్యూస్) : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా ఉపాధి హామీ చట్టం రోజురోజుకు నిర్వీర్యం అవుతుందని ఉపాధి హామీ చట్ట రక్షణకై ఉధృత, ఉద్యమాలు చేపడతామనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులుఅన్నారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ చట్టం రోజురోజుకు నిర్వీర్యం అవుతుందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడం కోసం మే 31న జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. మే 24 నుండి జూన్ 8వ తేదీ వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగావ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మోటారు సైకిల్ యాత్ర నిర్వహించి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం జూన్ 10న కలెక్టరేట్ ముందు వేలాదిమంది ఉపాధి కూలీలతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం దిగిరాకపోతే ఉధృత ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చి కూలీల నోట్లో మట్టి కొట్టిందని అన్నారు. రెండు పూటలా హాజరు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఒక మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్, మే, జూన్, జూలై నెలలో కూలీలందరికీ ప్రభుత్వం సమ్మర్ అలవెన్స్ ఇచ్చేదని అలాంటి సమ్మర్ అలవెన్స్ ను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం మూలంగా కూలీలకు వేసవిలో కూలీలకు కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ.600ఇచ్చి, ఏడాదికి 200 రోజులు పని దినాలు కనిపించాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు త్రాగునీరు, మెడికల్ కిట్టు, టెంటు, పారా, గడ్డపార, తట్టవంటి వి లేవన్నారు. పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లును వెంటనే విడుదల చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పాన్ కార్డు లేదు అనే సాకుతో కూలీలకు రావలసిన ఉపాధి వేతనాలను తపాలా అధికారులు ఆపివేస్తున్నారని దీని మూలంగా వేతనాలు సకాలంలో రాక కూలీలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాన్ కార్డుకు సంబంధం లేకుండా వెంటనే కూలీలంద రికీ ఉపాధివేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక విధానాలు అనుస రించిన బిజెపి ప్రభుత్వం ఓటమి తధ్యమని జోస్యం చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలోసీఐటీయూ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు, ఒగ్గు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ భద్రతా అవగాహన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్బీఐ

హైదరాబాద్ (నినాదం న్యూస్) : హైదరాబాద్‌లోని కోఠిలో గల స్థానిక ప్రధాన కార్యాలయ భవనం నుండి ప్రచార వాహనాన్ని ప్రారంభించడం ద్వారా హైదరాబాద్ సర్కిల్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సైబర్ భద్రతా అవగాహన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ వాహనాన్ని ఎస్బీఐ జనరల్ మేనేజర్ మంజు శర్మ, జనరల్ మేనేజర్ (ఎన్ డబ్ల్యూ-2)దేబాషిష్ మిత్ర , ఎ.కె. శారతి ప్రారంభించారు. ఈ ప్రచారం యొక్క లక్ష్యం ప్రజలలో పెరుగుతున్న సైబర్ నేరాలు, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930, సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in మరియు సోషల్ మీడియా హ్యాండిల్స్ (ఫేస్బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, %శ%, యూట్యూబ్, టెలిగ్రామ్, లింక్డ్ఇన్, కూ, షేర్‌చాట్, పబ్లిక్) వంటి వాటి గురించి అవగాహన కల్పించడం. ఈ వాహనం నగరం చుట్టూ తిరుగుతూ సైబర్ భద్రత, హెల్ప్‌లైన్ 1930 వాడకం గురించి ప్రచారం చేస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జనరల్ మేనేజర్ శ్రీమతి మంజు శర్మ, ఆర్థిక సైబర్ మోసాలను నివారించడానికి అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సైబర్ నేరాలు పెరుగుతున్న ముప్పుగా మారుతున్నాయని, చాలా మంది వ్యక్తులు, సంస్థలపై ప్రభావం చూపుతున్నాయని అన్నారు. మన జీవితంలోని వివిధ అంశాల కోసం మనం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా ఆధారపడుతున్నందున, సైబర్ ముప్పుల ప్రమాదం కూడా పెరుగుతోంది. సైబర్ సెక్యూరిటీ అవగాహన వ్యక్తులకు, సంస్థలకు డిజిటల్ ప్రపంచంలోని సంభావ్య ప్రమాదాలు, ముప్పుల గురించి అవగాహన కల్పిస్తుందని ఆమె అన్నారు. సైబర్ భద్రత యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం వలన డేటా ఉల్లంఘనలు, గుర్తింపు దొంగతనం, ఇతర సైబర్ నేరాలను నివారించవచ్చు. ఇది సున్నితమైన సమాచారాన్ని రక్షించడమే కాకుండా, మన డిజిటల్ మౌలిక సదుపాయాలను కాపాడుకోవడం కూడా అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనరల్ మేనేజర్ శ్రీ ఎ.కె. శారతి, అవగాహన కార్యక్రమాలు వ్యక్తులకు సైబర్ ముప్పులను గుర్తించి, నివారించే జ్ఞానాన్ని అందిస్తాయన్నారు. బలమైన పాస్‌వర్డ్‌లను సృష్టించడం, ఫిషింగ్ ప్రయత్నాలను గుర్తించడం, సాఫ్ట్‌వేర్‌ను నవీకరించడం వంటి సురక్షితమైన ఆన్‌లైన్ అలవాట్లను అవి బోధిస్తాయి. ఈ అభ్యాసాలు సైబర్ దాడులకు బలి కావడం ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించగలవు, సైబర్ ముప్పుల నుండి మనల్ని, మన కమ్యూనిటీలను రక్షించుకోవడానికి మనకు అధికారం ఇస్తాయి, సురక్షితమైన, మరింత సురక్షితమైన డిజిటల్ ప్రపంచానికి దోహదం చేస్తాయి. ఈ కార్యక్రమంలో శ్రీ జితేంద్ర కుమార్ శర్మ (డి.జి.యం-సీడీవో), శ్రీమతి మాలతి నంబియార్ (డి.జి.యం.-సి.యం.& సి.ఎస్), శ్రీ సునీల్ కుమార్ గోయల్ (డి.జి.యం - ఫైన్& ఓ.పి.యస్) పాటు ఇతర, బ్యాంకు కస్టమర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





**IN THE COURT OF THE HON'BLE IADDL. JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL. METROPOITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT; AT: KUSHAIGUDA**
OS.NO. 423 OF 2024

Between:
**P. Anil Raj and others**
... Plaintiffs
AND
**The TahsildarAlwal Mandal&Other**
... Defendants

**To**
**All Concerned**

Whereas the Plaintiffs herein above have filed the above Suit for Declaration of legal heirs to declare them as legal heirs of Late P.E. Satyanarayana who died intestate on 05.03.1994. Anyone having any objection has to appear either in person or through pleader with defence if any on 13.06.2024 at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

**(BY ORDER OF THE HON'BLE COURT)**

(RajabakshSrinivas)
Advocate
ECIL X Road, Hyderabad

## సంపాదకీయం

### పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై
# తేల్చాల్సిందే

ఇంతకాలం కాశ్మీర్‌లో అణచివేత గురించి మాట్లాడిని నేతలు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో జరుగుతున్న ఆందోళనల గురించి మాట్లాడడం లేదు. 370 ఆర్టికల్ రద్దు చేయగానే గగ్గోలు పెట్టిన నేతలు పివోకె విషయంలో నోరు మెదపడం లేదు. నోట్లో విషం పెట్టుకున్న ఫరూక్ అబ్దుల్లా, మెమబూబా ముఫ్తీలు కూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే వీరంతా పాక్ పన్నాగాలను ఆహ్వానించేవారు. వీరంతా పాక్ చర్యలను సమర్థించేవారు. ఆక్రమిత కాశ్మీర్లో దౌర్జన్యకాండ పెరిగిపోతోంది. అక్కడి ప్రజలు తట్టుకోలేక రోడ్లమీదకు వస్తున్నారు. మేం భారత్‌తోనే ఉంటామని ఎలుగెత్తి చాటుతున్నారు. పాక్‌లో ప్రభుత్వం మారినా పరిస్థితి మారలేదనడానికి ఇది నిదర్శనం. ఇకపోతే కాశ్మీర్‌లో ఇంతకాలం రక్తపుటేరులు పారేవి. దేశంలో బాంబు దాడులు సహజంగా సాగేవి. కానీ 370 ఆర్టికల్ రద్దు తరవాత, కాశ్మీర్ అంతర్భాగం అయ్యాక అలాంటి హింస తగ్గింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో గత పాలకులు ఏనాడూ పట్టబట్టలేదు. ఎన్నో యుద్ధాల్లో పాక్ ఓడిపోయి మనముందు సలాం చేసినా పివోకెను వమనం వెనక్కి తీసుకోవాలన్న ఆలోచన రాలేదు. ఇంతజరుగుతున్నా కనీసం స్పందించని మాజీముఖ్యమంత్రులు ఫరూఖ్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీలు గతంలో మాత్రం కాశ్మీర్ ఫైల్స్‌పై అక్కసు వెళ్లగక్కారు. గతంలో ఎన్నో కిరాతకాలకు ప్రతిరూపంగా తీసిని సినిమా అది. ఇది నిజమన్న సంగతి ఈ ఇద్దరు సిఎంలకు బాగా తెలుసు. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాను అడ్డంపెట్టుకుని అక్కడ రాచరికం అనుభవించిన నేతలు వీరు. అయినా వీరిలో మార్పురాలేదనడానికి తాజా వారి స్పందనలే నిదర్శనం. కాశ్మీర్‌లో ఇప్పటికే 75శాతం పండిట్లను ఊచకోత కోసారు. ఉన్నవారు ఊరు విడిచి వెళ్లిపోయారు. దేశంలో ఎక్కడో ఓ చోట తలదాచుకుంటున్నారు. అయినా వారికి న్యాయం చేయాలన్న జ్ఞానం ఈ నేతలకు లేదు. కాశ్మీర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొనడం అత్యావశ్యకం. అక్కడి అమాయక ప్రజలు ఉగ్రమూకల కారణంగా జీవితాలు కోల్పోరాదు. వారు ఏ మతం వారైనా సామాన్యులే అన్న విషయం గుర్తించాలి. అందుకే ఇక కాశ్మీర్ విషయంలో తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు పోరాడుతున్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. కశ్మీర్ అంశంపై భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ స్వరాన్ని పెంచి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లక్ష్యంగా నినదించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు పివోకే ఆందోళనలు కనువిప్పు కలిగించాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంత కాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పదేపదే స్పష్టం చేసి పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేసారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) పైనే ఉంటాయని తేల్చి చెప్పాలి. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండబద్దలు కొట్టాలి. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ కుట్ర పన్నుతోందని ప్రపంచం యావత్తూ గుర్తించిన నేపథ్యంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎజెండాగా పనిచేయాలి. 370' రద్దు తర్వాత ఇప్పుడు పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న వారి కలను సాకారం చేయాలి. పీవోకే రాజధాని ముజఫరాబాద్‌ను మనం స్వేచ్ఛగా సందర్శించే రోజు రావాలని కోరుకుందాం. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. ఇదిలా ఉండగా.. జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదులను ఏకాకులను చేస్తున్నామని, దీంతో వారికి ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశం లేకుండా పోయిందని పోలీస్ అధికారులు అంటున్నారు. రాష్ట్రంలో సానుకూల దృక్పథంతో అభివృద్ధి జరుగుతోందని, ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. పరిస్థితులు ఏమాత్రం చేయి దాటిపోకుండా భద్రతా బలగాలు కృషి చేస్తున్నాయన్నారు. ఇంత జరుగుతున్నా పాక్ తన ప్రేలాపనలు ఆపడం లేదు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితులను చక్కది ద్దేందుకు గత నాలుగున్నరేళ్లుగా కేంద్రం తీసుకున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి. తాజాగా మాజీ సిఎంల వ్యాఖ్యలు కూడా ఇందుకు నిదర్శనంగా చూడాలి.పాక్ ప్రత్యక్ష,పరోక్ష చర్యలతో కాశ్మీర్ శాంతిని అడ్డుకుంటోంది.ఈ దశలో ఇక గట్టి నిర్ణయంతో ముందుకు సాగడమే మంచిది. పాక్ తీరును నమ్మడానికి లేదు. అందుకే ఇక ఈ సమస్యను తీవ్రంగానే గుర్తించి ఇదే అవకాశంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌లో అంతర్భాగంగా చేసే యత్నాలు ఆరంభించాలి. మరోమారు కాశ్మీర్‌లో వేలుపెట్టకుండా పాక్‌కు గట్టి బుద్ధి చెప్పాలి. అలాగే కాశ్మీర్‌లో ఉగ్రమూకల ఏరివేతను మరింత సవాల్ గా తీసుకోవాలి. అక్కడ ఉగ్రవాదులు కాలుపెట్టకుండా కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రమూకలకు అండగా నిలుస్తున్న వారు ఎంతటి వారైనా బుద్ధి చెప్పాలి. స్థానికమప్రజల అండ లేకుండా చేయాలి. నాయకులైతే కోర్టు బోనులో నిలబెట్టాలి. మరింత ఉధృతంగా ఉగ్రవాదుల ఏరివేత ప్రారంభించాలి. వారికి ఆశ్రయం కల్పిస్తున్న వారిని గుర్తించి వారిని కూడా ఏరిపడేయాలి. పండిట్లు లేదా సామాన్య ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి. వారికి అండగా నిలవాలి. అవసర మైన మేరకు భద్రత కల్పించాలి. అందుకు సంకల్పం తీసుకుని ముందుకు సాగాలి. ఈ విషయంలో రాజకీయాలను పట్టించుకోక పోవడం ఉచితం.

# కాశ్మీర్‌లో రాజకీయ డ్రామాలను కట్టిపెట్టాలి

### పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### వలస వెళ్లిన పండిట్లకు భరోసా కల్పించాలి




**న్యూఢిల్లీ:**

బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంతకాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడడం లేదు. ఎందుకంటే 370 ముసుగులో రాచరికం అనుభవించిన నేతలు ఇప్పుడు అక్కడ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడం జీర్ణించుకోవడం లేదు. అందరు కాకున్నా కొందరికి ఈ చర్య గిట్టుబాటు కాని వ్యయహారంగా కూడా ఉంది. అలాగే ఏకపక్ష రాజకీయం లేకుండా చేసింది. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను ఆదినుంచీ గండికొట్టారు.అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలకు తోడు మెహబూబా ముఫ్తీ, అబ్దుల్లాలు పాక్‌తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టించారు. అక్కడి ముఫ్తీలు,అబ్దుల్లాలే ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచుకోవాలి. 370 రద్దుతో హురియత్ నేతలకు స్థానం లేకుండ పోయింది. అలాగే అక్కడి నుంచి తరిమివేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండిరట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం నేతలు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెడధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటు వాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరిపోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్ధికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండిరట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకాశం వచ్చింది. అలాగే మెల్లగా ఇక్కడినుంచి తరలి వెళ్లిన వారు కూడా వచ్చేస్తున్నారు. ఇది జీర్ణించుకోలేని ఉగ్రమూకలు పండిట్లను మళ్లీ లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడుతున్నారు. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించడంలో చొరవ తీసుకున్న దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉన్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. ఇక్కడ శాంతి కోసం చేసే ప్రతి ప్రయత్నాన్నీ ఇక్కడ తీవ్రవాదులు ఎగదోస్తూ చిచ్చు రేపుతున్నారు. రాజకీయ లబ్ధికి వీటిని ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోదీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్‌లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటలతో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చినప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు.

# మిషన్ భగీరథ పేరుతో అతిగా ప్రచారం

### ఫ్లోరైడ్ ప్రాంతాలకు నేటికీ కలగని విముక్తి

### నక్కలగండి పూర్తయినే ఈ ప్రాంతానికి మోక్షం



**నల్లగొండ:**
మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చివుంటే ఈ పాటికి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైబ్ భూతం అదుపులోకి వచ్చేది. కానీ బిఆర్ఎస్ పథకం ఆచరణ కన్నా ఆర్భాటపు ప్రచారానికి ప్రాధనాయం ఇచ్చింది. మిషన్ భగీరథతో నల్లగొండ ఫ్లోరైడ్‌ను తరిమికొట్టామని అబద్దాలు అతిగా ప్రచారం చేశారు. నిజానికి శుద్ధ జలం పంపిణీ జరిగితే తప్ప ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేలా కనిపించడం లేదు. ఇంటింటికి నీరు వస్తేనే ఇది దూరం అవుతుంది. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం కాగలదు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరలేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగాయి. ఎస్ఎల్‌బీసీని పెండిరగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. అందులో రెండు టన్నల్స్‌కు 1950 కోట్లతో ఇపిసితో టెండర్ పిలిచి జేపీ అసోసియేషన్స్ వారితో ఒప్పందం జరిగింది. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిరడి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి.ఈ పథకంలో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిరడి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిరడికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిరడి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు.

గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిరడి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిరడి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిరడికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిరడి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిరడి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు చేస్తారు. మిడ్ డిరడి ద్వారా డిరడి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు. దీనిపై ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి శ్రద్ధ పెట్టాల్సి ఉంది.

# బ్లడ్ పెషర్ సైలెంట్ కిల్లర్

**రక్తపోటును అదుపులో పెట్టుకోవాలి!**

**మే17 ప్రపంచ రక్తపోటు దినోత్సవం**

హైదరాబాద్: మే 17ను ప్రపంచ రక్తపోటు దినోత్సవంగా గుర్తించబడిరది. 2006 నుండి ప్రపంచ రక్తపోటు దినంగా పాటిస్తూ ఆరోగ్య జాగ్రత్తలను సూచిస్తున్నారు. హైపర్‌టెన్షన్ మరియు దాని పర్యవసానాల గురించి అవగాహన కల్పించడానికి ఇది ఎంతగానో దోహదపడుతోంది. రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండన్న వైద్యుల సూచనలు పాటిస్తే మంచిది. ఆరోగ్యవంతుడైన మానవుని సాధారణ రక్తపీడనం (బిపి) 120/80 ఉండాలి. ఇది 140/90 కంటే ఎక్కువైతే అధిక రక్తపోటు లేదా అధిక రక్తపీడనం హై బిపి గాను, 90/60 కంటే తక్కువైతే అల్ప రక్తపోటు లేదా అల్ప రక్తపీడనం లో బిపి)గాను అంటారు. ఈ రెండు ప్రమాదకరమైనవే. దీనిలో 120 అనేది సిస్టోలిక్ పీడనాన్ని, 80 అనేది డయాస్టోలిక్ పీడనాన్ని తెలియజేస్తుంది.హృదయం సంకోచాన్ని సిస్టోల్ అంటారు. హృదయం సడలికను డయాస్టోల్ అంటారు. రక్తపోటు వ్యాధి లక్షణాలు ఎట్టిపరిస్థితుల్లోను బయటపడవు. కాబట్టి దీనిని నిశ్శబ్ద కిల్లర్ అని పిలుస్తారు. హైపర్‌టెన్షన్ లేదా హై బ్లడ్ ప్రెజర్ అనేది సైలెంట్ కిల్లర్. శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు, హైపర్‌టెన్షన్ మూత్రపిండాలను ప్రభావితం చేస్తుంది, స్ట్రోక్‌లు, తదుపరి పక్షవాతం ఏర్పడవచ్చు, జఠరికల విస్తరణకు దారితీయవచ్చు. రెటీనాపై కూడా ప్రభావం చూపుతుంది. భారతదేశంలో, కార్డియోవాస్కులర్ డిసీజ్ మరణానికి ప్రధాన కారణం, అధిక రక్తపోటు కారణం. భారతీయ జనాభాలో హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2005లో 20.6 శాతం భారతీయ పురుషులు మరియు 20.9శాతం భారతీయ స్త్రీలు బాధపడుతున్నారని అంచనా వేయబడిరది. ఈ సంఖ్య 22.9 నాటికి భారతీయ పురుషులు, స్త్రీలలో 23.6 మరియు 2025కి పెరుగుతుందని అంచనా వేయబడిరది. చికిత్స పొందిన రోగులలో 25.6శాతం మంది మాత్రమే వారి బిపి నియంత్రణలో ఉండటం ఆందోళనకు అత్యంత ముఖ్యమైన కారణం. అవగాహన లేకపోవడమే అత్యంత ముఖ్యమైన ప్రమాదం. వివిధ మందులను టైట్రేట్ చేయడం ద్వారా రక్తపోటును నియంత్రణలో ఉంచడం నిరంతర పర్యవేక్షణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఇది



హైపర్‌టెన్షన్ హైపర్‌టెన్షన్ కారణంగా భవిష్యత్తులో సంభవించే ఏదైనా తీవ్రమైన వ్యాధులను ముందస్తుగా నిరోధిస్తుంది.

# విశాఖలోనూ ప్రశాంతతను దెబ్బతీసారు

**పిన్నెల్లి అరెస్ట్‌తోనే పల్నాడులో శాంతి**

**పోలీసులు సరిగా వ్యవహరించకపోవడంతోనే సమస్యలు**

**టిడిపి అధినేత చందరబాబు నాయుడు**

**అమరావతి:** రాష్ట్రంలో పోలింగ్ అనంతరం వైసీపీ రౌడీల దాడులపై తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులను కంట్రోల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. చివరికి ప్రశాంతమైన విశాఖలో కూడా వైసీపీ మూకలు దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ఇచ్చిన డబ్బులను నిరాకరించి టీడీపీకి ఓటు వేశారనే కారణంతో నలుగురిపై వైసీపీ మూకలు దాడులు చేశారని మహిళలపై కూడా పాశివికంగా దాడికి పాల్పడ్డారని చంద్రబాబు అన్నారు. ఈ దాడుల విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్లనే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. పల్నాడులో ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వైసీపీ రౌడీ మూకల ఇళ్లల్లో బాంబులు, మారణాయుధాలు పెట్టుకుని దాడులకు తెగబడుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పోలీసులు పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గూండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## సహాయానికి మరో పేరుగా నిలుస్తున్న వడ్ల నందు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 17 నినాదం న్యూస్:**
బంట్వారం మండల పరిధిలోని బొపునారం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త బోయిని సురేష్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాదులోని మెడిటెక్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే, హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి, ఆరోగ్య విషయాలు తెలుసుకొని, వారికి ఆర్థిక సహాయం అందించిన, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు. సరే బద్ నియోజకవర్గం లో ఎవరికి ఆపద వచ్చిన క్షణంలో నేనున్నాను అంటూ ముందుకొచ్చి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయంతో ఆదుకుంటూ సహాయానికి మరో పేరుగా నిలుస్తూ మంచి నాయకత్వంతో ముందుకు సాగుతున్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 17 (నినాదం న్యూస్) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ డి.పి కాలనీ లో వెలసిన శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవాలయ 27 వ వార్సీకోత్సవ వేడుకల ప్రారంభ కార్యక్రమం లో డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి స్వామివారికి కావాల్సిన పట్టు వస్త్రాలను తలపై మోసుకుని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ నా డివిజన్ లో ఎండోమెంట్ అధీనంలో గల దేవాలయ అభివృద్ధి కి ఎల్లపుడు కృషిచేస్తానని అన్నారు. ఈ సందర్బంగా ఆలయం లో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో హోమం,వెంకటేశ్వరా స్వామి కళ్యాణం, అన్నదాన కార్యక్రమం చేయనున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో ధర్మకర్త ల కమిటీ అధ్యక్షులు సుదీర్ రెడ్డి, కమిటీ సభ్యులు రంగా స్వామి, విజయ్ కుమార్,పృథ్వి, శంకర్ శాస్త్రి పంతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి...!



**కొల్చారం మే 17( నినాదం న్యూస్):**
వ్యక్తి రోడ్డు దాటుతుండగా కారు ఢీ కొట్టి పరారైన ఘటన కొల్చారంలో చోటు చేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన నిమ్మ గల్ల దేవయ్య శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పొలాలలో పశువులు మేపుతున్నాడు. ఈ క్రమంలో మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారిపై కొల్చారం పోలీస్ స్టేషన్ ఎదురుగా రోడ్డు దాటే ప్రయత్నం చేయగా మెదక్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న %టూ08జీఖ%1412 నెంబరు గల కారు వేగంగా దూసుకొచ్చి దేవయ్యను ఢీ కొట్టి పరారైంది. రోడ్డుపై భారీ శబ్దం రావడంతో పక్కనే ఉన్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి చూడగా దేవయ్య ఒక కాలు తెగి పక్కకు పడిపోయి ఒంటినిండా గాయాలతో రక్తపు మడుగులో పడి ఉన్నాడు. వెంటనే అప్రమత్తమైన కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి కౌడిపల్లి పోలీస్ స్టేషన్కు సమాచారం అందించారు. కౌడిపల్లి పోలీసులు కాపు కాసి ప్రమాదానికి కారణమైన కారును పట్టుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధితున్ని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెదక్ ఏరియా ఆసుపత్రి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సమాచారం. మృతునికి ముగ్గురు కూతుర్లు ఒక కొడుకు ఉన్నట్లు సమాచారం.

## ఇనుగుర్తి గ్రామంలో నూతన డిమార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

### -ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



**కేసముద్రం మే 17 (నినాదం న్యూస్):**
ఇనుగుర్తి మండల కేంద్రంలో డిమార్ట్ యజమాన్యం ఆహ్వానం మేరకు ఈరోజు డీమార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ వారి యొక్క ఈ వ్యాపారం దినదిన అభివృద్ధి చెంది మంచి లాభాలను చేకూర్చాలని అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, బైరి అశోక్ గౌడ్ ,అజయ్ మల్లు, చరణ్ అలాగే యూత్ నాయకులు గ్రామ నాయకులు జిల్లా నాయకులు వివిధ విభాగాల నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# బెస్ట్ అవైలేబుల్ పథకంతో ఇంగ్లీష్‌లో చదువుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలి

### -కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 17 నినాదం న్యూస్:**
వికారాబాద్ జిల్లాలో చదువుచున్న ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థుల కొరకు 2024-25 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలేబుల్ పథకం క్రింద ఇంగ్లీష్ మీడియం 1వ తరగతి (డే స్కాలర్), 5వ తరగతి (రెసిడెన్షియల్) విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలో 88 సీట్లు 1వ తరగతిలో (డే స్కాలర్), 91 సీట్లు 5వ తరగతి లో (రెసిడెన్షియల్) సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు ఈ సదవకాశమును సద్వినియోగము చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 1, 2024 నాటికి తల్లిదండ్రుల వార్షిక ఆదాయము లక్షా 50 వేల రూపాయల లోపు గ్రామీణ ప్రాంతములలో నివసించే వారికి అదేవిధంగా పట్టణ ప్రాంతములలో నివసించే వారికి 2 లక్షల రూపాయల లోపు వార్షిక ఆదాయం కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, ఆదాయ, (మీ సేవా) ద్వారా పొందిన ధృవీకరణ పత్రములు సమర్పించాలన్నారు.రేషన్ కార్డు, జనన ధృవీకరణ పత్రము ఆధార్ కార్డు (ఉన్నట్లయితే) 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కార్యాలయ పని దినాలలో జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని షెడ్యూల్డ్ కులాల అభివృధి అధికారి కార్యాలయములో మే 18 నుండి దరఖాస్తులు పొందాలని, పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 7 సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ పథకమునకు దరఖాస్తు చేసుకొనే విద్యార్థినీ/ విద్యార్థుల కుటుంబ సభ్యులలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు గాని గతములో బెస్ట్ అవైలేబుల్ స్కీం క్రింద గాని చదువుచున్న వారైతే ఇప్పుడు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశము లేదని తెలిపారు. ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని ఆయన తెలిపారు. 1వ తరగతి యందు దరఖాస్తు చేసుకొనుటకు జూన్ 1, 2018 నుండి మే 31, 2019 మధ్యలో జన్మించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు.వివరాల కొరకు 9908690 240ను సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానంతోనే దేశ సమగ్రత

### అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 17 నినాదం న్యూస్:**
అంబేద్కర్ ఆలోచన విధానంతోనే దేశ సమగ్రత సాధ్యమవుతుందని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. పెద్దేముల్ మండలం, అడికిచర్ల గ్రామంలో నూతనంగా ఎన్నుకున్న ఆ సంఘం గ్రామ కమిటీకి శుక్రవారం ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మల్లేశం మాట్లాడుతూ మనువాద చాతుర్వర్ణ వ్యవస్థ వల్ల 85 శాతం ప్రజలు సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలకు గురవుతున్నారని అన్నారు. నేడు దేశంలో రాజకీయాలు సమాజ హితాన్ని మరిచిపోయి, తరాల నాటి అసమానతల సమాజ నిర్మాణమే లక్ష్యంగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది దేశ సర్వతోముఖాభివృద్ధికి ఆటంకంగా మారుతుంది అన్నారు. అంబేద్కర్ త్యాగపూరిత పోరాటం వల్లనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అన్ని రంగాలలో అవకాశాలు హక్కులు దక్కాయని అన్నారు. ప్రతి ఒక్కరికి స్వేచ్ఛాయుత జీవితం అందించిన అంబేద్కర్ పోరాటం స్ఫూర్తి కావాలని అన్నారు. రాజ్యాంగ ఫలాలను అంతం చేసేందుకు జరుగుతున్న కుట్రను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అందుకు యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ఏకైక మార్గం అని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కాలే అధ్యక్షులు జెడి.రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జోగు మహిపాల్, ప్రధాన కార్యదర్శి మ్యాతరి సోలామోన్, ఉపాధ్యక్షులు జోగు రమేష్, మంతటి సంపత్, కార్యదర్శి కావలి బాలరాజ్, కోశాధికారి పాషాపురం రవి, క్రీడా కార్యదర్శి ఊసుగంటి శ్యామ్, సలహాదారులు మ్యాతరి మోజెస్, కావలి పాండు తదితరులు పాల్గొన్నారు.

## రేపే తెలంగాణ కేబినేట్ సమావేశం..

### -కీలక నిర్ణయాలు తీసుకోనున్న మంత్రి మండలి



**హైదరాబాద్, నినాదం న్యూస్ :** రాష్ట్ర సచివాలయంలో మే 18వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది , రైతు రుణమాఫీతోపాటు, రాష్ట్ర ఆదాయం పెంపు, వర్షాకాల సీజన్ లో చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ ప్రధానంగా చర్చించనుంది.ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతుంది.మే 18వ తేదీ శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. లోక్‌సభ ఎన్నికల కారణంగా కేబినెట్ సమావేశం నిర్వహించక చాలా రోజులు అయ్యింది. దీంతో ఈ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో, పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలు, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్? లో చర్చించనున్నారు. 9,10 షెడ్యూల్ లోని ఆస్తులపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. రుణమాఫీ కోసం దాదాపు రూ. 40 వేల కోట్లు అవసరం కాగా, అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఇందుకు సంబంధించి రైతు కార్పోరేషన్ ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది..దీంతో ఈ సమావేశంలోనే రైతు కార్పోరేషన్ పై నిర్ణయం తీసుకోనుంది. అలాగే ధాన్యం కొనుగోళ్ల పురోగతిని కేబినెట్ సమీక్షించనుంది. జూన్ నెల అరంభం నుంచి ఖరీఫ్ పంట సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, నీటి ప్రణాళికపై చర్చ జరగనుంది.పెరిగిన ఖర్చుకు తగ్గట్టుగా రాష్ట్ర ఆదాయం పెంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఆదాయ మార్గాలను వెతికే పనిలో పడింది రాష్ట్ర సర్కార్. రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపుతో పాటు వనరుల సమీకరణకు తీసుకోవలసిన చర్యలపై కేబినెట్‌లో చర్చిస్తారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. దీంతో నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని కేబినెట్ నిర్ణయించే అవకాశముంది.జూన్ నెల నుంచి కొత్త విద్యాసంవత్సరం ఆరంభంకానుండడంతో స్కూల్స్, కాలేజీల ప్రారంభానికి ముందే తీసుకోవల్సిన జాగ్రత్తలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఇవే కాకుండా చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న మరికొన్ని అంశాలను కేబినెట్‌లో చర్చించనున్నారని సమాచారం.

### గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో..

# ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు

### -23న కామారెడ్డిలో బాలురకు.. 25 న చేగుంటలో బాలికలకు కౌన్సెలింగ్

### -రీజినల్ కో ఆర్డినేటర్ సంపత్‌కుమార్

**మెదక్/కామారెడ్డి/నిజామాబాద్:**
గిరిజన జూనియర్ కళాశాలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్ ల కోసం కౌన్సిలింగ్ నిర్వహించనున్నామని ఆ సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 న కామారెడ్డి పట్టణంలోని (సరంపల్లి )గల నాగిరెడ్డిపేట గిరిజన గురుకులంలో బాలురకు, మెదక్ జిల్లా చేగుంటలోగల జూనియర్ కళాశాలలో 25 న బాలికలకు మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన 2023-24 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి పూర్తి చేసిన వారు హాజరు కావాలని తెలిపారు. గిరిజన బాల, బాలికలు మెమో, బోనాఫైడ్, టీసీ, కుల, ఆదాయ, ఫిజికల్ ఫిట్నెస్ ధ్రువపత్రాలు తీసుకుని కౌన్సిలింగ్ కు హాజరు కావాలని తెలిపారు. మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఎంపీసీ, బీపీసీ, సీఈసీ, హెచ్ ఈ సీ, వోకేషనల్ ప్రథమ సంవత్సరంలో మిగిలిన ఉన్న ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. గిరిజన గురుకులంలో చదివిన విద్యార్థులకు ప్రాదాన్యత ఇవ్వబడినని చెప్పారు. ఇతర కులాల వారికి పరిమిత సంఖ్యలో ఖాళీలు ఉన్నాయన్నారు.

### కాంగ్రెస్‌కు ఎక్కువ ఎంపీ సీట్లు వస్తున్నాయని తెలిసి

# రైతుల పేరిట బిఆర్ఎస్ దొంగ ధర్నాలు

### -అమీనపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి



**కేసముద్రం మే 17, (నినాదం న్యూస్):**
కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత విషయాలపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిన్న బిఆర్ఎస్ నాయకులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ముందు రైతులకు ఏదో అన్యాయం జరుగుతున్నట్లుగా ధర్నా చేయడం సిగ్గుచేటు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ లక్ష రూపాయలు చేస్తానని చేయకపోవడం, చాలాసార్లు వర్షాలతో రైతులు పంట నష్టం పోయినప్పుడు ఒక పైసా ఇవ్వని మీరు , కేంద్రంలో బిజెపి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చినప్పుడు దానికి మద్దతు పలికిన మీరా ఈరోజు రైతుల గురించి మాట్లాడేది, మీరు అధికారంలో ఉన్నప్పుడు దొడ్డు రకం వరిని పండించవద్దని బలవంతంగా రైతులను వ్యవసాయ శాఖతో చెప్పించి వ్యాపారస్తులను దొడ్డు రకం వరి ధాన్యం విత్తనాలు అమ్మితే కేసులు పెడతామని బెదిరించింది నిజం కాదా, అప్పుడు రైతులు దొడ్డు రకం ధాన్యం అయితే దిగుబడి ఎక్కువ వస్తుంది సన్న రకం రాదు అని చెప్పిన ఆనాడు మీకు రైతుల బాగోగులు గుర్తుకు రాలేదా, ఈరోజు సన్నధాన్యానికి దొడ్డు రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని మాట్లాడడం, రైతులకు రుణమాఫీ చేయాలని మాట్లాడడం విడ్డూరంగా ఉంది. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసి తీరుతానని చెప్పడం మీకు తెలియదా ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను నెరవేర్చి పార్లమెంటు ఎన్నికలలో ప్రజల ముందుకు వెళ్లి చెప్పడం జరిగింది. దానికి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి మరి అధిక ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిసి బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో తెలియక కొత్తగా రైతుల కోసం అని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం. మీరు నిరసన చేసినా చేయకపోయినా ఇది రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చి రైతుల వెన్నంటి ఉండి వారి కష్టసుఖాలలో పాలు పంచుకొని రైతుల యొక్క సమస్యలన్నిటిని తీర్చే బాధ్యత తీసుకుంటుంది. 10 సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది ప్రజా పాలన రైతు పక్షపాతిగా పరిపాలన చేస్తుందని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే తగిన బుద్ధి ప్రజలు చెప్తారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలియజేస్తున్నామని డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## నాటకీయంగా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అరెస్టు.. 2

**హైదరాబాద్, మే 17( నినాదం న్యూస్ ):** మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్‌తె సహా మరో ముగ్గుర్ని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని బహదూర్ పురలోని ఓ పోలింగ్ బూత్‌లో రిగ్గింగ్‌కు పాల్పడుతున్నారంటూ సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ కావడంతో గురువారం వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.అయితే ఈ కేసులో పోలీసులు శ్రవణ్‌ను అదుపులోకి తీసుకున్న తీరు వివాదాస్పదంగా మారింది. తొలుత కిడ్నాప్ చేసినట్లు ప్రచారం జరగగా.. ఆ తర్వాత తామే అరెస్ట్ చేసినట్లు సైబర్‌క్రైమ్ పోలీసులు ధృవీకరించారు. అసలేం జరిగిందంటే..గత సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బహదూర్‌పురలో రిగ్గింగ్ జరుగుతోం దంటూ ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ఈ వ్యవహారంపై హైదరాబాద్ సైబర్‌క్రైమ్‌లో కేసు నమోదైంది. దర్యాప్తు చేసిన పోలీసులు కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, నాంపల్లి వాసి మహ్మద్ బిన్ అలీ, చాదర్‌ఘాట్‌కు చెందిన కాశీ, ముషీరాబాద్‌కు చెందిన మిథిలేష్ వీడియో వైరల్ చేస్తున్నట్లు గుర్తించారు.

# కాంగ్రెస్ గెలుపుకు సోషల్ మీడియా పాత్ర కీలకం

- కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తల్లో నూతన ఉత్సాహం
- కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే సముచిత న్యాయం
- రాష్ట్ర సోషల్ మీడియా వారియర్‌తో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి



**చేవెళ్ల మే 17( నినాదం న్యూస్):**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా చేసిన కృషి అభినందనీయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ లోని దశల్ప హోటల్ లో తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిల సమావేశాన్ని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ స్టేట్ కోఆర్డినేటర్ నవీన్ ప్రీతం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ కృషి వెలకట్టలేనిదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా ముఖ్యపాత్ర వహించిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ బిజెపి అసమర్థ పాలనను, ప్రజల వద్దకు చేరేందుకు సోషల్ మీడియా కష్టపడి పని చేసిందని గుర్తు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా సోషల్ మీడియా వారియర్స్ కష్టపడి పని చేసిన వారికి శ్రమకు తగ్గ ఫలితం ఉంటుందని,పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించబోతుందని ధీమా వ్యక్తం చేశారు.చేవెళ్ల అసెంబ్లీ? పార్లమెంటు రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ దివాకర్ రెడ్డి, చేవెళ్ల నియోజవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ బురాన్ సురేష్, దినేష్ లతో నియోజకవర్గంలోని ,మండలాల గ్రామాలలో సోషల్ మీడియా కార్యకర్తల పనితీరును అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ లో కష్టపడి పని చేసిన వారికి నాయకులకు కార్యకర్తలకు తగిన సముచిత న్యాయం చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికలలో రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని, సూచించారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సోషల్ మీడియా వారియర్స్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ మీడియా వారియర్స్ వివిధ జిల్లాల నియోజకవర్గం మండలాల సోషల్ మీడియా వారియర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి మే 17(నినాదం న్యూస్):**
ఈవీఎం యంత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల భవనంలో ఈవీఎం యంత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ నలువైపులా కేంద్ర పోలీస్ బలగాలు, జిల్లా ఆర్మ్ డ్ పోలీస్, సివిల్ పోలీసులతో మూడంచెల భద్రతతో పాటు నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణలో పటిష్టమైన రక్షణ వుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు కూడా తావు లేకుండా పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ. సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ఊరవాగు కల్వర్టుకు తూముల మరమ్మతులు



**ఆళ్లపల్లి మే 17 నినాదం న్యూస్:**
మండల పరిధిలోని బాటన నగర్ టు రాయిగూడెం వెళ్లాలంటే వర్షాకాలంలో ప్రజల ఇబ్బందులు రహదారి సౌకర్యం లేక ప్రజల వర్ణనాతీతం రహదారి సౌకర్యంగా ఊరవాగు కు కల్వర్టుకు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ రతీస్ ఆధ్వర్యంలో తూములు వేసి మరమ్మత్తుల పనులు చేపడుతున్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## బెల్ట్ షాపులను ధ్వంసం చేస్తాం

### అక్షర మహిళా సంఘాలు హెచ్చరిక



**మణుగూరు మే 17( నినాదం న్యూస్) :** మణుగూరు మండలంలో వీధి వీధికి గల్లి గల్లికి బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని వీటిని తక్షణమే నిరోధించకపోతే అక్షర మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళా సంఘాలు కలిసి మేమే నిరోధిస్తామని హెచ్చరించారు. శుక్రవారం మణుగూరులో అక్షర మహిళా సంఘ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ. మణుగూరు మండలంలో బెల్ట్ షాపులు అన్నింటిని ఎత్తివేయాలని అక్షర మహిళా కమిటీ సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులను హెచ్చరించారు. మణుగూరులో పుట్టగొడుగుల పెరిగిన బెల్ట్ షాపులు విషయమై ఎక్సైజ్ సూపర్నెంట్ వారికి సమాచారం అందించి లేక కూడా రాయడం జరిగిందని వారు పేర్కొన్నారు. మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న మణుగూరు ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. సిండికేట్ అధికారులకు సహకరిస్తూ ఎక్సైజ్ అధికారులు వాళ్ళు జేబులనింపుకుంటున్నారని ఆరోపించారు. మండలంలో ఇంత పెద్ద ఎత్తులో బెల్ట్ షాపులు నడుస్తున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు కల్లుండి చూడలేని కబోజుల్లాగా తిరుగుతున్నారని వారు ఆరోపించారు. బెల్ట్ షాపులు వల్ల సింగరేణి ఏరియాలో కొన్ని వందల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వారి సందర్భంగా పేర్కొన్నారు. తాగిన మత్తులో పురుషులు తాగి తూగుతుండగా మహిళలు రోడ్డుపై తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మణుగూరు సెంటర్ అంబేద్కర్ విగ్రహం దగ్గరలోని పట్టపగలు బహిరంగంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న తమకేమీ పట్టనట్లు ఎక్సైజ్ అధికారులు తిరుగుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా మహిళలు రోదన ఆవేదన అర్థం చేసుకొని రెండు రోజుల్లో మణుగూరు మండలంలో ఉన్న బెల్ట్ షాపుల్ని నిరోధించకపోతే అక్షర మహిళా సంఘం ఆధ్వర్యంలో మిగతా మహిళా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో దాడులు చేసి మేమే మూసేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అక్షర మహిళా సంఘం నాయకులు పూణెం సరోజ ఎండి షబానా దేరంగుల సుజాత కోటి శ్యామల జమ్ముల రేణుక ఏప రేణుకా దేవి ఎర్రిపోతుల సుజాత బొడ్డు సౌజన్య రమణ లలిత సక్రు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు కుండపోతే..

### -వచ్చే 5 రోజులు భారీ వర్షాలు..

తెలుగు రాష్ట్రాలను అలర్ట్ చేసింది వాతావరణశాఖ. రానున్న ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయంటూ హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఎల్లో హెచ్చరిక జారీచేసింది. ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏపీలో ఐదు రోజులపాటు కుండపోత వానలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కోస్తాంధ్రను ఆనుకుని ఉపరితల ద్రోణి ఏర్పడటం కారణంగా కోస్తాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది వాతావరణశాఖ. దీంతో ఇవాళ ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణశాఖ. ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని చెప్పింది. అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం. నైరుతి రుతుపవనాలు ఈనెల 19 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి తూర్పు విదర్భ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ద్రోణి బలహీన పడటం కారణంగా.. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ గాలులు వీస్తున్నాయని పేర్కొంది. దీని ప్రభావంతో పలు జిల్లాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. గంటకు 40 నుంచి50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది తెలిపింది వాతావరణశాఖ. తెలంగాణలోను వచ్చే 5 రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇవాళ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబనగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాలల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. గంటకు 40 నుంచి 50 కి.మీల వేగంతో గాలులతోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# అబద్దాల సీఎం రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ పేరుతో మోసం

### -రేగా కాంతారావు



**మణుగూరు మే 17( నినాదం న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి సీఎం అబద్దాలు కోరుగా మారారని, 50 వేల డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దారుణంగా మోసం చేశారని బి.ఆర్.ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. శుక్రవారం మణుగూరు మండలంలో కిన్నెర కళ్యాణమండపంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమాయత్త సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ........ నిరుపేదల కు అధికారం చేపట్టిన 100 రోజుల్లో 50 వేల మెగా డీఎస్సీ ని విడుదల చేసి నిరుద్యోగులు అందరికీ ఉద్యోగం కల్పిస్తానని ఎన్నికల వాగ్దానాలు నమ్మం పలికారు అని ఆయన ఆరోపించారు. కానీ ఆయన విడుదల చేసిన డీఎస్సీలో బి ఆర్ ఎస్ ప్రభుత్వము నిర్వహించిన డీఎస్సీ నే ఆయన విడుదల చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు పథకాలలో ఒకటి ఎరా అమలు చేసి మిగతా పథకాలను గాలికి వదిలేసారని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు రైతులకు ఇవ్వవలసిన రైతుబంధు సహాయము రైతు రుణమాఫీలు మాఫీ చేయకుండా గోల్మాల్ హామీలతో కాల కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వ్యవసాయ తరుణం సమీపిస్తున్న ఇప్పటివరకు ఏ మండలం కూడా రైతుకు కావలసిన ఎరువులు గాని విత్తనాలు గాని సరఫరా చేసే పరిస్థితి లేదని ఇది పెద్ద మోసం మెగా డీఎస్సీ అని ఆయన ఆరోపించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించండి.........
ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఎనమూల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పినపాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పేర్కొన్నారు. శనివారం మణుగూరు లో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 27న జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలను సమాయత్తం చేశారు. రాకేష్ రెడ్డి సౌమ్యుడు విద్యావేత్త సాఫ్ట్వేర్ ఇంజనీరు అత్యంత ప్రాధాన్యత కలిగిన నిపుణుడు రాకేష్ రెడ్డి ని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ అంత ఓట్లు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. పినపాక నియోజకవర్గం లో ఏడు మండలాల్లో విద్యావేత్తలు గ్రాడ్యుయేట్స్ మేధావులు ఎమ్మెల్సీ ఓటు కలిగిన వారు ఉన్నారని వారందరినీ పార్టీ కార్యకర్తలు అభ్యర్థించి మొదటి ప్రాధాన్యత పై ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. రాకేష్ రెడ్డి పేదల వాణిని పెద్దల సభలో వినిపించే సౌమ్యుడు అధికార పక్షాన్ని నిలదీసే దమ్మున్న వ్యక్తి ఆయన సమర్థత చూసి ప్రతి గ్రాడ్యుయేట్లు ముందు చూపుతో ఆలోచించి రాకేష్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల జరిగేంతవరకు ప్రతి కార్యకర్త ముందస్తు ప్రణాళికలో భాగంగా బూత్ కమిటీల ద్వారా ఓటర్ లిస్టులను అవగాహన చేసుకుని స్వయంగా ఓటర్ల దగ్గరికి వెళ్లి రాకేష్ రెడ్డి సమర్థతను అభ్యర్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తీన్మార్ మల్లన్న అంటేనే మరో నయుం రేగా కాంతారావు ఆరోపించారు........ బ్లాక్ మెయిలర్గా చీటర్ గా మోసాలు అబద్ధాలు బహు దిట్టగా ఉన్న తీన్మార్ మల్లన్న ఎన్కౌంటర్లో మృతి చెందిన నయన్ గా పేరున్న ఈయనను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈయన గత చరిత్ర తిరగవేస్తే రాష్ట్రంలో ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిలింగ్ పేరుతో మోసాలు చేసిన చరిత్ర మల్లన్నదని ఆయన ఆరోపించారు. ఛానల్ పేరుతో ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి కోట్ల రూపాయలు అక్రమ సంపాదన సంపాదించిన తీన్మార్ మల్లన్న మరో నయీం పేరుతో పోల్చలేకుండా ఉండలేకపోతున్నామని కాంతారావు స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసే అర్హత తీర్మాన మల్లన్నకు ఉన్నదా ఉంటే ఆయన గత చరిత్ర ఏందో పరిగణలోకి తీసుకోకుండా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టడం అంటే కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి మరో నిదర్శనమని ఆయన ఆరోపించారు. గ్రాడ్యుయేట్స్ అందరూ ఇటువంటి బ్లాక్ మెయిల్ కి ఓటు వేసి నష్టపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యావేత్తలు గ్రాడ్ వెడ్స్ మీ అమూల్యమైన ఓటును యనమల రాకేష్ రెడ్డి పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గీత దాటితే పార్టీ నుండి సస్పెండ్ చేస్తా రేగ కాంతారావు....... పార్టీలో ఎంతో వినయంగా ఉంటూ కార్యకర్తలతో కలిసిమెలిసి ఉండేటట్టుగా నటించే నాయకులు ఎవరైనా పార్టీ నిబంధనలను ధిక్కరిస్తే వేటువేసి పార్టీ నుంచి సస్పెండ్ చేయడం తప్పదని రేగకాంతర హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలు గాని నేతలు గాని ఎవరైనా నాపై ఆరోపణలు చేసే వారిపై నిగా ఉంటుందని కార్యకర్తలను హెచ్చరించారు. అర్థం లేని ఆరోపణలు చేసే వారిపై వారు ఎంతటి వారైనా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. పార్టీకి నమ్మకద్రోహం చేస్తూ ఎదుటి పార్టీలో వారికి సహాయం చేసే దిశగా ప్రవర్తించే వాళ్లను ఇప్పటికే గుర్తించామని అటువంటి వారిపై ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. పార్టీలో నాకు ఎంతోమంది అభిమానులు ఉన్నారని అలాగే శ్రేయోభిలాషులు కూడా ఉన్నారని మీరు మాట్లాడే ప్రతి మాట నాకు సమాచారం తెలుస్తుందని అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తానని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా పార్టీని విడిచి వెళ్లే వారికి ఆహ్వానం పలుకుతున్నానని వచ్చేవరకు కూడా ఆహ్వానం పలికేందుకు సిద్ధంగా ఉన్నానని అని సందర్భంగా తెలిపారు. పార్టీలోనే ఉండి పార్టీకి వ్యక్తులకు ద్రోహం చేసే వారిని ఇకనుంచి ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే పార్టీ వదిలి చాలామంది ఎదుటి పార్టీలోకి వెళ్లారని వాళ్ళ వల్ల బీఆర్ఎస్ పార్టీ నష్టపోయేది ఏమీ లేదని ఆయన బహిరంగంగానే స్పష్టం చేశారు. వెళ్లే వాళ్ళు ఉంటే వెళ్ళిపోవచ్చని చింతించాల్సిన పని అవసరం కూడా లేదని ఆయన అన్నారు.

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల

## స్లిప్పులు 100 శాతం పంపిణీ చేయాలి



**ఖమ్మం ప్రతినిధి మే 17 (నినాదం న్యూస్):**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి ఓటర్ స్లిప్పుల పంపిణీ 100 శాతం చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, తహాశీల్దార్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ కు, తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో వుందో తెలియాల్సిన అవసరం ఉందని, ఈ దృష్ట్యా ఓటర్ స్లిప్పుల పంపిణీ, నమోదైన ప్రతి ఓటరుకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ సంబంధిత బిఎల్ఓ ద్వారా చేపట్టాలని, ప్రతిరోజు సాయంత్రం అరు గంటలకు పంపిణీ పురోగతిపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయాలని, ఏవేని చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే, వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మొదటి విడత శిక్షణ ఈ నెల 20న, రెండో విడత శిక్షణ ఈనెల 26న చేపట్టబడునని ఆయన అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 26న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రి తీసుకొని, సంబంధిత పోలింగ్ కేంద్రానికి వెళ్లి, అక్కడే బస చేయాలన్నారు. రిసిప్షన్ కేంద్రం నల్గొండ లోని నాగార్జున కళాశాలలో ఉంటుందని, ఈ నెల 27న పోలింగ్ పిమ్మట నేరుగా రిసిప్షన్ కేంద్రానికి పోలీస్ ఎస్కార్ట్ తో వెళ్లాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 15 రూట్లు, ప్రతి రూటుకు రూట్ ఆఫీసర్ ని నియమించామన్నారు. తహశీల్దార్లు సెక్టార్ అధికారులుగా, నయాబ్ తహశీల్దార్లు ఫ్లయింగ్ స్క్వాడ్ గా, ఆర్ఐ లు ప్రత్యేక వీడియో టీమ్ లుగా నియమించినట్లు, శుక్రవారం నుండే తమ విధుల నిర్వహణ చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రత్యేక వీడియో టీమ్ కు వీడియోగ్రాఫర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్, ఆర్డీవోలు సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని ఆయన అన్నారు. ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కలిగేలా విస్తృత ప్రచారం చేపట్టాలని, ఓటింగ్ విధానం, చేయదగినవి, చేయకూడని పనులపై ఫ్లెక్సీ రూపొందించి, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శించాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతించవద్దని ఆయన అన్నారు. ఇండిలిబుల్ ఇంక్ ఎడమచేతి మధ్య వ్రేలుకు పెట్టాలన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలన్నారు. ప్రతిరోజు తహసీల్దార్ కనీసం 20 ఫైళ్లు సమర్పించాలన్నారు. రిజిస్ట్రేషన్ లలో పెండింగ్ స్లాట్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, డిఆర్డీఓ ఎం. రాజేశ్వరి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, అనురాధ బాయి, రాంబాబు, సత్యనారాయణ, ఓఎస్డీ నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోనే ఎలాంటి గుడి లేని మండలంగా పలిమేల

**పలిమేల మే 17 నినాదం న్యూస్ :**
పలిమేల గ్రామం ఏర్పడి కొన్ని దశాబ్దాలు గడుస్తుంది కానీ ఇప్పడి వరకు గ్రామం మాత్రమే కాదు మండలం మొత్తం మీద కూడ ఒక్క గుడి కూడ లేకపోవడం నిజంగా ఆచేర్యానికి గురిచేస్తుంది. దాతలు ఎవ్వరైనా ఏర్పడి గుడి నిర్మాణం ఏర్పాటు చేస్తే బాగుండు అని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. పలిమేల ప్రజలు కూడ గుడి నిర్మాణం కొరకు కొంత డబ్బులు జమ చేయడం జరిగింది గాని, జమ అయినా డబ్బులు నిర్మాణం మొత్తం నికి సరిపోవు అని, ఇంకా ఎవ్వరైనా దాతలు ముందుకు వస్తే బాగుండు అని భక్తులు, ప్రజలు కోరుకుంటున్నారు

### దంచి కొడుతున్న వానలు..

## ఆగమైన అన్నదాతలు

### -పంటలకు ఊహించని నష్టం

పంట వేసిన దగ్గర నుంచి పంట చేతికి వచ్చేవరకు, చిన్నపాటి యుద్ధాన్ని చేసే రైతన్న.. తీరా పంట చేతికి వచ్చాక దళారుల దగ్గర పోరాడలేక ఓడిపోతున్నాడు. తాజాగా అకాల వర్షాలు రైతన్నను నిండా ముంచేస్తున్నాయి. చేతికందొచ్చిన పంట కళ్లెదుటే మట్టిపాలు కావడంతో గుండెలు బాదుకుంటున్నారు అన్నదాతలు. ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవడంతో భోరుమంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్దఎత్తున ధాన్యం వర్షార్పణమైంది. వానల నుంచి పంటను కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు రైతులు. దంచికొడుతున్న వానలు అన్నదాతలను నట్టేట ముంచాయి..నోటి కాడి బుక్క నీటిపాలడంతో రైతన్నలు దిగులుతో తలలు పట్టుకుంటున్నారు. కళ్ళాల్లో ఆరబోసిన ధాన్యం వరదల్లో కొట్టుకుపోతుంటే, రైతన్న గుండె చెరువు అవుతుంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలో గతవారం రోజుల నుండి కురుస్తున్న వడగండ్ల వానల ప్రభావంతో వివిధ పంటలకు ఊహించిన విధంగా నష్టం వాటిల్లింది. వేసవిలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం అన్నదాత గుండె చేరువయ్యేలా చేసింది. కరువు మేఘాలు వెక్కిరిస్తున్నా కష్టాలకు ఎదురీది పంటలు సాగు చేసిన రైతులు ఇప్పుడు తల్లడిల్లిపోతున్నారు.. పగబట్టిన ప్రకృతి రైతులు కుమిలి పోయేలా చేస్తోంది. చేతికి వచ్చిన పంట అమ్ముకునే సమయంలో దరిద్రపుగొట్టు వర్షాలు అన్నదాతలను నట్టేట ముంచాయి. వడగండ్ల వానలు రైతులకు ఊహించని విధంగా నష్టాన్ని కలిగిస్తున్నాయి. వడగండ్ల వానల ప్రభావంతో వరి పంటకు ఊహించని విధంగా నష్టం వాటిల్లింది.. వరంగల్, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో వరి పంట మొత్తం వర్శర్పణమైంది.. ఇప్పటికే కోతలు పూర్తయి అమ్మకం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.. చాలా ప్రాంతాల్లో కల్లాల్లో దాన్యం ఆరబోసుకొని అమ్ముకోవడానికి ఎదురుచూస్తున్నారు. మరి కొంతమంది రైతులు రోడ్లపై దాన్యం ఆరబోసుకుని అమ్ముకోవడానికి కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. వడగండ్ల వానల నుండి పంటను కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల కారణంగా ధాన్యం కొనుగోలులో కొంత అంతరాయం ఏర్పడిం ది. ఆ జాప్యం ఇప్పుడు రైతుల గుండె చేరువయ్యాలా చేస్తోంది. చేతికొచ్చిన పంట వర్షార్పరం అయిపోతుండడంతో రైతులు తల్లడిల్లిపోతున్నారు. అక్కడా.. ఇక్కడన్న తేడా లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దడంతో రైతులు తల్లడిపోతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నదాతలు వేడుకుంటున్నారు. ఈదురుగాల్ల ప్రభావంతో మామిడిపంటంతా నేలరాలిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు.. మిర్చి పంట కూడా తుడిచి పెట్టుకుపోతుంది.

# ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ ద్వారా చేపట్టిన పనులు పూర్తి చేయాలి

### - వీడియో కాన్ఫరెన్సో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



**ఖమ్మం, మే 17, ( నినాదం న్యూస్):**
ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పునః ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపాయాలైన టాయిలెట్లు, త్రాగు నీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. 753 పాఠశాలల్లో పనులు చేపట్టగా, 701 పాఠశాలల్లో విద్యుద్దీకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. 217 పాఠశాలల్లో ప్రతిపాదిత పనులన్ని పూర్తి అయ్యాయని, మిగతా చోట్ల పనులు పురోగతి లో ఉన్నాయని తెలిపారు. మంజూరైన రూ. 21 కోట్లలో, ఇప్పటికి రూ. 5.18 కోట్లు ఖర్చుచేసినట్లు ఆయన అన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం లోగా పనులన్నీ పూర్తి అవుతాయని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ రైస్ మిల్లింగ్ ప్రక్రియ జరుగుతుందని, త్వరితగతిన డెలివరీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, డిఇఓ సోమశేఖరశర్మ, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఎస్ఇలు చంద్రమౌళి, శ్యామ్ ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో పెండింగ్ లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి, గ్రామాలలో తాగునీటి సమస్య అంశాలపై అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీ వోలు,తాశిల్దార్లు, ఎంపీఓలు పంచాయితీ సెక్రటరీలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఏంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో జూన్ మొదటివారంలోగా అన్నిపనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులు నిఘా పెంచాలని నాణ్యమైన మెటీరియల్ వాడుతూ పనులను పూర్తి చేయాలని మెటీరియల్ కొనుగోలు, లేబర్ ఖర్చులు,తదితర వివరాలకు సంబంధించిన రిజిస్టర్ మైంటైన్ చేయాలన్నారు. పూర్తి స్థాయిలో పనులు జరిగిన తరువాత మాత్రమే కాంట్రాక్టర్‌కు డబ్బు అందించాలని మహిళా సమైక్య నాయకులతో డబ్బు విడుదల గురించి తీర్మానం చేసి కాంట్రాక్టర్‌కు డబ్బును చెక్కు రూపంలో అందించాలని కాంట్రాక్టర్ ద్వారా సంతకాలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో జరిగే పనులకు ఇసుకను సమకూర్చడానికి సంబంధిత పంచాయితీ రాజ్ అధికారులతో అంచనాలు తీసుకుని కలెక్టర్ కు నివేదిక పంపితే సంబంధిత తాసిల్దార్ల కు ఆదేశాలిచ్చి ఇసుకను ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రతి మండలాల పరిధిలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి ఆ పాఠశాల లను అందంగా తయారు చేసి ఒక మోడల్ పాఠశాల లాగ తయారు చేయాలనీ గతంలో పాఠశాల ఫోటో ను ,పనులు పూర్తయిన తర్వాత తీసిన ఫోటోలు పాఠశాల ఆవరణలో ఏర్పాటు



చేయాలని ఆదేశించారు. గ్రామాలలో తాగు నీరు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజు నీరు అందించాలని తెలిపారు. పైపు లైన్ల లికేజీలు,ఇతరత్రా సమస్యలు ఏర్పడితే ముందుగానే గ్రామస్థులకు తెలియజేయాలని అన్నారు పంచాయితీ సెక్రటరీలు గ్రామాలలో తిరుగుతూ తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ( ఇంటింటి నుండి సేకరించిన తడి,పొడి చెత్తతో వర్మి కంపోస్టు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డులలో వర్మీ కంపోస్టు తయారు చేసి వ్యర్థాలు నుండి ఆదాయం సమకూరే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయతి రాజ్ అధికారులను ఆదేశించారు. ఆరు బయట వ్యర్థాలు వేస్తే జరిమానా విధించాలని ఆయన హెచ్చరించారు. స్మశాన వాటికలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేయాలని, స్మశాన వాటికలో విద్యుత్ సౌకర్యం, నీటి సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వైకుంఠ దామాల్లో చెట్లు నాటాలని తెలిపారు.

రాబోయే 4 నుండి 5 రోజులలో ప్రత్యేక టీం జిల్లాలో పర్యటనకు వస్తున్నారని తెలిపారు. వచ్చే శుక్రవారం, అమ్మ ఆదర్శ పాఠశాలలు,తాగు నీరు, డంపింగ్ యార్డు లాంటి అంశాలపై సమావేశం ఏర్పాటు చేయ డం జరుగుతుందని పురోగతి కనిపిం చాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి నారాయణ్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్, అన్ని మండలాలతహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎపివోలు, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులుతదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి


# ఆరాధనోత్సవం

### విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు



**డోర్నకల్ మే 17(నినాదం న్యూస్):** కాలజ్ఞాన ప్రధాత, జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవాన్ని మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విశ్వ బ్రహ్మణులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామివారు సజీవ సమాధి విశిష్టలోకి వెళ్లిన రోజు కావడంతో మరిపెడ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి. వీరబ్రహ్మేద్రస్వామి గోవిందమాంబ వారికి ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ మహోత్సవానికి విశ్వబ్రహ్మణులు హాజరై స్వామి వారికి మంగళ హారతి సమర్పించారు. జగద్గురు, జగత్ విఖ్యాత శ్రీశ్రీశ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు సజీవ సమాధి నిష్ట వహించి 330 సంవత్సరాలు పూర్తి చేసుకుని 331వ సంవత్సరంలోకి అడుగు పెట్టారని, వీరబ్రహ్మేద్రస్వామి వారి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యం, సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని వారు కోరారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్నినిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు అనుముల సుధాకర్, ఉపాధ్యక్షులు కొరవి మధు, ప్రధాన కార్యదర్శి దాసరోజు రమేష్,కోశాధికారి/మోత్కూరి చంద్రమౌళి,అమృత చారి,రమణ, సతీష్,రాజేష్, శంకరయ్య, తాడూరి రమేష్,మోత్కూరి రవి,అనుముల శ్రీనివాస్,అనుముల బ్రహ్మం,రవి,చరణ్,ఉపేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథస్వామి ఆలయంలో మాస కళ్యాణ మహోత్సవం



**కోదాడ,మే 17(నినాదం న్యూస్):** మండల కేంద్రంలో గల శ్రీ రఘునాథస్వామి ఆలయంలో శుక్రవారం ప్రారంభమైన మాస కళ్యానోత్సవము కార్యక్రమంను దిగ్విజయం గా నిర్వహించారు., నేటి నుండి ప్రతినెల శుద్ధ నవమి నాడు కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని, ఓరుగంటి రమేష్ - లక్ష్మీ దంపతులు కళ్యాణం జరిపించినట్లుగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొండపల్లి వాసు, సాధు బ్రహ్మానందం, కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్, డేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, అర్చకులు పాల్గొన్నారు.

---

# రెవెన్యూ రికార్డుల ప్రకారం నాలా సర్వే నిర్వహించండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ జిల్లా ప్రతినిధి మే17 (నినాదం న్యూస్) :** రెవెన్యూ రికార్డుల ప్రకారం నాలా సర్వే నిర్వహించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం నయీంనగర్ నాలాను కమీషనర్ క్షేత్రస్థాయిలో పర్య టించి కొనసాగుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ నాలా కు ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాల్సి ఉన్నందున 3-4 రోజుల్లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ప్రెసిడెన్సీ స్కూల్ నుండి డబ్బాల బ్రిడ్జి వరకు రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే పూర్తి చేయాల్సిన అవసరం ఉందని సర్వే పూర్తి ఐన తర్వాత రిటైనింగ్ వాల్స్ ను ఏర్పాటు చేయడం జరు



గుతుందని తెలిపిన కమీషనర్. ఇందుకు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించి నాలా హద్దులకు చెందిన వివరాలను అధికారు లను అడిగి తెలుసుకొని ఇట్టి పరిధిలో ఉన్న కోర్టు కేసుల గురిం చి టౌన్ ప్లానింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, ఆర్డిఓ దత్తు, డిసిపి ప్రకాష్ రెడ్డి, బల్దియా ఈఈ రాజయ్య, ఇరిగేషన్ ఈఈ ఆంజనేయులు, ఇరిగేషన్ డిఈఈ హర్షవర్ధన్, హన్మకొండ తహశీల్దార్ విజయ్ కుమార్, స్మార్ట్ సిటీ పిఎంసి ఆనంద్ ఓలేటి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలను త్వరితగతిన చేరవేయాలి..

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..

### పాఠ్యపుస్తకాల గోదామును సందర్శించిన జిల్లా కలెక్టర్..



**కేసముద్రం, మే 17, (నినాదం న్యూస్):** పాఠ్యపుస్తకాలను జిల్లాలోని అన్ని మండలాలకు,పాఠశాలలకు త్వరితగతిన చేరవేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం కేసముద్రం విలేజ్ లోని జిల్లా పాఠ్యపుస్తకాల గోదామును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీఈఓ రామారావును గోదాముకు వచ్చిన పుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ...2024-25 విద్యా సంవత్సరంలో పాఠశాలలు పునః ప్రారంభమయ్యే లోపు పాఠ్యపుస్తకాలను జిల్లాలోని అన్ని పాఠశాలలకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఏజీబీ మందుల శ్రీరాములు,తహసీల్దార్ దామోదర్, మండల నోడల్ హెచ్ఎం, గోదాం మేనేజర్ కొత్త జగన్మోహన్ రెడ్డి, ముదిగిరి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన ప్రాంతంలో ఇసుక క్వారీలను

# వెంటనే నిలిపివేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 17 నినాదం న్యూస్ :** మహాదేవపూర్ మండలం పంకెన, పెద్దంపేట సొసైటీ ద్వారా నడుస్తున్న ఇసుక క్వారీలను వెంటనే నిలిపివేయాలని లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. పంకేనా పెద్దంపేట ప్రజలు ఇసుకను లారీలలో నింపవలసి ఉండగా జెసిబి ద్వారా తరలించడం ఎంతవరకు సమంజసమో టీఎస్ఎమ్డిసి అధికారులు ఆలోచించాలని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరము పంకెనలొ లక్ష్మీదేవరా సొసైటీ ద్వారా ఇసుక క్వారీ మంజూరి అయితే అప్పటి నాయకులు అడ్డుకొని రద్దు చేయించారని, ఇదే అధికారులు ఆదివాసి గిరిజనుల సొసైటీని రద్దుచేసి ఈ క్వారీలను ఎలా అప్పచెప్పారో ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు పని కల్పించవలసింది పోయి జెసిబి ద్వారా ఇసుకను తరలించడం ఈ చేతకాని అధికారులకు కనబడటం లేదా? అని ఆయన ప్రశ్నించారు.

జెసిబి ల ద్వారా ఇసుక తరలిస్తే పంకెన, పెద్దంపేట ప్రజలకు ప్రతి కుటుంబానికి నెలకు 50 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ ఇసుక క్వారీలు ఇలాగే కొనసాగితే అడ్డుకుంటామని ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చుల ఎర్రయ్య పేర్కొన్నారు.


పెద్దంపేట నుండి గోదారి పరిహాక ప్రాంతంలో ఉన్న క్వారీలన్నీ ఆదివాసి సొసైటీలకే లకే కేటాయించాలని ఎర్రయ్య టీఎస్ ఎమ్ డిసి అధికారులను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు మడే కుమార్ ఆదివాసి ఉన్నారు.

---

# కాంగ్రెస్‌కు ఎక్కువ ఎంపీ సీట్లు వస్తున్నాయని బిఆర్ఎస్ దొంగ ధర్నాలు

### అమీనపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి

**కేసముద్రం మే 17, (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత విషయాలపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిన్న బిఆర్ఎస్ నాయకులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ముందు రైతులకు ఏదో అన్యాయం జరుగుతున్నట్లుగా ధర్నా చేయడం సిగ్గుచేటు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ లక్ష రూపాయలు చేస్తానని చేయకపోవడం, చాలాసార్లు వర్షాలతో రైతులు పంట నష్టం పోయినప్పుడు ఒక పైసా ఇవ్వని మీరు , కేంద్రంలో బిజెపి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చినప్పుడు దానికి మద్దతు పలికిన మీరా ఈరోజు రైతుల గురించి మాట్లాడేది, మీరు అధికారంలో ఉన్నప్పుడు దొడ్డు రకం వరిని పండించవద్దని బలవంతంగా రైతులను వ్యవసాయ శాఖతో చెప్పించి వ్యాపారస్తులను దొడ్డు రకం వరి ధాన్యం విత్తనాలు అమ్మితే కేసులు పెడతామని బెదిరించింది నిజం కాదా, అప్పుడు రైతులు దొడ్డు రకం ధాన్యం అయితే దిగుబడి ఎక్కువ



వస్తుంది సన్న రకం రాదు అని చెప్పిన ఆనాడు మీకు రైతుల బాగోగులు గుర్తుకు రాలేదా, ఈరోజు సన్నధాన్యానికి దొడ్డు రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని మాట్లాడడం, రైతులకు రుణమాఫీ చేయాలని మాట్లాడడం విడ్డూరంగా ఉంది. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసి తీరుతానని చెప్పడం మీకు తెలియదా ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను నెరవేర్చి పార్లమెంటు ఎన్నికలలో ప్రజల ముందుకు వెళ్లి చెప్పడం జరిగింది. దానికి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి మరి అధిక ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిసి బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో తెలియక కొత్తగా రైతుల కోసం అని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం. మీరు నిరసన చేసినా చేయకపోయినా ఇది రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చి రైతుల వెన్నంటి ఉండి వారి కష్టసుఖాలలో పాలు పంచుకొని రైతుల యొక్క సమస్యలన్నిటిని తీర్చే బాధ్యత తీసుకుంటుంది. 10 సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది ప్రజా పాలన రైతు పక్షపాతిగా పరిపాలన చేస్తుందని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే తగిన బుద్ధి ప్రజలు చెప్తారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలియజేస్తున్నాం, అని డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కల్లెం శ్రీనివాస్ రెడ్డి, పోతుల రవి,లింగాల నేతాజీ, మందుల కృష్ణమూర్తి, వేల్పుగొండ ఏలియా, కొనకటి మహేందర్ రెడ్డి, లాకావత్ బాలు నాయక్, కొనకటి యాకయ్య, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, కొనకటి వెంకటరెడ్డి, కొనకటి ఐలయ్య పాల్గొన్నారు .

---

# నోటికాడి వరి పంట.. నీళ్ల పాలయ్యే..

### ఐకెపి సెంటర్‌లో పూర్తిగా తడిసిన ధాన్యం




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే నినాదం న్యూస్):** గణపురం మండలంలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి రైతులు పండించిన నోటి కాడి బుక్క నీళ్ల పాలయ్యింది. కురుస్తున్న భారీ వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వడ్లు చూస్తుంటేనే వరద నీటిలో కొట్టుకపోతున్నాయి. పొలాలు కోయని రైతులు పోలాలు కోద్దామంటే వరి నేలకొరిగి వరద నీటిలో మునిగిపోయాయి. దీంతో నాలుగు నెలలు శ్రమించి పండించిన పంట తడిసి ముద్దవ్వడంతో రైతులు కన్నీరు మునీరుగా వినిపిస్తున్నారు. దీంతో రైతులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులు స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

## కిట్స్ కళాశాలపై

# ఫిర్యాదులు నిరాధారం

- యాజమాన్యంపై కక్ష సాధింపు కోసమే ఆరోపణలు..
- జేఎన్టీయూ వీసీ కట్టా. నర్సింహా రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేసిన ఎల్ హెచ్ పిఎస్ నాయకులు



**కోదాడ,మే 17నినాదం న్యూస్):** కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై కొందరు వ్యక్తులు చేసిన ఫిర్యాదులు నిరాధారం అని ఎల్‌హెచ్‌పిఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట్యా నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజునాయక్‌లు అన్నారు. శుక్రవారం హైద్రాబాద్‌లో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లకు కళాశాలకు ఎఫ్ఎఫ్‌సీ బృందం సందర్శన, 2024-25 విద్యాసంవత్సరానికి అనుబంధ గుర్తింపు ఇవ్వాలని వినతి పత్రం అందజేసి,విసి, రిజిస్ట్రార్‌ల దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల బాలికలకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న ఏకైక కళాశాల కిట్స్ కళాశాల అని తెలిపారు. ఉద్దేశ పూర్వకంగా యూనివర్సిటీలో విద్యార్థి సంఘ నాయకుడిగా చలామణి అవుతున్న వ్యక్తి గ్రామీణ ప్రాంతా విద్యార్థులు చదివే కళాశాలకు అనుమతులు రాకుండా ఫిర్యాదులు చేశాడని తెలిపారు. బేటి పడావో బేటి బచావో అనే నినాదానికి అనుగుణంగా కళాశాల బాలికలకు ప్రమాణాలతో కూడిన విద్యానందిస్తుందన్నారు. కళాశాల యాజమాన్యం ఎంతోమంది పేద విద్యార్థినిలకు విద్యతోపాటు ఉచిత వసతి కూడా కల్పించిందని చెప్పారు. కళాశాల నుండి వందలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యాలభ్యసించి ఉన్నత లక్ష్యాలకు చేరుకున్నారని తెలిపారు. వ్యక్తిగత కారణాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వారి ఆరోపణలు పరిగణలోకి తీసుకోకుండా కళాశాలకు క్లీన్‌చీట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తమ గిరిజన బడుగు బలహీన వర్గాల ఆడ పిల్లలు వందలాది మంది నష్ట పోతారని తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు అండగా ఎల్‌హెచ్‌పిఎస్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వరరావు, నాయక్ పాల్గొన్నారు.

# డైరెక్టర్స్‌డేను విజయవంతం చేయండి

### ప్రణవ గ్రూప్ చైర్మన్, బూరుగు రవికుమార్



**చింతపల్లి, మే 17 ( నినాదం న్యూస్)** హైదరాబాదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో ఈనెల 19వ తేదీన నిర్వహించనున్న డైరెక్టర్స్ డే ను విజయవంతం చేయాలని ప్రణవ గ్రూప్ చైర్మన్ బూరుగు రవికుమార్ కోరారు. లాల్ బహుదూర్ స్టేడియంలో సాయంత్రం 6.00 గంటల నుంచి నిర్వహించనున్న ఈ కార్యక్రమా నికి సంబంధించి టికెట్లు కొనుగోలు చేయడానికి ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. 9959890946, 7569904047 నెంబర్లకు ఫోన్ చేసి ఆసక్తి గల వారు తమ టికెట్ బుక్ చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రణవ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకులతో పాటు ప్రముఖ హీరోలు, హీరోయిన్లు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం



**మల్హర్ రావు, మే 17( నినాదం న్యూస్):** మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల మరియు ఇతర గ్రామాలలో శుక్రవారం మధ్యాహ్నం కురి సిన అకాల వర్షానికి కొను గోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి వరదలకు కొట్టుకపోయింది. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ళముందే నీటిపాలు అవ్వడానికి చూసిన రైతులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు. ప్రభుత్వం కొనుగోలు వేగవంతం చేయకుండా నిర్లక్ష్యం వహించడం వలన ప్రస్తుత పరిస్థితి అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయామని ఇప్పటికైనా అధికారులు స్పందించి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు విధించకుండా కొనుగోలు చేసిఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

# విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి



**మంథని మే 17( నినాదం న్యూస్):** విద్యుత్ షాక్ తో గేదెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఖానాపూర్ గ్రామస్తుడైన అమ్మకుంటి సమ్మయ్యకు చెందినటువంటి రెండు గేదేలు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందాయి. చనిపోయిన గేదేలు ఒక్కొక్కటి 80 వేల వరకు ఉంటుందని, గేదేలు మృతి చెందడంతో జీవనోపాధి కోల్పోవడం జరిగిందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం స్పందించి సహాయం అందించి, ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**




**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 18 (నినాదం న్యూస్):** పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో అమ్మఆదర్శ పాట శాల, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ , ధరణి, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, వరి కొనుగోలు, సియంఆర్ ధాన్యం అప్పగింతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో 537 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 183 పాఠశాలలు మన ఊరు మనబడి కార్యక్రమం కింద మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా 317 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు పనులుగుర్తించి మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికననడుస్తున్నాయని తెలిపారు. పాఠశాలకు అవసరమైన విద్యుత్, తాగు నీరు, మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులు గుర్తించి చేపట్టడం జరు గుతుందన్నారు. పాఠశాలకు పునఃప్రారంభం అయ్యేలోగా పనులు పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చేందుకు గాను ఇప్పటికే అవసరమైన మేరకు బట్ట రావడం జరిగిం దని, ఇతర మెటీరియల్ తెప్పించి మహిళా సంఘాల ద్వారా కుట్టించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జిల్లాలోని 42681 విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టిం చడం జరుగుతుందన్నారు. ఇందులో 22393 మంది అమ్మాయిలు, 20288 అబ్బాయిలు ఉన్న ట్లు తెలిపారు. ఏకరూప దుస్తులు పాటశాల ప్రా రంభం నాటికి విద్యార్థులకు అందించే విధంగా కార్యాచరణ ప్రణాళిక చేసుకొవడం జరిగిం దన్నారు. వరి కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, రైతులు పం డించిన ధాన్యం వర్షాలకు తడిచినష్టపో కుండా ఎప్పటిక ప్పుడు సేకరించిన ధాన్యాన్ని తరలించే విధంగా చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. మిల్లర్ల ద్వాం సియంఆర్ ధాన్యంఅప్పగింతపై పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్‌గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు .

## 25న గురుకుల పాఠశాల, కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

### ప్రిన్సిపాల్ టి వెంకటమ్మ



**మిర్యాలగూడ మే 17 (నినాదం న్యూస్):** మిర్యాలగూడ మండలం అవంతిపురంలో గలతెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈనెల 25న స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు గురుకులాల ప్రిన్సిపాల్ టి వెంకటమ్మ తెలిపారు. గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివి పదో తరగతి పూర్తి అయిన విద్యార్థులు ఇతర ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎస్సీ, ఎస్టీ బీసీ, ఓసి విద్యార్థులకు పదవ తరగతిలో సాధించిన జిపిఏ ప్రతిపాదన అడ్మిషన్లు కోసం హాజరు కావాలన్నారు. కౌన్సిలింగ్ కు హాజరుగాని విద్యార్థులు తమ తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావడమే కాకుండా రెండు సెట్లు జిరాక్స్ కాపీ తో హాజరు కావచ్చునని తెలిపారు. నాలుగు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకొని ఈనెల 25న ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. ఎంపీసీ, బైపిసి, ఎంఇసి, సిఇసి, ఆర్ట్స్ హెచ్ఈసి,గ్రూప్ లలో ఉన్న ఖాళీ సీట్లకు స్పాట్ అడ్మిషన్ జరుగుతాయని తెలిపారు. ఈనెల 23న బాలురకు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల అవంతిపురంలోస్పాట్ కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కేఏ పాల్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 17 (నినాదం న్యూస్ ) :** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌పై చీటింగ్ కేసు నమోదయ్యింది. ఎల్బీనగర్ ఎమ్మెల్సీ సీటు తనకు ఇస్తానని మోసం చేశాడని హైదరాబాద్‌లోని జిల్లెల్లగూడకు చెందిన కిరణ్‌కుమార్ అనే వ్యక్తి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేఏ పాల్‌పై కేసు నమోదు చేశారు. గత ఏడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ పలు నియోజకవర్గాల్లో పోటీ చేసింది. ఆ సమయంలో ఎల్బీనగర్ సీటు కోసం జిల్లెల్లగూడకు చెందిన కిరణ్‌కుమార్ ప్రయత్నించాడు. ఈ క్రమంలో తాను కేఏ పాల్‌ను కలవగా.. ఎల్బీ నగర్ సీటు కోసం రూ.50 లక్షలు అడిగాడని కిరణ్‌కుమార్ చెప్పాడు. ఈ డబ్బుల్లో 30 లక్షలను ఆన్‌లైన్‌లో చెల్లించానని.. మిగతా 20 లక్షలను పలు దఫాల్లో చెల్లించానని పేర్కొన్నాడు. అయినప్పటికీ తనకు టికెట్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ క్రమంలోనే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేఏ పాల్‌పై ఫిర్యాదు చేయగా.. పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసుకున్నారు.

## వ్యక్తిగత దూషణలు మాని విధానపరమైన సలహాలు ఇవ్వండి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్లచందర్




**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 17(నినాదం న్యూస్)** వ్యక్తిగత దూషణలు మాని విధానపరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ అన్నారు శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్,మున్సిపల్ చైర్మెన్ పుట్టపాక మహేష్ మాట్లాడుతూ సుమారు పది సంవత్సరాలు పరిపాలించిన బీఅర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన గ్యారెంటీ వడ్ల మద్దతు ధర,బోనస్ కు కట్టుబడి ఉందని స్పష్టం చేసారు. బీఅర్ఎస్ ప్రభుత్వం అనవసర రాద్ధాంతం చేస్తూ,ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షం హెూదాలో ఉంటూ ప్రభుత్వం కు విధానపరంగా సలహాలు ఇవ్వాలని, వ్యక్తి గత దూషణలు చేయడం సబబుకాదన్నారు. బీఅర్ఎస్ పరిపాలన లో మున్సిపాలిటీ కార్యాలయం లో అడుగు అడుగున అభివృద్ధి చాటున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అభివృద్ధి పనులలో అవినీతి,డబుల్ బెడ్ రూమ్ పంపిణీలలో అక్రమాలు చోటుచేసుకున్నాయనీ,విచారణ జరిపి అర్హులకు అందేలా న్యాయం చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావాలి అమలు లో ఉన్నందున గ్యారెంటీలు అమలుకు నోచుకోలేదని,జూన్ ఆరు వ తేదీ తరువాత ఎన్నికల లో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసితీరుతామన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు వెంకటేష్,నక్క రాములు,సత్యం సాగర్,కాంగ్రెస్ నాయకులు ఆరిఫ్,వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయాలను సాధిద్దాం: సిపిఐ




**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 17 (నినాదం న్యూస్ ) :** పేద ప్రజల పక్షాన వారి హక్కులు, సమస్యల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయాలను సాధిద్దామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, సిపిఐ వనపర్తి మండల కార్యదర్శి జే రమేష్ పిలుపునిచ్చారు. దివంగత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి ఈర్ల నరసింహ ప్రథమ వర్ధంతిని సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్‌లో చేరి అనంతరం బిజినేపల్లి మండలం వెలుగొండ గ్రామ సర్పంచ్ గా ఎంపిటీసీగా వైస్ ఎంపీపీ గా 38 ఏళ్ళు ప్రజా ప్రతినిధిగా పనిచేశారన్నారు. సిపిఐ సామాన్య కార్యకర్త గా రాజకీయ జీవితం ప్రారంభించి మూడుసార్లు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎదిగారన్నారు. వెలుగొండలో వ్యవసాయ కూలీ పెంపు కోసం, జీతగాళ్ల వేతనాల పెంపు కోసం, జిల్లాలో పేదల కు ఇళ్ల స్థలాలు ,ఇండ్లు, ప్రభుత్వ భూములు, మత్స్య కార్మికుల సంఘాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ప్రజల సమస్య ఎక్కడ ఉన్న అక్కడ ఆయన కనిపించే వారిని, దళిత,బడుగు ,బలహీన, మైనార్టీ వర్గాలకు కొండంత అండగా ఉండేవారన్నారు. ఎద్దు దాడిలో గాయపడి కాలక్రమైనా అనారోగ్యానికి గురై అసులుభాసారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి ప్రజలకు తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లటమే నిజమైన నివాళి కాగలదన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షులు పి. కళావతమ్మ, వనపర్తి మండల కార్యదర్శి జే రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరేష్, నాయకులు కొండన్న, చిన్న వెంకటేష్, విష్ణు, అశోక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ వాటర్ అవార్డు జాబితాలో కౌటాల గ్రామపంచాయతీ



**సిర్పూర్, మే 17 (నినాదం న్యూస్)** సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల గ్రామపంచాయతీ నేషనల్ వాటర్ అవార్డు జాబితాలో చోటు దక్కించుకుంది. నేషనల్ వాటర్ అవార్డు కోసం కేంద్రం ఎంపిక చేసిన గ్రామాల జాబితాలో కౌటాల గ్రామ పంచాయతీ ఎంపిక కావడం హర్షించదగిన విషయం. కౌటాలగ్రామపంచాయితీ లో శుక్రవారం సైంటిస్ట్ దివాకర్ మహంత ఆధ్వర్యంలో కేంద్ర భూగర్భ జల వనరుల శాఖ, కేంద్ర జల సంఘం అధికారుల బృందం పర్యటించింది. కౌటాల మండల కేంద్రం లోని నీటి పరిస్థితులను వారు అడిగి తెలుసుకు న్నారు. కౌటాల గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులను చేతిపంపులను బావులను వారు పరిశీలించారు. ప్రతిరోజు నీటి సరఫరా ఎలా జరుగుతుందని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సురేందర్, ఎంపీడీవో నస్రుల్లా ఖాన్, ఏపీవో పూర్ణిమ, కౌటాల పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

**ఆస్పత్రి ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన కుటుంబ సభ్యులు**

**మృతదేహాన్ని తరలింపు విషయంలో పోలీసుల అత్యుత్సాహంపై విమర్శలు**







**నిజామాబాద్ ప్రతినిధి, మే 17 (నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం బలిగొన్న ఘటన శుక్రవారం ఉదయం ఆలస్యంగా వెలుగు చూసింది. నగరంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నవీపేట మండలం నిజాంపూర్ గ్రామానికి చెందిన పిట్ట నారాయణ (38) అనే యువకుడు ఈ నెల 8వ తేదీన గుండెకు సంబందించిన సమస్యతో ఆసుపత్రిలో చేరారు. యువకుడిని పరీక్షించిన వైద్యులు గుండెలో మూడు హోల్స్ బ్లాక్ అయ్యాయని సర్జరీ చేయాలని కుటుంబ సభ్యులకు తెలిపారు .యువకుడి కుటుంబ సభ్యులు ఆరోగ్యశ్రీలో సర్జరీ చేయాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. అయితే సర్జరీ కోసం ఆరోగ్యశ్రీకి అప్రూవల్ కు పంపారు. ఆరోగ్యశ్రీ కాకుండా రూ.80,0000 అదనంగా ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆరోగ్యశ్రీ అప్రూవల్ 10వ తేదీన వచ్చిన వైద్యులు మాత్రం వివిధ కారణాలతో ఆపరేషన్ వాయిదా వేస్తూ ఆసుపత్రి వైద్యులు గురువారం మధ్యాహ్నం సర్జరీ నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సర్జరీ అనంతరం ఐసియూకి తీసుకువచ్చిన మృతుడు పిట్ట నారాయణ కొన్ని గంటల్లోనే మృతి చెందినట్లు, అయితే ఈ విషయాన్ని ఆసుపత్రి సిబ్బంది బయటకు రానివ్వకపోవడంతో కుటుంబ సభ్యులు సర్జరీ జరిగిన తమను అనుమతించకపోవడం పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి సిబ్బందిని నిలదీయగా, తీరా వైద్యుడు వచ్చి రోగి మృతి చెందినట్లు తెలుపడంతో ఒక్కసారిగా షాక్ కు గురయినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. దీంతో మృతుడు కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తన భర్త మృతి కి కారణం ఆసుపత్రి వైద్యులేనని,ఆస్పత్రి యాజమాన్యం న్యాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆసుపత్రికి వచ్చి దర్యాప్తు చేపట్టారు. మృతదేహంతో పాటు కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం వరకు ఆసుపత్రిలోనే ఉన్నారు. శుక్రవారం ఉదయం సైతం ఆసుపత్రి ఎదుట మృతదేహంతో ఆందోళనకు దిగారు.

**పోలీసుల అత్యుత్సాహం**

ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగిన మృతుడు పిట్ట నారాయణ కుటుంబ సభ్యులను ఆస్పత్రి వద్ద ఆందోళనకు చేయొద్దని పోలీసులు సముదాయించారు. దీంతో ఆందోళనకు దిగిన బంధువులు, కుటుంబ సభ్యులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్లగా పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించారు. మృతుడి భార్యతో పాటు వారి బంధువులు అక్కడే ఉన్న వారికి తెలియకుండా మృతదేహాన్ని ఆసుపత్రిలోని మార్చురీకి తరలించడం పట్ల పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆస్పత్రికి వత్తాసు పలికే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని మృతుడి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్రవేట్ ఆసుపత్రిలో జరిగిన ఘటనపై విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

## మాజీ మంత్రి టీజీ వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 18 (నినాదం న్యూస్)** ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ మంత్రి మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ గౌరవ చైర్మన్ టీజీ వెంకటేష్ జన్మదిన సందర్భంగా ఆయన నివాసము కర్నూల్ లో శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తెలిపారు ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పూరి సురేష్ శెట్టి ఎప్పుడు ఎల్లవేళలా నా సహాయ సహకారం ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు అఖ్తర్ పూరి రంజిత్ కుమార్ సీనియర్ జర్నలిస్ట్ పోలిశెట్టి సురేష్ నూకల ప్రసాద్ ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్వీ డిగ్రీ కళాశాలలో జాబ్ ఫెయిర్‌కు స్పందన

### 100 మంది విద్యార్థులు ఎంపిక



**నిజామాబాద్ ప్రతినిధి, మే 17 (నినాదం న్యూస్) :** ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ ఫెయిర్ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. శుక్రవారం సుభాష్ నగర్ లోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ ఫెయిర్ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 400 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అంబోజి హరిప్రసాద్ తెలిపారు. ఈ జాబ్ ఫెయిర్ లో టాటా ఎలక్ట్రానిక్స్, రిలయన్స్ అడ్డా, పేటీఎం, ఆక్సిస్ బ్యాంక్ , ఫాక్స్ కాన్, నిజామాబాద్ వరుణ్ మోటార్స్ వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో 100 మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అంబోజి హరిప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాలలో నిర్వహించిన జాబ్ ఫెయిర్ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకున్నారన్నారు. వంద మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు.

## ఖరీఫ్ సీజన్‌కు పంటల ప్రణాళిక ప్రకటించాలి

### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య



**నిజామాబాద్ ప్రతినిధి, మే 17 (నినాదం న్యూస్) :** రబి సీజన్ పూర్తయి మరికొద్ది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందున ప్రభుత్వం వానాకాలం పంటల ప్రణాళికను వెంటనే ప్రకటించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని గల సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం (ఎన్.ఆర్) భవన్ లో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు ఎరువులు పచ్చి రొట్ట జిలుగా తదితరులు ఎస్సీ ఎస్టీ రైతులకు, చిన్న , సన్నకారు రైతులకు ఉచితంగా ఇతర రైతులకు 50 శాతం సబ్సిడీపై అందజేయాలని, ఎరువులపై పెరిగిన రేట్లను ప్రభుత్వమే భరించాలని గతంలో విత్తనాలపై సబ్సిడీని ప్రభుత్వం ఎత్తివేసినందున ఆ సబ్సిడీని సైతం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేవారు. పంటలకు బీమా పథకాన్ని ప్రభుత్వం కొనసాగించాలని, అకాల వర్షాలకు వడగండ్ల వానలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. ఇప్పటికే రైతులు అమ్ముకున్న ధాన్యానికి డబ్బులు అందించడంలో జాప్యం జరగకుండా వారి ఖాతాలో డబ్బులు వెయ్యాలన్నారు. దీనితో పాటు అన్ని రకాల వడ్లకు ఇతర పంటలకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని భూమయ్య ప్రభుత్వాన్ని కోరారు. అన్ని రకాల పంటలకు సీజన్ కు ముందు మద్దతు ధరలు డాక్టర్. స్వామినాథన్ సూచించిన విధంగా పంటలు పెట్టుబడిలో 50 శాతం ధరలు ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు తడకల కృష్ణ గౌడ్ , జిల్లా సహాయ కార్యదర్శులు అగ్గు చిన్నయ్య, బి .దేవా స్వామి , నాయకులు, డి.బన్సీ గుండ్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మ హత్య

**కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధి లోని తేజ పూర్ గ్రామానికి చెందిన వాడయి ఉమేష్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పెళ్లయి ఇంకా నెల కూడా పూర్తి కాలేదు. వ్యవసాయం పొలంలో పురుగు మందు తాగాడు.. తనకు ఇష్టం లేని పెళ్ళి చేశారన్న కారణంగా ఆత్మహత్యకు ఒడిగట్టాడు. ఈ సంఘటన వాంకిడి మండలంలో గురువారం జరిగింది. వాంకిడి ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..వాంకిడి మండలం తేజపూర్ గ్రామానికి చెందిన 27 ఏళ్ల వాడై ఉమేష్ , తండ్రి వాడై బాపు రావు.. సుర్దాపూర్ గ్రామానికి చెందిన లెండ్గురే పోశెట్టి రెండవ కూతురు పావానితో ఈ నెల 5న పెళ్లి జరిగింది. ఈనెల 16వ తేదీన ఇంట్లో ఉన్న కూలర్ కు మోటార్ పనిచేయడం లేదని, కొత్త మోటరు తీసుకువస్తానని చెప్పేసి ఇంటి నుండి బయలుదేరాడు. గురువారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు ఉమేష్ తండ్రికి ఫోన్ చేసి నేను మన వంకాయ తోటలో పురుగు మందు తాగినాను అని చెప్పడంతో, వెంటనే తండ్రి అక్కడికి వెళ్లి చూసే సరికి అక్కడ ఉన్న చెట్టు కింద కూర్చుని ఉన్నాడు, పురుగు మందు ఎందుకు తాగినావు అని అడగగా, నాకు ఇష్టం లేని పెళ్లి చేశారని అందుకే పురుగుమందు తాగానన్నారు. వెంటనే ఉమేష్ ను ద్విచక్ర వాహనంపై అసీఫాబాద్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మెరుపు వాంకిడి ఏఎస్ఐ పోషెట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వాంకిడి ఎస్ఐ సాగర్ తెలిపారు.

# పెద్దపల్లి జిల్లాను ముంచెత్తిన వర్షం

- మంథని మండలంలో నేల వాలిన వరి..
- కొనుగోలు కేంద్రాల్లో మళ్లీ తడిసిన ధాన్యం






**పెద్దపల్లి ప్రతినిధి, మే 17( నినాదం న్యూస్)** పెద్దపల్లి జిల్లాను వర్షం ముంచెత్తింది. గురువారం రాత్రి, శుక్రవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. మంథని మండలంలోని ఆరెంద, వెంకటాపూర్ ప్రాంతాల్లో గాలి వానకు వందలాది ఎకరాల్లో వరి నేల వాలినట్లు రైతులు తెలిపారు. పంట చేతికందే సమయంలో వర్షం తమను నిండా ముంచిందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి పలుచోట్ల కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి ధాన్యం మళ్ళీ తడిసింది. అరగంట పాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి మంథని, పెద్దపల్లి పట్టణాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లాయి.

మురుగు నీరంతా దారులపై చేరడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. మంథని బస్టాండ్ ఆవరణతో పాటు పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. గాలివానకు పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.

## తహసీల్దార్‌ను కలసిన రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు



**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్)** జమ్మికుంట తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.విజయను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మొలుగూరి మొగిలయ్య. శుక్రవారం జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో విజయను కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం అందించి శుభాకాం క్షలు తెలిపినట్లు మొగిలయ్య తెలిపారు. అనంతరం మొగిలయ్య మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి రేషన్ డీలర్ల సమస్యలపై స్పందించాలని వారికి తెలిపినట్లు ఆయన తెలిపారు. మీకు పూర్తి సహకారం అందిస్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల గకుండా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తామనివారికి సూచించినట్లు మొగిలయ్య తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నదీమ్ శంకర్ తదితరులు ఉన్నారు.


## మునిసిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను కోరిన తంగేళ్ల కృష్ణమోహన్**



**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను కలిసి మున్సిపల్ సమస్య లపై చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జమ్మికుంట పట్టణ చైర్మన్ తంగేళ్ల కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం హైదరాబా దులో యువ నాయకుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను మర్యా దపూర్వకంగా కలిసిన కృష్ణ మోహన్ 12 వ వార్డు అభివృద్ధికి నిధులు కేటా యించాలని అలాగే మున్సిపల్ పరిధిలోని పలువార్డుల్లో సమస్యలు ఉన్నాయని వాటికి నిధులు కేటాయించి సహకరించాలని ఎమ్మెల్సీ కి తెలియజేసినట్లు కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించాడని తప్పకుండా మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించా లని వెంకట్ తెలిపినట్లు కృష్ణమోహన్ ఈ సందర్భంగా తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జివిఆర్



**కరీంనగర్, మే 17(నినాదం న్యూస్):** మానకొండూర్ మండలం శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షులు కొండ బాలయ్య సతీమణి అనారోగ్యంతో మృతిచెందంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు ఈ పరామర్శలో వీరితో పాటు జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, శతరాజు యాదగిరి, బాకారపు ఐలయ్య, బూస సంతోష్, మేరుగు సంపత్, గట్టు మచ్చయ్య, రాజయ్య, సృజన్, బాకారపు రమేష్, రాజయ్య, రాయమల్లు, కోహెడ మల్లేశం, డొల్ల సతీష్ ఇతర నాయకులు ఉన్నారు.

## మానసిక ప్రశాంతతో అధిక బిపి సమస్యల నుండి విముక్తి

**డాక్టర్ ఉడుగుల సురేష్ జనరల్ ఫిజీషియన్**



**జమ్మికుంట, మే17( నినాదం న్యూస్):** ప్రస్తుత రోజుల్లో ప్రజలు బిజీ లైఫ్ లో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని దీనితో హైపర్ టెన్షన్ వల్ల అధిక బీపీని పెరిగి వారి ఆరోగ్యం దెబ్బతింటుందని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఉడుగుల సురేష్ జనరల్ పిజిషియన్ సూచించారు. ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ,ప్రతి వ్యక్తిలో సాధారణంగా బీపీ 120/80 ఉండాలని, 140/90 కంటే ఎక్కువగా ఉన్నట్లయితే దానిని అధిక బీపీగా పరిగణిస్తారని అన్నారు.. హైపర్ టెన్షన్ అధిక బీపీ రెండు రకాలుగా ఉంటుందని ప్రైమరీ హైపర్ టెన్షన్, సెకండరీ హైపర్ టెన్షన్ గా పరిగణిస్తారని తెలిపారు.. ప్రైమరీ హైపర్ టెన్షన్ అనగా వయసు రీత్యా కానీ జీవన శైలిలో వచ్చే మార్పుల వల్ల అని అధిక బీపీ వస్తుందని అన్నారు..సెకండరీ హైపర్ టెన్షన్ అనేది థైరాయిడ్ హార్మోన్స్ వల్ల ఒవేరియన్ వల్ల గాని కిడ్నీ సమస్యలతో హైపర్ టెన్షన్ వస్తుందని అన్నారు.. మామూలుగా అధిక బీపీ లక్షణాలు తలనొప్పి కంటిచూపు, గుండెనొప్పి కిడ్నీ నొప్పి తలలో రక్తం గడ్డ కట్టుట లాంటి సమస్యలు ఏర్పడినప్పుడు అధిక బీపీ ఉన్నట్లుగా గుర్తిస్తామని అన్నారు ప్రతి వ్యక్తి ప్రతి మూడు నెలలకు ఒకసారి లేదా ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా సమీప డాక్టర్ వద్ద బీపీని పరీక్షించు కోవాలని వీలైనంతవరకు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు..

## అధిక రక్తపోటు నివారణకు అవగాహన కార్యక్రమాలు



**కరీంనగర్, మే 17(నినాదం న్యూస్ ):** ప్రపంచ అధిక రక్తపోటు రోజు నిర్వహిస్తున్న సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వెబ్నర్ నిర్వహించారు ఈ వెబ్నార్ జిల్లాలోని డాక్టర్ సుజాత, జిల్లా వైద్యం ఆరోగ్యశాఖ అధికారి కరీంనగర్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు. జిల్లాలో అధిక రక్తపోటు గల కారణాలు అధిక రక్తపోటు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఒక నెలపాటు నిర్వహించాలని సూచించారు అధిక రక్తపోటు సాధారణంగా 30 పైబడిన వారికి అనారోగ్య అలవాట్లు కారణంగా రావచ్చు.లక్షణాలు తీవ్ర తలనొప్పి, దృష్టి లోపం, శ్వాస తీసుకోవడంలో సమస్య, చాతి నొప్పి, అలసట, మూత్రంలో రక్తం రావడం, గుండె వేగంగా కొట్టుకోవడం, మొదలైన లక్షణాలు కనిపించవచ్చు పై లక్షణాలు ఉన్నటువంటి వారు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సంప్రదించి మందులు ఉచితంగా పొందవచ్చును దీనివలన గుండె పోటు, పక్షవాతం, మూత్రపిండాల వ్యాధి. మొదలగు దీర్ఘకాల వ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్త పడవచ్చును,అదేవిధంగా అధిక రక్తపోటు గురికాకుండా ఉండాలంటే మంచి ఆరోగ్య అలవాట్లు పాటించవలెను అవి మంచి ఆహారము, ఆకుకూరలు, గుడ్లు, రోజు ఉదయం 30 నిమిషాలు నడక యోగ మెడిటేషన్ లాంటి దినచర్యలో భాగంగా చేసుకోవాలని అదేవిధంగా ఆహారంలో అధిక ఉప్పును నివారించి ధూమపానం, మద్యపానం పూర్తిగా మానివేయవలెను జంక్ ఫుడ్, ఫ్రైడ్ చికెన్ మటన్ లాంటి పదార్థాలు తక్కువగా భుజించాలి పైన తెలిపిన అలవాట్ల ద్వారా హైపర్ టెన్షన్ రక్తపోటును నివారించవచ్చునని జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి తెలియజేస్తున్నారు.

## నేడు జమ్మికుంటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో నేడు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పట్టణ ఏఈ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతినెల రెండవ శనివారం సబ్ స్టేషన్ మరమ్మత్తుల కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి మెయింటినెన్స్ పనులు చేయడం జరుగుతుందని ఈసారి ఎన్ని కలు ఉన్నందున రెండవ శనివారం కాకుండా మూడవ శనివా రం అనగా నేడు మున్సిపల్ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఆబాది జమ్మికుంట, మాచనపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల మోత్కులగూడెం మారుతీ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ దుర్గా కాలనీ అంబేద్కర్ కాలనీ ఓల్డ్ మార్కెట్ ఏరియా మసీద్ ఏరియా మాచనపల్లి విలేజ్ మోత్కులగూడెం ఇండస్ట్రీ ఏరియా కృష్ణ కాలనీ ఎంప్లాయిస్ కాలనీ టీచర్స్ కాలనీ న్యూ మార్కెట్ ఏరియా బస్టాండ్ ఏరియా గాంధీ చౌక్ ఏరియా మీనా వంకర్ రోడ్డు కొండూరు కాంప్లెక్స్ శాలవాడ సివిల్ హాస్పిటల్ ఏరియా ఆబాది జమ్మికుంట కేశవపురం ఏరియాలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు.

## అకాల వర్షం.. అతలాకుతలం




**మంథని మే 17 (నినాదం న్యూస్):** అకాల వర్షంతో అన్నదాతలు అల్లాడుతున్నారు. శుక్రవారం కురిసిన వర్షానికి మంథని మండలం లోని ఆరెంద.మల్లారం.వెంకటాపూర్ రైతులు పొలాల్లో పంట మునిగింది. ఎకరం రెండెకరాల్లో వరి వేయగా గాలి వానలకు పోలాలు నీట మునిగి మొలకేత్తడం జరిగిందని కనిసము పట్టించుకునే వారు కరువయ్యారని వాపోయారు. ప్రభుత్వం వెంటనే ఆదుకుని నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా రైతులు కోరారు.

## ఏకరూప దుస్తులను సకాలంలో అందించాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 17 (నినాదం న్యూస్):** వచ్చే విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యేలోగా విద్యార్థులు ఏకరూప దుస్తులు అందించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలం సోమగూడెంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్, బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ,జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ యాదయ్య,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభంలోగా వారి దుస్తులు అందించాలని అన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలకు ఆర్థికంగా చేయూత అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఏకరూప దుస్తులను స్వయం సహాయక సంఘాల మహిళలతోనే కుట్టించడానికి అవకాశం కల్పించడం జరిగిందని,ఈ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు సమయానికి అందించే విధంగా కృషి చేయాలని,స్వయం సహాయక సంఘా లకు ప్రభుత్వం ఇచ్చిన ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని మండలాలకు ఏకరూప దుస్తుల తయారీకి అవసరమైన బట్టలు పంపించామని,( పతి కేంద్రం లోను సుశిక్షితులైన మహిళల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ముందుగానే నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి పాఠశాలలకు చేరవేసే విధంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్,బెల్లంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ మహేందర్,బెల్లంపల్లి మండల విద్యాధికారి మహేశ్వర్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు చౌదరి సత్యనారాయణమూర్తి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి చేతుల మీదుగా స్పందన అనాథాశ్రమంలో అన్నదానం



**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్) :** ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన పరకాల తిరుపతి గౌడ్ మృతి చెంది నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు జమ్మికుంట మండలం కేంద్రంలోని స్పందన అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, సిరిసేడు సర్పంచ్ రఫీ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరి చేతుల మీదుగా అనాథ పిల్లలకి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు, తిరుపతి భార్య పరకాల రేణుక, కుమారుడు సాయి కుమార్, సిరిసేడు మాజీ ఎంపిటిసి భీనవేనా సదయ్య, సిరిసేడు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు దేశిని మహేష్, జిల్లెల్ల దేవేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఉద్యోగుల జీతాల విడుదలకు వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ హామీ



**కరీంనగర్, మే 17 (నినాదం న్యూస్ ):** వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శనకు శుక్ర వారం వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వి కర్ణన్ కి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెండు నెలల పెండింగ్ వేతనాలు మార్చ్ , ఏప్రిల్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్.బీ.ఏస్. కె డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గుండా రవీందర్ ఏడు నెలల పి.ఆర్.సి ఏరియర్స్ ఇవ్వాలని మరో వినతిపత్రం కూడా అందజేశారు. కమిషనర్ ఆర్వి కర్ణన్ ఈ విషయంలో సానుకూలంగా స్పందించి వారితో మాట్లాడారు. సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి కృషి చేస్తామని, జీతాల చెల్లింపులకు తగిన చర్యలు తీసుకుంటామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్. బి.ఎస్.కే. డాక్టర్స్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ మెరుగు అనిల్ కుమార్ , ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ఎగ్జిట్ కమిటీ మెంబర్ నురా సంపత్ కుమార్ , సైకాలజిస్ట్ ప్రశాంత్ ఫిజియోథెరపిస్ట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

**జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేయాలి.**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు.**



**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం జరిగిన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో ఇల్లంతకుంట (ఐ జే యూ )ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా జక్కే బాలరాజు గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ఇంగిలే ప్రభాకర్ ని ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు గాను ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు తినిపించి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళేది జర్నలిస్టు లే అని ఆయన అన్నారు. నూతనంగా ఎన్నికైన ఈ కార్యవర్గానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన అన్ని రకాల సహకారం అందిస్తామని రానున్న రోజులలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టుల సమస్యల పై పోరాటం చేస్తూ వారి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ గొడిశాల పరమేష్ ఉప్పుల అమరేందర్ రెడ్డి ఎండి సలీం విజయ్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రంగస్థలం నటుడు మృతి



**జమ్మికుంట, మే 17:(నినాదం న్యూస్) :** హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన రంగస్థల నటుడు, సీనియర్ కళాకారుడు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి (68) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా శివరామకృష్ణ భజన మండలి స్థాపించి ఎంతోమంది కళాకారులను తయారు చేశారు అలాగే హైదరాబాదులో నటరాజ కళాకారుల సంక్షేమ సంఘం స్థాపించి దానికి అధ్యక్షునిగా కూడా పనిచేశారు. శ్రీనివాస్ రెడ్డి సాంఘిక పౌరాణిక రంగస్థలం కళాకారునిగా హుజురాబాద్ ప్రాంతంలోనే గాక రాష్ట్రస్థాయిలో ఎంతో ప్రసిద్ధి చెందారు. ఆయన అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో అక్షర ఉజ్వల, అక్షరాస్యత నిర్మూలన, మూఢనమ్మకాల నిర్మూలన కోసం ఎన్నో రకాల నాటకాలతో ప్రజలను ఉత్తేజపరిచి చైతన్యం కలిగించిన గొప్ప నటుడు. శ్రీనివాస్ రెడ్డికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆయన మృతి పట్ల గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ లతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు, రంగస్థల కళాకారులు, సీనియర్ కళాకారులు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.


## కుట్టుశిక్షణ కేంద్రాన్ని సందర్శించిన డిఆర్‌డిఓ అధికారి



**జమ్మికుంట, మే 17 (నినాదం న్యూస్ ):** 2024-25 విద్యా సంవత్సరానికి ఇల్లందకుంట మండలం లోని ప్రభుత్వ పాఠశా లలో చదివే విద్యార్థులకు స్కూలు యూనిఫామ్‌లు అందించుటకు ఏర్పాటు చేసిన స్టిచ్చింగ్ సెంటర్‌లని కరీంనగర్ డిఆర్‌డిఓ శ్రీధర్ సందర్శిం చారు.. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ శ్రీధర్ మాట్లాడుతూ ఇల్లందకుంట మండలంలో మొత్తం ఇల్లందకుంట, మల్యాల, సిరిసేడు గ్రామాలలో మొత్తం మూడు సెంటర్లు ఏర్పాటు చేసి,ప్రతి సెంటర్ కి సుమారు 10మంది మహిళలకు ఉపాధి అందిస్తున్నట్లు తెలిపారు...సిరిసేడు మాల్యాల సెంటర్ లు కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మూడు స్టిచ్చింగ్ సెంటర్ ల నుండి యూనిఫామ్స్ ఇల్లందకుంట మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థుల కు అందించనునట్లు తెలిపారు. కార్యక్రమంలో డి పి ఎం ప్రవీణ్,ఏ పి ఎం రమాదేవి,సిసియస్ లు సుమలత, జనార్దన్,రమేష్, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు..

## అవని

## ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారా?



ఈ సూపర్ డ్రింక్స్ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే..ఇంటి ఆహారానికి బదులు.. బయటి ఆహారానికి అలవాటు పడడం వల్ల నేటికాలంలో అధిక మంది యువతలో ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతోంది. శరీరంలోని టాక్సిన్లను క్లీన్ చేయడంలో కాలేయం ప్రత్యేక పాత్ర పోషిస్తుంది.ఏదైనా కారణంతో కాలేయం పనితీరులో ఆటంకం ఏర్పడిడే.. శరీరంలోని మిగిలిన విధులన్నీ దెబ్బతింటాయి. ఫ్యాటీ లివర్ సమస్యలను నివారించడానికి కాలేయాన్ని నిర్విషీకరణ చేయడం చాలా అవసరం. లేదంటే ఇది కామెర్లు, హెపటైటిస్, కాలేయ వైఫల్యం, కాలేయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది.

**నిమ్మ రసం- పసుపు కలిసిన నీరు**

పసుపులోని యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. నిమ్మరసంలోని విటమిన్ సి కాలేయాన్ని శుభ్రంగా ఉంచుతుంది. ఒక గ్లాసుడు నీటిని వేడి చేసి, అందులో నిమ్మరసం, పసుపు పొడి మిక్స్ చేసి తాగాలి. రోజూ ఉదయాన్నే ఈ డ్రింక్ తాగితే శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ బయటకు పోతాయి. అలాగే రోగనిరోధక శక్తి కూడా మెరుగుపడుతుంది.

**పసుపు - మెంతి నీరు**

పసుపు- మెంతులు రెండింటికీ శరీరాన్ని నిర్విషీకరణ చేయగల సామర్థ్యం అధికంగా ఉంటుంది. అర టీస్పూన్ మెంతి గింజలు, చిటికెడు పసుపును ఒక గ్లాసుడు నీటిలో వేసి మరిగించాలి. తర్వాత చల్లార్చి ఆ నీటిని తాగాలి. ఇది ఫ్యాటీ లివర్ సమస్యను దూర చేస్తుంది. దీంతో పాటు రక్తంలో చక్కెర స్థాయి కూడా అదుపులో ఉంటుంది. బరువు కూడా సులువుగా తగ్గొచ్చు.

**అల్లం టీ**

శరీరాన్ని రోగాల బారిన పడకుండా ఉంచేందుకు అల్లం ఉపయోగ పడుతుంది. ప్రతిరోజూ అల్లం రసం తీసుకోవడం వల్ల కాలేయ నిర్విషీకరణకు సహాయపడుతుంది. అల్లం టీని కూడా తాగవచ్చు. ఒక కప్పు నీటిలో అల్లం వేసి మరిగించాలి. అందులో కాస్తింత నిమ్మరసం, దాల్చిన చెక్క పొడి మిక్స్ చేసి తాగాలి. ఈ డ్రింక్ అజీర్ణం నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది.

**వెల్లుల్లి**

రోజువారీ ఆహారంలో ఒక వెల్లుల్లి రెబ్బను తప్పక తీసుకోవాలి. వెల్లుల్లి కాలేయ ఎంజైమ్‌లను సక్రియం చేయడం ద్వారా శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.

# రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు

## -క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్





నేటికాలంలో చాలామంది మధు మేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధ పడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది.రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు - ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి.

**భుజంగాసనం..** వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు.

**పశ్చిమోత్తాసనం..** కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిటారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి.

**ధనురాసనం..** వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్లను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.







## డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం

సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది.అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మస్సూరి బియ్యం గురించి వివరించారు.సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి.తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది.

## రాత్రిపూట కనిపించే ఈ 5 లక్షణాలు మధుమేహానికి సంకేతాలు..! నిర్లక్ష్యం వద్దు



డయాబెటిక్ బాధితుల్లో రాత్రి నిద్రలో తరచుగా మేలకువ రావటం, లేదంటే పూర్తిగా నిద్రలేకపోవడం వంటి నిద్ర సమస్యలు ఉండవచ్చు. తరచూ మూత్రం రావడం. దాహం ఎక్కువగా వేస్తుంది.గొంతు ఎండిపోతున్నట్లు ఉంటుంది. అకారణంగా బరువు తగ్గడం, బాగా నీరసం. చూపు మందగిస్తుంది.తరచూ పంటి చిగుళ్లలో ఇన్ఫెక్షన్లు వస్తాయి. రాత్రుళు నిద్రలో దాహం వేయటం, పదే పదే లేవడం వంటి సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే, ఇది కూడా మధుమేహానికి సంకేతం. శరీరంపై గాయాలు త్వరగా మానవు. అతిగా ఆకలి వేస్తుంది. కాళ్లలో స్పర్శ తగ్గుతుంది. కొంతమందికి కాళ్లు తిమ్మిర్లు ఎక్కుతాయి.రక్తంలో చక్కెరల స్థాయులు నిర్ధారిత మోతాదుకు మించి పెరిగితే మధుమేహం ఉన్నట్లే. కొందరిలో తరచూ ఆయాసం, వాంతులు, విరేచనాలు, చర్మం, మర్మాయవయాల వద్ద ఇన్ఫెక్షన్లు కనిపించవచ్చు. వృషణాలలో దురద. అంగంలో మంటగా ఉండటం. శృంగార కోరికలు సన్నగిల్లడం. చర్మం ముడత పడటం.కొంతమందిలో ఫ్యాన్ ఫుల్ స్పీడ్‌తో తిరుగుతున్నప్పటికీ ఒంటిపై చెమటలు పడుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లో కూడా ఒకసారి మీ గ్లూకోజ్ స్థాయిని చెక్ చేసుకోండి. ఇది కూడా మధుమేహానికి సంకేతం కావొచ్చు. టైప్-2 డయాబెటిస్ తొలిదశలో గుర్తించడం కష్టం. రక్త నాళాలు, మూత్రపిండాలు, గుండె సమస్యలు వచ్చిన తర్వాతే ఎక్కువ మంది గుర్తిస్తారు. ఇకపోతే, డయాబెటిక్ బాధితులు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు శారీరక శ్రమ అవసరం. అంటే వ్యాయామం, నడక, ఇతరత్రా పనులు చేయాలి. రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. ఆఫీసుల్లో ఎక్కువ సేపు కుర్చొని పనిచేయాల్సిన వచ్చినప్పుడు.. మధ్య మధ్యలో లేచి చిన్న చిన్న వ్యాయమాలు చేయండి. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, వేపుళ్లు తదితర వంటకాలకు దూరంగా ఉండండి. మధుమేహం ఉన్నవారు వైద్యులు ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడాలి.

## జుట్టు పెరుగుదలకు ఇలాంటి ఫుడ్స్ తప్పక మీ డైట్‌లో చేర్చుకోవాలి

బాదంలో విటమిన్ ఇ అనే నేచురల్ యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. జుట్టు ఎదుగుదలకు విటమిన్-ఇ ఎంతగానో సాయపడుతుంది. ఇది జుట్టును ఆరోగ్యంగా, ఒత్తుగా చేస్తుంది.జుట్టు చివర్లు చిట్లి పోకుండా ఉండటానికి కూడా బాదం సహాయపడుతుంది. జుట్టుకు ఆక్సిజన్, రక్తాన్ని సమృద్ధిగా అందించడంలో విటమిన్ ఇ కీలకంగా వ్యవహరిస్తుంది. డాంద్రఫ్? సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. తలపై ఇన్?ఫ్లమేషన్ తగ్గించేందుకు తోడ్పడుతుంది. జుట్టును పొడిబారకుండా చేస్తుంది.గుడ్డులోని తెల్లసొనలో రిబోఫ్లేవిన్, నియాసిన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ప్రోటీన్లు , ఖనిజాలు ఉంటాయి. ఇవి జుట్టు పెరిగేందుకు బాగా సహాయపడతాయి. ఇది జుట్టు పెరుగుదల, చర్మ ఆరోగ్యం, ముఖంలో నిండుతనాన్ని మెరుగుపరుస్తుంది. శరీరంలో ప్రోటీన్ లోపం వల్ల కలిగే లక్షణాలను తొలగించడంలో ఇది సహాయపడుతుంది.జుట్టు పెరుగుదలకు చికెన్ కూడా సహాయపడుతుంది. చికెన్ లో ఎల్-లైసిన్ అనే ముఖ్యమైన అమైనో ఆమ్లం ఉంటుంది. చికెన్ అంటేనే లీన్ ప్రోటీన్, విటమిన్ B కూడా ఉంటుంది. జుట్టు రాలడాన్ని నిరోధిస్తుంది. సాల్మన్ చేపలో ఒమెగా3 ఫ్యాటీ ఆసిడ్లు పుష్కలంగా ఉంటాయి. స్కాల్ప్ ఆరోగ్యాన్ని మెరుగు పరిచి జుట్టు పెరిగేలా చేస్తుంది.కాటేజ్ చీజ్ లో కాల్షియం, ప్రోటీన్ మెండుగా ఉంటుంది. కాటేజ్ చీజ్ ను రోజూ తీసుకోవడం వల్ల జుట్టు బాగా పెరుగుతుంది. ప్రోటీన్ కేవలం బరువు తగ్గడానికే కాదు.. జుట్టు పెరుగుదలకు హెల్ప్ చేస్తుంది. కాటేజ్ చీజ్?లో హెల్తీ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి జుట్టు పెరిగేలా చేస్తాయి.

## ఆ టాటా కార్లపై ఆఫర్ల జాతర..

### -ఏకంగా రూ.60 వేల వరకు తగ్గింపు



భారతదేశంలో ప్రస్తుతం అన్ని కంపెనీలు సమ్మర్ ఆఫర్స్‌ను ప్రకటిస్తున్నాయి. తాజాగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ మే నెలలో తన వాహనాల శ్రేణిపై పెద్ద తగ్గింపులను అందిస్తోంది.ఎంపిక చేసిన మోడళ్లపై రూ. 60,000 వరకు ప్రయోజనాలను అందిస్తోంది. ఈ తగ్గింపులు ఆటోమేకర్ నుండి వివిధ ఆఫర్‌లలో నగదు ప్రయోజనాలు , ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, కార్పొరేట్ ప్రయోజనాల మిశ్రమాన్ని కలిగి ఉంటాయి. ఈ నేపథ్యంలో టాటా కార్లపై తగ్గింపుల గురించి వివరాలను తెలుసుకుందాం.

**టాటా టియాగో**

టాటా టియాగోను కొనుగోలు చేయాలనుకుంటున్న టాటా టియాగో కస్టమర్‌లు పెట్రోల్ ఎక్స్‌టీ(ఓ), ఎక్స్‌టీ, ఎక్స్‌జెడ్ ట్రిమ్‌లపై రూ. 60,000 వరకు ప్రయోనాలను పొందవచ్చు. ఈ వేరియంట్లు రూ.45,000 నగదు తగ్గింపు, రూ. 10,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ. 5,000 కార్పొరేట్ ప్రయోజనాలతో వస్తాయి. ఇతర పెట్రోల్ వేరియంట్లు రూ. 35,000 నగదు తగ్గింపును పొందుతాయి, అయితే టియాగో సీఎన్‌జీ వేరియంట్ రూ.25,000 నగదు తగ్గింపులు అందుబాటులో ఉంటాయి. ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, కార్పొరేట్ ప్రయోజనాలు అన్ని వేరియంట్లలో స్థిరంగా ఉంటాయి.

**టాటా ఆల్ట్రోజ్**

టాటా ఆల్ట్రోజ్ ప్రీమియం హ్యాచ్ డీజిల్, పెట్రోల్ ఎంటీ వెర్షన్లపై రూ. 50,000 వరకు తగ్గింపును పొందుతుంది. ఇందులో రూ. 35,000 నగదు తగ్గింపు, రూ. 10,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ. 5,000 కార్పొరేట్ ప్రయోజనాలు ఉన్నాయి. అదేవిధంగా ఆల్ట్రోజ్ సీఎన్‌జీ వేరియంట్ రూ.35,000 వరకు ప్రయోజనాలతో వస్తుంది. ఎక్స్ఛేంజ్ బోనస్లు మరియు కార్పొరేట్ ప్రయోజనాలతో పాటు రూ. 20,000 నగదు తగ్గింపుతో లభిస్తుంది.

**టాటా టిగోర్**

టాటా టిగోర్ కొనుగోలుదారులు ఎక్స్‌జెడ్ ప్లస్, ఎక్స్‌ఎం వేరియంట్లపై రూ. 55,000 తగ్గింపులను పొందవచ్చు. ఈ మోడల్స్ రూ. 40,000 నగదు తగ్గింపు, రూ. 10,000 ఎక్స్ఛేంజ్ బోనస్, రూ. 5,000 విలువైన కార్పొరేట్ ప్రయోజనాలతో వస్తాయి. ఇతర టిగోర్ పెట్రోల్ వేరియంట్లు రూ.30,000 నగదు తగ్గింపును అందుకోగా, టిగోర్ సీఎని వేరియంట్‌పై రూ.30,000 నగదు తగ్గింపుతో పాటు రూ. 10,000 ఎక్స్ఛేంజ్ బోనసు అందిస్తోంది.

**టాటా నెక్సాన్**

టాటా నెక్సాన్ కారు డీజిల్ వెర్షన్‌పై రూ. 15,000 నగదు తగ్గింపు, రూ. 5,000 కార్పొరేట్ ప్రయోజనాలతో కలిపి మొత్తం రూ. 20,000 తగ్గింపును వినియోగదారులు పొందవచ్చు. అలాగే పెట్రోల్ వేరియంట్ రూ. 10,000 నగదు తగ్గింపుతో పాటు రూ. 5,000 కార్పొరేట్ ప్రయోజనాలతో వస్తుంది. మోడల్‌పై ఎక్స్ఛేంజ్ బోనస్ లేదు.

# విమాన ప్రయాణికుల కోసమే ఈ క్రెడిట్ కార్డులు

క్రెడిట్ కార్డుల వినియోగం ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఎక్కువశాతం మంది ఈ క్రెడిట్‌కార్డులతో లావాదేవీలు చేయడానికి ఇష్టపడుతున్నారు. అందులో వచ్చే క్యాష్ బ్యాక్‌లు, రివార్డు పాయింట్లు ఆకర్షిస్తున్నాయి.కేవలం షాపింగ్ కోసమే కాకుండా.. ప్రయాణాలు ఎక్కువ చేసే వారికి కూడా ఈ క్రెడిట్ కార్డులు బాగా ఉపయోగపడుతున్నాయి. టికెట్ బుకింగ్ దగ్గర నుంచి ఎయిర్ పోర్టుల్లో లాంజ్ యాక్సెస్, ప్రయాణాల్లో ఇతర సదుపాయాలను పలు బ్యాంకుల క్రెడిట్ కార్డులు ఆఫర్ చేస్తుంటాయి. మీరు ఒకవేళ అంతర్జాతీయ ప్రయాణాలు ఎక్కువ చేసేవారైతే ఈ క్రెడిట్‌కార్డులను వినియోగించడం మేలు. ఒకవేళ మీకు ఏ బ్యాంకు క్రెడిట్ కార్డు వాడాలి? దానిలోని ప్రయోజనాలను ఎలా పొందాలో తెలియకపోతే.. ఈ కథనాన్ని మిస్ కాకండి.. చాలా బ్యాంకుల క్రెడిట్‌కార్డులు కాంప్లిమెంటరీ డొమెస్టిక్, ఇంటర్నేషనల్ లాంజ్ యాక్సెస్, ఫ్లైట్ టికెట్ బుకింగ్స్‌పై రివార్డులు, తక్కువ ఫారెక్స్ మార్కప్ ఫీజు, హోటల్ బుకింగ్‌లపై డిస్కౌంట్ వంటి ప్రయోజనాలను అందిస్తున్నాయి. అటువంటి వాటిల్లో బెస్ట్ క్రెడిట్ కార్డులను మీకు అందిస్తున్నాం.

**ఫీజులుంటాయి..**

అంతర్జాతీయ ప్రయాణాలకు వినియోగించే క్రెడిట్ కార్డులపై ఆయా బ్యాంకులు అధిక ఫీజులు వసూలు చేస్తుంటాయి. అయితే ఈ ఫీజులు, అవి ఇచ్చే అదనపు ప్రయోజనాలతో పోల్చితే చాలా ఉపయోగకరంగా ఉంటాయి. సాధారణంగా బ్యాంకులు ఈ క్రెడిట్‌కార్డులపై జాయినింగ్ ఫీజులు, వార్షిక ఫీజులు వసూలు చేస్తాయి. వీటిల్లో అధిక ప్రయోజనాలిచ్చే కార్డుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..



**ఎస్‌బీఐ ఎలైట్ క్రెడిట్ కార్డ్..**

దీనిలో జాయినింగ్ ఫీజు, వార్షిక చార్జీ రూ. 4,999గా ఉంది. ఇది ప్రీమియం క్రెడిట్ కార్డ్, ఇది అంతర్జాతీయ ప్రయాణికుల కోసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ప్రీమియం కార్డ్ వినియో గదారులకు సంవత్సరంలో 8 కాంప్లిమెంటరీ లాంజ్ సందర్శనలను దేశీయ, 6 అంతర్జాతీయ విమానాశ్రయాలలో అందిస్తుంది. కార్డ్ తక్కువ విదేశీ కరెన్సీ మార్కప్ రుసుము 1.99%, అలాగే కాంప్లిమెంటరీ క్లబ్ విస్తారా, ట్రైడెంట్ ప్రివిలేజ్, ట్రైడెంట్ రెడ్ టైర్ సభ్యత్వాలను కూడా అందిస్తుంది.

**ఐడీఎఫ్‌సీ ఫస్ట్ వెల్త్ క్రెడిట్ కార్డ్..**

దీనిలో ఎటువంటి జాయినింగ్ ఫీజు.. వార్షిక చార్జీలు ఉండవు. ఇది జీవితకాల ఉచిత క్రెడిట్ కార్డ్. ఈ కార్డ్ తక్కువ ఫారెక్స్ మార్కప్ రుసుము 1.5%, ప్రయాణ బీమా, విమాన ప్రమాద కవర్, ఒక సంవత్సరంలో దేశీయ, అంతర్జాతీయ విమానాశ్రయ లాంజ్‌లకు 16 కాంప్లిమెంటరీ సందర్శనలు, ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా వడ్డీ రహిత నగదు ఉపసంహరణ వంటి ప్రయోజనాలతో బండిల్ చేసి ఉంటుంది. ఈ ప్రీమియం కార్డ్ ప్రపంచవ్యాప్తంగా 450కి పైగా గమ్యస్థానాలలో ఎయిర్‌పోర్ట్ ఫాస్ట్-ట్రాక్ ఇమ్మిగ్రేషన్ సర్వీస్‌పై డిస్కౌంట్‌లను కూడా అందిస్తుంది.

**హెచ్‌డీఎఫ్‌సీ డైనర్స్ క్లబ్ ప్రివిలేజ్ క్రెడిట్ కార్డ్..**

ఈ కార్డులో జాయినింగ్ ఫీజు, వార్షిక రుసుము రూ. 2,500గా ఉంటుంది. అయితే ఒక ఏడాదిలో ఈ కార్డ్‌పై రూ. 3 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేసినట్లయితే, తర్వాత ఏడాది వార్షిక రుసుము మాఫీ చేస్తారు. ఇది ప్రయాణ, జీవనశైలి వర్గాలపై అనేక ప్రయోజనాలను అందిస్తోంది. ఈ ప్రీమియం కార్డ్ తక్కువ విదేశీ మారకపు మార్కప్ రుసుము 2%, ప్రతి సంవత్సరం 1,000ం దేశీయ, అంతర్జాతీయ విమానాశ్రయాలలో లాంజ్‌లకు 12 కాంప్లిమెంటరీ సందర్శనలను అందిస్తుంది. మొదటి 90 రోజులలోపు ఖర్చు నిర్దిష్ట థ్రెషోల్డ్‌ను దాటితే, కార్డ్ హోల్డర్ డైనౌట్ పాస్‌పోర్ట్, అమెజాన్ ప్రైమ్, ఎంఎంటీ బ్లాక్, టైమ్స్ ప్రైమ్ కాంప్లిమెంటరీ వార్షిక మెంబర్‌షిప్‌లను కూడా పొందుతారు. ఈ కార్డ్‌లో, వినియోగదారులు స్మార్ట్‌బై ద్వారా విమాన, హోటల్ టికెట్ బుకింగ్‌లపై గరిష్టంగా 10% రివార్డ్‌లను పొందవచ్చు.

**ఆర్బీఎల్ వరల్డ్ సఫారి క్రెడిట్ కార్డ్..**

ఈ కార్డుపై జాయినింగ్ ఫీజు, వార్షిక రుసుము రూ. 3,000 ఉంటుంది. దీనిలో 0% ఫారెక్స్ మార్కప్ ఫీజు ఇస్తుంది. ఇతర ఫీచర్లలో ప్రతి రూ. 100 ప్రయాణ వ్యయంపై ఐదు 'ట్రావెల్ పాయింట్లు', అన్ని ఇతర లావాదేవీలపై ఖర్చు చేసిన రూ. 100పై రెండు 'ట్రావెల్ పాయింట్లు' ఉన్నాయి. ఈ కార్డ్ భారతదేశంలోని ప్రధాన దేశీయ విమానాశ్రయాలలో సంవత్సరానికి 8 కాంప్లిమెంటరీ లాంజ్ సందర్శనలను అందిస్తుంది. అలాగే ప్రాధాన్యతా పాస్ సభ్యత్వం ద్వారా 8 కాంప్లిమెంటరీ అంతర్జాతీయ లాంజ్ సందర్శనలను అందిస్తుంది.

**యూయూ బ్యాంక్ జెనిత్ం క్రెడిట్ కార్డ్..**

ఈ కార్డులో జాయినింగ్ ఫీజు, వార్షిక రుసుము రూ. 4,999గా ఉంది. అయితే ఒక ఏడాదిలో కార్డు ద్వారా ఖర్చు రూ. 8 లక్షలు దాటితే వార్షిక రుసుము మినహాయింపునిస్తారు. ఈ కార్డుతో లగ్జరీ బ్రాండ్ వోచర్‌లు, ప్రత్యేకమైన హోటల్ మెంబర్‌షిప్, అధిక రివార్డ్‌లు, 0.99% తక్కువ ఫారెక్స్ మార్కప్ ఫీజుతో సహా కొన్ని ప్రీమియం ప్రయోజనాలను అందిస్తుంది. ఈ కార్డ్‌లో, వినియోగదారులు ప్రయాణం, భోజనం, అంతర్జాతీయ ఖర్చులపై ఖర్చు చేసే ప్రతి రూ. 100కి రెండు రివార్డ్ పాయింట్‌లను పొందుతారు. రిటైల్ అవుట్‌లెట్‌లలో వ్యాపారి వర్గాలపై ఖర్చు చేసే రూ. 100కి ఒక రివార్డ్ పాయింట్. ప్రయారిటీ పాస్ మెంబర్‌షిప్ ద్వారా ప్రతి సంవత్సరం ఈ కార్డ్‌లో 16 కాంప్లిమెంటరీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ ఉంటుంది. ఇది ఏటా దేశీయ విమానాశ్రయాలలో 16 కాంప్లిమెంటరీ లాంజ్ యాక్సెస్‌లను కూడా అందిస్తుంది.

# ఎల్ఐసీ నుంచి మరో అద్భుత స్కీమ్

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు భారతదేశంలో అత్యధిక జీవిత బీమా పాలసీ ఖాతాదారులున్నారు. వివిధ సామాజిక సమూహాలను ఆకర్షించే ఖాతాదారులకు అందించే వివిధ బీమా పాలసీల కారణంగా ఎల్ఐసీ ముందు వరుసలో ఉంది.తాజాగా ఎల్ఐసీ ప్రవేశపెట్టిన సరళ్ పెన్షన్ యోజన పెన్షన్ కోసం పెట్టుబడి పెట్టే వారిని అధికంగా ఆకర్షిస్తుంది. ఈ పాలసీ పదవీ విరమణ అనంతర బాధ్యతలను నెరవేర్చడంలో సహాయం చేస్తుంది. స్టాండర్డ్ ఇమ్మీడియట్ యాన్యుటీ ప్లాన్‌గా మొదట ప్రవేశపెట్టబడిన ఈ పథకం పదవీ విరమణ తర్వాత ఆర్థిక అవసరాలను తీర్చడానికి మార్కెట్‌లోని గొప్ప అవకాశాలలో ఒకటిగా నిలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్లాన్‌లో నమోదు చేసుకోవడానికి బీమా చేసిన వ్యక్తి తప్పనిసరిగా సంవత్సరానికి ఒకసారి ప్రీమియం చెల్లించాలి. ఆ తర్వాత పాలసీదారు తన జీవితాంతం కనీస వార్షిక పెన్షన్ రూ. 12,000 అందుకుంటారు.

**పెన్షన్ ఎంపికలు**

పాలసీదారులు ఈ ప్లాన్‌ను ఎంచుకోవడానికి రెండు ఎంపికలు ఉన్నాయి.

**జీవితకాల పెన్షన్ చెల్లింపు**

ఈ ప్లాన్‌లో చివరగా జీవించి ఉన్న వ్యక్తి మరణించినప్పుడు కొనుగోలు ధరలో 100 శాతం రాబడితో జాయింట్ లైఫ్ యాన్యుటీ అందిస్తారు.

**జీవితకాల యాన్యుటీ ప్లాన్**

ఈ ప్లాన్‌లో మొదటి ఎంపికలో పాలసీదారు జీవించి ఉన్నంత వరకు యాన్యుటీ చెల్లింపులు కొనసాగుతాయి. పాలసీదారు మరణించిన సందర్భంలో యాన్యుటీ చెల్లింపులు నిలిపివేయబడతాయి. అలాగే నామినీ కొనుగోలు ధరలో 100 శాతం అందుకుంటారు.

## మార్కెట్

## క్రెడిట్ కార్డు ఇలా వాడితే రివార్డులే రివార్డులు

### -భారీగా ఆదా చేసుకోవచ్చు




క్రెడిట్ కార్డు అంటే ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. వివిధ బ్యాంకులు తమ ఖాతాదారులందరికీ వీటిని అందిస్తున్నాయి. ఈ రోజుల్లో అందరి దగ్గరా క్రెడిట్ కార్డులు కనిపిస్తున్నాయి.వాటితో అనేక లావాదేవీలు జరపవచ్చు. అయితే చాలామంది తమ దగ్గర ఉన్న క్రెడిట్ కార్డులను సక్రమంగా వినియోగించుకోవడం లేదు. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం లేదు. క్రెడిట్ కార్డును ఎక్కువగా ఉపయోగిస్తే నష్టాలు కలుగుతాయోమోనని భయపడుతున్నారు. కానీ అది నిజం కాదు. క్రెడిట్ కార్డును ఉపయోగించుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉండవు. పైగా కొన్ని ప్రయోజనాలు కలుగుతాయి.

**ఎన్నో ఉపయోగాలు..**

క్రెడిట్ కార్డును ఉపయోగించి అన్ని బిల్లులను చెల్లించవచ్చు. ఇలా చేయడం వల్ల మీకు అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా మీ ఖర్చులపై పర్యవేక్షణ ఉంటుంది. క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. మీ ఖర్చులను పరిశీలించి, ఎక్కువగా చేస్తుంటే వాటిని నియంత్రించుకునే వీలుంటుంది. క్రెడిట్ కార్డు వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం..

**సౌలభ్యం, సమర్థత..**

బిల్లు చెల్లింపుల కోసం క్రెడిట్ కార్డు ఉపయోగించడం వల్ల చాలా లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా చెల్లింపులను చాలా సులభంగా చేయవచ్చు. ఆర్థిక నిర్వహణ సులభతరం అవుతుంది. ఇది చెల్లింపు ప్రక్రియను క్రమబద్ధీకరిస్తుంది. అలాగే చెల్లింపులను మర్చిపోయే అవకాశం ఉండదు. దానిలో పాటు మాన్యువల్ బిల్లు ప్రాసెసింగ్‌లో వెచ్చించే సమయం ఆదా అవుతుంది.

**రివార్డ్ పాయింట్లు..**

క్రెడిట్ కార్డుతో జరిపే లావాదేవీలకు పాయింట్లు వస్తాయి. అలాగే క్యాష్ బ్యాక్ తదితర రివార్డులు కూడా ఉంటాయి. దేశంలోని అన్ని క్రెడిట్ కార్డులకు ఈ ఆఫర్లు వర్తిస్తాయి. యుటిలిటీ బిల్లులు, కిరాణా సామగ్రి, ఇంధనం, బీమా ప్రీమియం తదితర వాటిని చెల్లించడం ద్వారా రివార్డ్ పాయింట్లు వస్తాయి. వీటి ద్వారా డిస్కౌంట్లు, వోచర్లు, ట్రావెల్ పెర్క్‌లు, స్టేట్‌మెంట్ క్రెడిట్‌లు వంటి వివిధ ప్రయోజనాలు కలుగుతాయి. ఇవి కాలక్రమీణా డబ్బులను పొదుపు చేయడానికి ఉపయోగపడతాయి.

**వడ్డీ ప్రయోజనం..**

క్రెడిట్ కార్డ్‌లు లావాదేవీ తేదీ నుంచి చెల్లింపు గడువు తేదీ మధ్య గ్రేస్ పీరియడ్‌గా వడ్డీ రహిత వ్యవధిని అందిస్తాయి. క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగించి మీ బిల్లులను చెల్లించడం ద్వారా ఈ వడ్డీ రహిత వ్యవధిని ఉపయోగించుకోవచ్చు.

# వరిధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన పడొద్దు

- తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.
- జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 17 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంచిర్యాల జిల్లా పాలనాధికారి బాదావత్ సంతోష్ బెల్లంపల్లి ఆర్‌డిఓ సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. బుధ,గురువారాల్లో కురిసిన అకాల వర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యాన్ని, స్థానికంగా నెలకొన్న పరిస్థితులపై స్థానిక ప్రభుత్వ అధికారులతో కలిసి కలెక్టర్ స్వయంగా సమీక్షించారు. తేమ యంత్ర పరికరాలతో తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. చంద్రవెల్లి, పెర్కపల్లి,రాల్లపేట గ్రామాలలో తడిసిన వడ్లను ఆరబోస్తున్న రైతులతో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా యుద్ధప్రాతిప దికన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. తడిసిన వరిధాన్యం కొనగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని ముఖ్యంగా అనవసరమైన పుకార్లు నమ్మవద్దని కోరారు. అదేవిధంగా వడ్లు కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్ల యజమానులతో మాట్లాడి రైతుల సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరలో గ్రామాలలో రైతులు ఆరబోసిన వడ్లను కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ, తహసీల్దార్ ప్రసాద్,ఆర్ఐ విజయలక్ష్మి,ఐకెపి సిసి సుందరేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అంబలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 17 (నినాదం న్యూస్)** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని సోమగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గత10రోజులుగా సోమగూడెం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తె భూమయ్య ఉపాధిహామీ కూలీలకు ఉచితంగా అంబలి పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమయ్య తన తండ్రి కీర్తిశేషులు ముత్తె లక్ష్మయ్య,సోదరుడు కీర్తిశేషులు ముత్తె సత్తయ్య ల జ్ఞాపకార్థం స్థానిక ఉపాధి హామీ కూలీలకు ఈ అంబలి పంపిణి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అంబలి పంపిణీ కార్యక్రమం ఉపాధి హామీ పథకం ముగిసే వరకు ప్రతీరోజు జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఎండలో ఎంతో కష్టమైన పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు అంబలి పంపిణీ చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు.

# వ్యవసాయ సహకార సంఘం అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ముంజం ఆనంద్ కుమార్,**
**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ )** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం లో వరి కొనుగోలు తూకం లో రైతులను మోసం చేసిన వ్యవసాయ సహకార సంఘం అధికారులపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున రైతు, వ్యవసాయ కార్మిక, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులతో కలిసి దహేగం మండలం ఒడ్డుగూడ లో రైతులతో మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట తీస్తున్న రైతులను వ్యవసాయ అధికారులు అటు ప్రభుత్వం, కొనుగోలుదారులు మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒడ్డుగూడ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని, ఆ అధికారులు రైతులను బెదిరించి క్వింటాలుకి ఆరు కిలోల వరకు కోత విధిస్తున్నారని, వాస్తవంగా సంచికి కేవలం 500 గ్రాములు కోత పెట్టాలని కానీ నిబంధనలకు విరుద్ధంగా కోత విధిస్తున్నారని, కోత విధించడంతోపాటు తూకంలో మోసం చేస్తున్నారని అన్నారు. రౌతు సత్తన్న అనే రైతు మంగళవారం తన వడ్లను తూకం వెయ్యగా సహకార సంఘం వాళ్ళ కాంటకి ప్రవేట్ కాంట కి బస్తా కి 2నుండి 3 కిలోలు తేడా వచ్చినట్టు చెప్పారు. కావున ఇప్పటి వరకు ఇక్కడ తూకం వేసిన వడ్లకి బస్తా కి 3కిలోలు కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు... అదేవిధంగా ప్రస్తుతం ఇక్కడ నిల్వ ఉన్న వడ్లని కోతలు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తూకం వేసి వెంటనే తీసుకువెళ్లాలని కోరారు. ఈ మొత్తం వ్యవహారంలో తూనికలు కొలతలు అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని అన్నారు.

## జాతీయ రహదారి కబ్జా అవుతున్నా

# పట్టించుకోని అధికారులు

### కాలువ మూసి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 17 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసి పేట మండలం పెద్దనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని శివారులోని సుచిత్ర రెస్టారెంట్ సమీపంలో ఓప్రైవేట్ పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టారు. సోమగూడెం నుండి బెల్లంపల్లి క్రాస్ రోడ్,అదేవిధంగా వాంకిడి వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం పూర్తి అయింది. కాగా ఈ జాతీయ రహదారి ప్రక్కనే ఓ పెట్రోల్ బంక్ నిర్మాణం ఆద్యంతం పలు ఆరోపణలు ఎదుర్కొంటుంది. నాలుగు లైన్ల జాతీయ రహదారి అధికారులు రహదారి ప్రక్కన రైతుల నుండి సేకరించిన భూమిని తమ స్థలంగా ఏర్పాటు చేసుకొని ఓ గోడ నిర్మాణం కూడా చేపట్టారు. ఇదే స్థలం మధ్యలో కాలువ నిర్మాణం కూడా ఉంది. ఈ కాలువ ద్వారా ఏలాంటి నీళ్లు అయినా సమీపంలో వున్న వాగులోకి చేరి ప్రవహిస్తుంది. కాగా సదరు బంక్ నిర్వాహకులు జాతీయ రహదారి నిర్వహకులు ఏర్పాటు చేసిన ఆ గోడని తొలిగించి హైవేను అనుకోని మట్టి పోసి చదును చేశారు. దీంతో జాతీయ రహదారి ఆధీనంలో ఉన్న కాలువను సైతం పూడ్చి వేసారు. ఇదే విదానంతో బంకు నిర్వ హణ కొనసాగితే కబ్జా విషయం అటుంచితే,ఇక్కడ ప్రమాదం కూడా పొంచి ఉంది. ఈ పెట్రోల్ బంక్ లో వాహనదారులు పెట్రోల్,డిజిల్ పోసుకొని వెళ్లే వాహనాలు వాహనదారులు ఈ జాతీయ రహదారి పైకి రావాలంటే ప్రమాదమేనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ రహదారి స్పీడ్ సుమారు 100కో.మీ వేగంతో వాహనాలు వెళ్లవచ్చని సంబంధిత రవాణా శాఖ అధికారులు గుర్తులు కూడా ఏర్పాటు చేశారు. అయితే అదే వేగంతో గనుక వాహనాలు వెళితే బంక్ నుండి రహదారి మీదకు వచ్చె వాహనదారులకు పెద్ద ప్రమాదమే పొంచివుంటుందని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రహదారిపై గస్తీ తిరిగే నాలుగు లైన్ల నిర్వహకులు కూడా ఇక్కడ ఇంత తతంగం జరుగుతున్నా పట్టించుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. కాగా ఈ పెట్రోల్ బంకు నిర్మాణం విషయంలో మొదటి నుండి అన్ని అవకతవకలే జరుగుతున్నాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ బంకుకు మట్టిని తరలించే వాహనాలకు ప్రభుత్వ నిర్మాణ పనులకు తరలించే వాహనాలు అనే బోర్డులు కలిగిన వాహనాలలో అర్ధరాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా మట్టి తరలించడంలో ఆంతర్యమేమిటని ఇప్పటికే సంబంధిత అధికారులకు పలువురు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ బంకు నిర్మాణానికి సమీపంలోనే వరద కాలువ సమీపంలో మరో నిర్మాణం కూడా చేపట్టారు. ఈ అనాలోచిత పెట్రోల్ బంకు నిర్మాణం విషయంలో సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# దివ్యంగుల సహాయార్థం 155326 టోల్ ఫ్రీ

### మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ








**సుల్తానాబాద్, మే 17(నినాదం న్యూస్):** దివ్యంగుల సహాయార్థం 155326 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకోవాలని మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ దివ్యంగులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా మహిళా సాధికారిత కేంద్రం, రెడ్ క్రాస్ అధ్వర్యంలో సుల్తానాబాద్ మండల కేంద్రంలోనిదివ్యాంగుల పునర్వాసకేంద్రంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిం చారు. అలాగే సుల్తానాబాద్ మండల సమైక్యలో ఎస్హెచ్ మహిళలకు అవగాహన కార్యక్రమం, మండలంలోని కాట్నపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల యందు అంగన్వాడీ కేంద్రం ఆద్వ ర్యంలో అంగన్వాడీ ఆయలకు మ హిళల చట్టాలపై, సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ దయా అరుణ,జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, స్వప్నలు మాట్లాడుతూ బాలిక చదువు,ఆరో గ్యం పట్ల,పరిసరాల పరిశుభ్రత,టోల్ ఫ్రీ నెంబర్లు 145 67,181, 1098, 155209, 155326 మహిళల, వృద్ధుల హక్కులు,సేవలు, చట్టాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్రాజ గోపాల్ రెడ్డి,వెంకటేశ్వర్లు,సత్యనారా యణ, వలస నీలయ్య, ఐసిడిఎస్ సిపిడిఓ కవిత, ఆసీడిపో సంపద, ఏపీ ఎంజి శ్రీనివాస్, గీత, ఐసీపీస్ శ్యామల,మమత, అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి,సూర్యకళ స్వరూపతోపాటు సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి,ఎలిగేడు మండలానికి చెందిన అంగ న్వాడి ఆయాలు పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం





**మంచిర్యాల్ టౌన్ మే 17 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణానికి సమీపాన ఉన్న నస్పూర్‌లో డిఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఎస్ అనిత ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ పక్షుల్లాగా బిపి, షుగర్ జంట వ్యాధులుగా వ్యాప్తి చెందుతున్నాయి. యాభై వయసు దాటిన వారెవరిని కదిపినా ఈ రెండూ లేదా ఈ రెండింటిలో ఒకటో ఉందంటారు. బిపి గురించి నాలుగు మాటలు చెబుతూ శరీరంలో రక్త ప్రసరణ సజావుగా లేకపోతే హెచ్చుతగ్గుల వలన బిపి వస్తుందని షుగర్ కంటే డేంజరస్ బిపిఅని అందరు వైద్యులు చెబుతున్నారని ఎందుకంటే సడెన్‌గా బిపి హై కావొచ్చు లేదా లో కావొచ్చు. రెండూ ఇబ్బందికరమే. గనుక 30-35 దాటిన ప్రతి ఒక్కరూ బ్లడ్ ప్రషర్ గురించి తెలుసుకుని తగు నియంత్రణలో ఉంచుకో వాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ.వరల్డ్ హైపర్ టెన్షన్ లీగ్ ని స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా బిపి ని కంట్రోల్ చెయ్యడానికి.. ఏటా మే 17న world hypertension day గా నిర్ధారించి.. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎన్నో చర్యలు చేపడుతుందని, ఒంట్లో మంచినీరు ఎప్పుడూ ఉండే విధంగా మంచి నీళ్ళు తాగుతుండాలి. ఉప్పు పూర్తిగా మానేయకుండా అతికొద్ది పరిమాణంలో శరీరంలోకి వెళ్లాలి.. సోడియం తగ్గిపోయినా ప్రమాదమే అని ప్రజలు తెలుసుకోవాలి, ఐరన్ లోపం, శరీరానికి శ్రమ వ్యాయామం ఉండాలి. కడుపు నిండా తినకుండా ఓ 15-20 శాతం ఖాళీ ఉండేలా ఆహారం తీసుకోవాలి. ఇంట్లో, ఉద్యోగ రీత్యా, వ్యాపార లావాదేవీల వలన ఈ టెన్షన్ల వలన బిపి రావడం సహజమే. వెంటనే వైద్యులను సంప్రదించి తగువిధంగా మెడిసిన్స్ వాడితే కనుక, రెగ్యులర్ గా నిర్ణీత సమయాల్లో చెకప్స్‌కి వెళుతుండాలి. తల తిరగడం, కళ్ళు మసక బారడం , నీరసం, వంటివి లో బిపి లక్షణాలు. విపరీ తమైన తలనొప్పి, జ్వరం, అలసట వంటివి హై బిపి లక్షణాలు. బిపి మాత్ర ప్రభావం 12 లేక 24 గంటల కంటే ఎక్కువ ఉండదు. గనుక బిపి ఉన్నవారు ఒక్కరోజు కూడా మానకుండా ఖచ్చితంగా నిర్ణీత సమయాల్లో వేసుకోవాలి కార్యక్రమంలో వైద్యురాలు నీరజ పిఓఎంసిహెచ్ వైద్యులు శివప్రతాప్ పిఓఎల్‌సిడి, వైద్యులు కిరణ్ వైద్యురాలు సమత లింగారెడ్డి సిహెచ్ఓ సుమన్, వెంకటేశ్వర్లు జిల్లా మాస్ మీడియా అధికారి మరియు వెంకట్ సునీల్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగినది అవగా హనతో మనమందరం రక్తపోటును తగ్గించుకోవచ్చు దీనికి సరిపోయే మందులన్నీయు ప్రభుత్వపరంగా ఉచితంగా లభిస్తాయని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరడమైనది ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని వైద్యురాలు ఎస్ అనిత ప్రజలను కోరారు.

# మహిళా సాధికారత ప్రతిఒక్కరి బాధ్యత

### మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిట్రసి సేరు సంధ్య



**సుల్తానాబాద్, మే 17 (నినాదం న్యూస్):** మహిళా సాధికారత ప్రతి ఒక్కరి భాధ్యత అని జిల్లా మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిట్రసి సేరు సంధ్య విద్యార్థినిలకుపిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత ఆ ధ్వర్యం లో వివేకానంద ఇన్స్టిట్యూషన్ ఆఫ్ కంప్యూటర్స్ కోచింగ్ సెంటర్ లోనీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంధ్య హాజరై మాట్లాడుతూ మహిళల కు చట్టాలపై ప్రతి ఒక్కరికిఅవగాహన కలిగి ఉండాలి అని,మహిళ సాధికారత సాధించడం ప్రతి ఒక్కరి భాధ్యతని,అందుకు ప్రతి ఒక్క మహిళ తమ వంతు కృషి చేయాలని,మహిళల పైన జ రుగుతున్న అన్యాయాలు,బాలికల చదువు,మహిళా సాధికారిత పెంపొందించే అంశంపై ఆమె మహిళలకు వివరించారు. ఆర్థిక అక్షరాస్యతోనే చైతన్యం కలుగుతుందని,వ్యక్తిగత ఆర్థిక నిర్వ హణ,బడ్జెట్,పెట్టుబడి వంటి ఆర్థిక నైపుణ్యాల ను అర్థంచేసుకొనీ,సమర్థవంతంగా ఉపయోగిం చుకోవలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ రకాల లోన్స్,అగ్రికల్చర్ లోన్సగురించి,సఖి సేవ లు, అంగన్వాడి సేవలు,చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ గురించి తెలియ జే శారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు గన్నబో యిన నరసింహం,ట్రేట్కనర్ పులి శ్రీకాంత్,ల్యాబ్ ఇన్చార్జి పి.వెన్నెల పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




**బెల్లంపల్లి మే 17 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని సోమగూడెం బైపాస్ రోడ్డు మధుర జంక్షన్ హెూటల్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించాడని కాసిపేట ఎస్సై వి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జగన్నాధుల రాజు అతని తమ్ముడు జగన్నాదుల దేవేందర్‌తోపాటు తుంగపిండి రమేష్ లను సంగారెడ్డి జిల్లాకు చెందిన మంగలి ప్రసాద్ ఐచర్ వ్యాన్(ఎపి28టిసి 7923) లో కూలి పని నిమిత్తం రెబ్బెనకు తీసుకువెలుతుండగా మధుర జంక్షన్ హెూటల్ సమీపంలో సోమగూడెం బైపాస్ రోడ్డు వద్ద వారి ఐచర్ వ్యాన్ ను అతివేగంగా ఒక గుర్తు తెలియని లారి వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో జగన్నాథుల దేవేందర్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మరణించాడని,తుంగపిండి రమేష్‌కు గాయాలయ్యాయని ఎస్ఐ తెలిపారు. జగన్నాధుల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### కాంగ్రెస్ నాయకుడు గోస్కుల సదయ్య....





**సుల్తానాబాద్, మే 17 (నినాదం న్యూస్):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కదంబపూర్ గ్రామ ప్రజలకు కాంగ్రెస్ నాయకుడు గోస్కుల సదయ్య సూచించారు. ఈ మేరకు శుక్ర వారం సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రా మంలో కాంగ్రెస్ నాయకుడు గోస్కుల సదయ్య ఇంటింట తిరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని అవగాహన క ల్పించారు. అలాగే ఇంటింటా తిరుగుతూ బావు లను,మినీ ట్యాంకు,గోళాలను పరిశీలించి బ్లీచిం గ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూరాబోయేవర్షాకాల నేపథ్యంలోఅంటువ్యా ధులు దరిచేరకుండా ప్రజలు మరింత అప్రమ త్తంగా ఉండాలని,ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండాచూసుకోవాలనిసూచించారు .


# పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ బి రాహుల్



**బెల్లంపల్లి మే 17 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ బి రాహుల్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మండలంలోని నెంబర్ 2ఇంక్లైన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మోతెగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,చంద్రవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్యతో కలిసి ఆకస్మికంగా పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతు 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభంలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో తాగునీరు, మూత్రశాలలు, సౌచాలయాలు,విద్యుత్ పనులు,నియంత్రిక బోర్డులు,ఫ్యాన్‌ల ఏర్పాటుతో పాటు బాలికల కొరకు ప్రత్యేక మూత్రశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలలోనెలకొన్న చిన్న,పెద్ద మరమ్మత్తు పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహేశ్వర్ రెడ్డి,సహాయ ఇంజనీర్ వినయ్,విద్యాశాఖ సమన్వయకర్తలు చౌదరి సత్య నారాయణ మూర్తి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హజ్‌యాత్రికులను సన్మానించిన మైనార్టీ నాయకులు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 17 (నినాదం న్యూస్):** పవిత్ర హజ్ యాత్రకు తరలి వెళుతున్న సయ్యద్ అజీజ్,రహీం,అబ్దుల్ రవూఫ్ లను బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీ నాయకులు మాట్లాడుతు ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే పవిత్ర హజ్ యాత్రను వారు సంపూర్ణ ఆయురారో గ్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వారు తమ పవిత్ర హజ్ యాత్రను పూర్తి చేసుకొని ఆయురారోగ్యాలతో తిరిగి క్షేమంగా బెల్లంపల్లికి చేరుకోవాలని ఆదేవుడిని ప్రతిఒక్కరు ప్రార్థించాలని కోరారు. వారి యాత్ర శుభప్రదం కావాలని బెల్లం పల్లి పట్టణ మైనార్టీల తరుపున వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ ఆస్మా,మాజి మున్సి పల్ కో ఆప్షన్ సభ్యులు ఎండి నిజామొద్దిన్,మైనార్టీ సీనియర్ నాయకులు ఖాజా పాషా,ప్రజా సంఘాల నాయకుడు ఎండి మునీర్,సలీం భాయ్,ఎండి ఆసిఫ్,షకీల్,ఇబ్రహీం,షేక్ యూనిస్,ఎండి సమీ,ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీజేపీ నేతల వడ్ల కల్లాల సందర్శన


**రైతు సమస్యలపై బీజేపీ రణభేరీ....**

**20న తహిసిల్దార్, కలెక్టర్లకు వినతి పత్రాలు**

**21న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షలు**

**కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ నేతల కార్యాచరణ షురూ**

**బీజేపీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన బండి సంజయ్**



కరీంనగర్, మే 17(నినాదం న్యూస్) : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రైతు సమస్యలపై భారతీయ జనతా పార్టీ రణభేరీ మోగించింది. ఒకవైపు 6 గ్యారంటీల అమలుపై వివిధ రూపాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించిన బీజేపీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా రణభేరీ మోగించింది. అందులో భాగంగా బీజేపీ నేతలంతా తమ తమ ప్రాంతాల్లో వడ్ల కల్లాలను సందర్శించి రైతులకు అండగా నిలవాలని నిర్ణయించింది. ఇప్పటికే అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తున్న బీజేపీ నాయకత్వం. ప్రకృతి వైపరీత్యాలను అధిగమించి పండించిన వడ్లను కల్లాల వద్దకు తీసుకొచ్చి రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబిస్తున్న తీరును కల్లాల సందర్శన ద్వారా ఎండగట్టాలని నిర్ణయించింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండల కమిటీలు, ఆ పైస్థాయి నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించేందుకు వడ్ల కల్లాలను సందర్శించాలని కోరారు. తద్వారా పంట నష్టం వివరాలను సేకరించడంతోపాటు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లను కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని, సన్నాలు, దొడ్డు అనే తేడా లేకుండా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అండగా నిలవాలని కోరారు. దీంతోపాటు రైతు భరోసా కింద వచ్చే వానాకాలం సీజన్ నుండి రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12వేలు ఇచ్చేదాకా సర్కార్ పై వివిధ రూపాల్లో నిరసనలు తెలపాలని సూచించారు. రైతులకు ఇచ్చిన హామీలతోపాటు 6 గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఉదాసీన వైఖరి అవలంబిస్తోందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలంటే దాదాపు రూ.35 వేల కోట్ల నిధులు అవసరమని ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేవని అన్నారు. వీటితోపాటు 6 గ్యారంటీల అమలుకు మరో రూ.లక్ష కోట్ల నిధులు అవసరమవుతాయన్నారు. ఈ నిధులను సమీకరించడంతోపాటు 6గ్యారంటీల అమలు కోసం విధివిధానాలను రూపొందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు 'స్థానిక సంస్థల' ఎన్నికలను తెరపైకి తీసుకొస్తోందన్నారు. కాంగ్రెస్ సర్కార్ నిర్వాకంవల్ల రాష్ట్ర ప్రజలతోపాటు రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో పడిపోయారన్నారు. పండించిన వడ్లను కూడా అమ్ముకోలేని దుస్థితిలో ఉండిపోయారన్నారు. ఈ సంక్షోభ సమయంలో రైతులకు అండగా నిలవడంతోపాటు వడ్లను కొనుగోలు చేసే వరకు, బోనస్ ఇచ్చే వరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా శనివారం వడ్ల కల్లాలను సందర్శించాలని ఆదేశించారు. ఎల్లుండి ఆదివారం అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో మీడియా సమావేశాలు నిర్వహించి రైతులు పడుతున్న బాధలను ప్రపంచానికి తెలియజేయాలన్నారు. అలాగే సోమవారం 20 అన్ని మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో తహిసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు రైతు సమస్యలపై వినతి పత్రం అందజేయాలని ఆదేశించారు. అదే విధంగా ఈనెల 21న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో రైతుల పక్షాన దీక్షలు చేపట్టాలని కోరారు. అయినా ప్రభుత్వం దిగిరాని పక్షంలో బీజేపీ చేపడుతున్న ఆందోళనను మరింత తీవ్రతరం చేసేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు.

## మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థిని డిస్క్వాలిఫై చేయాలి

**సిఇవో వికాస్ రాజుకు రఘునందన్ ఫిర్యాదు**

హైదరాబాద్ (నినాదం న్యూస్) : లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని డిస్క్వాలిఫై చేయాలని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు సీఈఓకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తెలంగాణ సీఈఓ వికాస్ రాజ్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించాశారు. ఈ ఎన్నికల్లో ఒక్కో ఓటర్‌కు ఆయన రూ. 500లు పంపిణీ చేశారని ఆరోపించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక పోలీసులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. పోలింగ్ బూత్‌ల వారీగా లెక్కలు కట్టి ఎన్వలప్ కవర్‌లలో ఒక్కో గ్రామానికి డబ్బులు పంపిణీ చేశారని చెప్పారు. 20కి పైగా కార్లు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే చేగుంట ఎస్ఐ ఒక్క కారును పట్టుకున్నారని.. అందులో డబ్బులు దొరికాయని అన్నారు. సీపీ సిద్దిపేట, ఎస్పీ మెదక్‌కు సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు.ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో హరీష్ రావు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు డబ్బుల పంపిణీ చేశారని ఆరోపించారు. రూ. 84లక్షలు 27 పోలింగ్ బూత్‌లకు పంపిణీ చేసే డబ్బులు ఒక్క కారులో దొరికాయని ఆరోపణలు చేశారు. రూ. 84లక్షల డబ్బులను ఃఖా అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఖాతాలో వేసి డిస్క్వాల్గి÷ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇంకా బీఆర్ఎస్ అధికారంలో ఉందని పోలీసులు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఇక్కడ న్యాయం జరగకపోతే ఢిల్లీకి పోయి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ఎఫ్ఐఆర్‌లో వెంకట్రామిరెడ్డిని ం5గా చేర్చారని.. ఈ విషయాన్ని ఎలక్షన్ కమిషన్ గుర్తించాలని రఘునందన్ రావు తెలిపారు.

## ప్రజలు లబ్దిపొందేలా రియల్ ప్రోత్సాహకాలు

**హరిత భవనాల నిర్మాణాలకు మరింత ఆదరణ**

**గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షో ప్రారంభంలో మంత్రి శ్రీధర్ బాబు**




హైదరాబాద్ (నినాదం న్యూస్) : ప్రతి పౌరుడు లబ్ది పొందేలా తమ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు ఉంటాయని తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. నిర్మాణ రంగంలో హరిత భవనాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నగరంలోని హైటెక్స్‌లో గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షోను మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. 40 శాతం విద్యుత్‌ను నిర్మాణరంగం వినియోగిస్తోంది. కర్బన ఉద్గారాలు సైతం వెలువడుతున్నాయి. హరిత భవనాల గురించి కొనుగోలు దారులకు నిర్మాణ సంస్థలు అవగాహన కల్పించాలి. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వీటి నిర్మాణం ప్రారంభమైంది. ప్లాస్టిక్ వినియోగంపై కేంద్రంలోని అప్పటి మన్మోహన్‌సింగ్ సర్కారు కఠిన చట్టాలను తీసుకొచ్చింది. గతంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ఆకస్మిక తనిఖీలు చేశాను. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మా ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఐటీ రంగంలో రూ.వేలకోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. దీనివల్ల ఉద్యోగాలతో పాటు పరోక్షంగా ఎన్నో అవకాశాలు లభిస్తాయి. సులభతర వాణిజ్య విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పెట్టుబడిదారులు, నిర్మాణ సంస్థలు, స్థిరాస్తి రంగానికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని శ్రీధర్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పసుపు వర్ణ శోభితం.. నింగి నేల ఏకం

మా క్లిక్ మీ లుక్ నినాదం





పకృతి అందాలను ఆరబోసింది. ఆకాశంలో పసుపు వర్ణం శోభాయమానమయింది. నింగి నేల కలిసినట్లుగా కనిపించిన దృశ్యం వీక్షకులకు కనువిందు చేసింది. పెద్దపల్లి జిల్లా మంథని తమ్మ చెరువు వద్ద శుక్రవారం సాయంత్రం వావ్ అని పించే దృశ్యం నినాదం ప్రతినిధి కెమెరా కు చిక్కింది

కొట్టె రవీందర్, పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్

## విజయవాడ హైవేపై తరచూ రోడ్డు ప్రమాదాలు

**17 బ్లాక్ స్పాట్స్ గర్తించిన అధికారులు**

**ప్రమాదాల నివారణపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష**



హైదరాబాద్ (నినాదం న్యూస్) : హైదరాబాద్ – విజయవాడ హైవేపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. ఆ స్థాయిలోనే ప్రమాదాలూ జరుగుతుండటం అధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. హైదరాబాద్ – విజయవాడ హైవేపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్న 17 బ్లాక్ స్పాట్స్‌ని అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో ప్రమాదాలను తగ్గించే అంశంపై డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈఎన్సీ గణపతి రెడ్డి, జాతీయ రహదారుల శాఖ అధికారులు పాల్గొన్నారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఎన్ హెచ్ 65పై 17 ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించారు. ప్రాంతాల్లో అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టు జాతీయ రహదారుల శాఖ గుర్తించింది. సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం, కొన్నిచోట్ల ఆరు లేన్లుగా రోడ్డు నిర్మాణం చేయడం, జంక్షన్ డెవలప్ మెంట్స్, ÷ఎజఖ (వెహికిల్ అండర్ పాస్)ల నిర్మాణం, రెండు వైపుల సర్వీస్ రోడ్ల నిర్మాణం వంటి చర్యలతో బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల్లో ప్రమాదాలను నివారించాలని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రితో సమావేశం అనంతరం ప్రమాదాల నివారణకు చేపట్టబోతున్న పనుల్లో స్పష్టత రానుంది.ఈ రహదారిపై ఎక్కువ డ్యామేజ్ లు అయినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. మొత్తం 17 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని, వాటిని సంస్కరించేం దుకు చర్యలు తీసుకునే అంశంపై ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తోంది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. అండర్ పాస్ లు ఉన్న ప్రదేశాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై అధికారులతో మంత్రి చర్చించారు. చిన్నపాటి వర్షానికే నగర రోడ్లు నదులను మరిపిస్తున్నాయి. దీని ప్రభావంతో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. కాలనీలు జలమయం అవుతున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి తీసుకోవాలల్సిన చర్యలపై అటు జీహెచ్ఎంసీ అధికారులతోనూ మంత్రి చర్చించారు. కొత్త రోడ్లు వేసే చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూ ఉంది. దీనికి తోడు తాత్కాలికంగా వేసిన రోడ్లు డ్యామేజీ అవుతున్నాయి. వాటి మరమ్మతులకు తీసుకోవాల్సిన చర్యలపైనా మంత్రి రివ్యూ చేస్తున్నారు. ఈ సమావేశంలో ఈఎన్సీ గణపతిరెడ్డి, నాయ్ ఆర్వో రజక్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో తారల తళుక్కులు

**క్యాట్ వాక్‌తో ఆకట్టుకున్న ఐశ్వర్య.. ఊర్వశి రౌతాల**



అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్‌కు ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో సినీ తారలు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తుంటారు. ప్రస్తుతం 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు. కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో మన తారలు తళుక్కుమన్నారు. ఇద్దరు తారలు తమ అందాల ఆరబోతతో ఆకట్టుకున్నారు. ఇందులో మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్ తళుక్కుమన్నది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆ బ్యూటీ క్యాట్‌వాక్ చేసింది. మెగాలోపోలిస్ ఫిల్మ్ కోసం ఆమె రెడ్‌కార్పెట్‌పై జిగేల్మన్నది. ఫాల్గుణి అండ్ షేన్ పీకాక్ డిజైనర్లు రూపొందించిన బ్లాక్ గౌన్‌లో ఐశ్వర్య దర్శనమిచ్చింది. గత రెండు దశాబ్దాల నుంచి కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య.. ఫిల్మ్ లవర్స్‌ను థ్రిల్ చేస్తూనే ఉన్నది. త్రీడీ మెటాలిక్ ఎలిమెంట్స్ ఉన్న మోనోక్రోమ్ గౌన్‌లో ఐశ్వర్య కనిపించారు. అయితే ఐశ్వర్య కుడి చేతికి ఇటీవల గాయమైంది. అయితే ఏ కారణం చేత ఆమెకు గాయమైందో తెలియదు. కానీ చేతి కట్టుతోనే ఆమె క్యాట్‌వాక్‌లో పాల్గొన్నది. ఐశ్వర్య కూతురు ఆరాధ్య కూడా ఫిల్మ్ ఫెస్టివల్‌లో కనిపించింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, అదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమిచ్చారు. 77వ కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య క్యాట్‌వాక్‌లో పాల్గొనడం ఇది 21వసారి. ఐశ్వర్య రాయ్ బచ్చన్ రెడ్ కార్పెట్‌పై క్యాట్ వాక్‌తో ఆకట్టుకోగా.. తాజాగా మరో నటి ఊర్వశి రౌతేలా సైతం సందడి చేసింది. కస్టమ్ మేడ్ గౌనులో హొళయలు పోతూ అందరినీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఊర్వశి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, అదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమివ్వనున్నారు.



## నినాదం సినిమా



## లగ్గం మూవీ డబ్బింగ్ పార్ట్

టాలీవుడ్ యువ నటులు సాయిరోనక్, ప్రగ్యా నగ్రా జంటగా నటిస్తున్న చిత్రం 'లగ్గం'. పెళ్లి నేపథ్యంలో తెలుగు సంప్రదాయాలను కళ్లకు కడుతూ తెరకెక్కుతున్న ఈ సినిమాకు రమేశ్ చెప్పాల దర్శకత్వం వహిస్తుండగా.. నటకిరిటి రాజేంద్రప్రసాద్ చాలా రోజుల తర్వాత కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే తాజాగా ఈ మూవీ డబ్బింగ్ పనులు మొదలుపెట్టినట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. రాజేంద్రప్రసాద్ తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్న ఫొటోను ఎక్స్ వేదికగా పంచుకుంది. ఈ సినిమాపై దర్శకుడు మాట్లాడుతూ.. పెళ్లి తాలూకు ఆటపాటలు, మర్యాదలు, భావోద్వేగాలతో సాగుతుంది. తెలంగాణ నేపథ్యంలో చక్కటి ప్రేమకథగా అలరిస్తుంది' అన్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాలో రోహిణి, సప్తగిరి, ఎల్బీ శ్రీరామ్, రఘుబాబు ముఖ్య పాత్రలు పోషిస్తుండగా.. వేణుగోపాల్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: బాల్‌రెడ్డి, సంగీతం: చరణ్ అర్జున్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: రమేష్ చెప్పాల.


## ప్రభాస్ పోస్ట్‌పై అభిమానుల తర్జనభర్జలు




టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ పెట్టిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. చాలా అరుదుగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీంతో అది టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. 'డార్లింగ్స్.. ఎట్టకేలకు మన జీవితంలోకి ఓ ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారు. వెయిట్ చేయండి' అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో చెప్పిన ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఫ్యాన్స్ ఎక్స్‌లో షేర్ చేస్తున్నారు. ఆయన నటిస్తోన్న 'కల్కి' సినిమాలో కమల్ హాసన్ లుక్ రిలీజ్ చేయనున్నట్లు టాక్. ఈ సినిమా ప్రమోషన్స్ కోసమే ఈ పోస్ట్ పెట్టినట్లు సమాచారం. తనకు కమల్ హాసన్ అంటే ఎంత ఇష్టమో ప్రభాస్ ఇప్పటికీ చాలా సార్లు చెప్పారు. ఆయన ఈ సినిమాలో భాగమైనట్లు వెల్లడించినప్పుడు కూడా ఆనందంతో పోస్ట్ పెట్టారు.. 'నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయే క్షణం. కమల్ హాసన్ లాంటి లెజెండరీ నటుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నా' అని అన్నారు. ఇప్పుడు కూడా ఆయన కోసమే ప్రభాస్ ఈ పోస్ట్ పెట్టినట్లు అర్థమవుతోంది. మరికొందరు మాత్రం ఆయన పెళ్లి గురించి పెట్టారని చర్చించు కుంటున్నారు.

## గేమ్ ఛేంజర్ తరవాతే బుచ్చిబాబుతో సినిమా

గ్లోబల్‌స్టార్ రాంచరణ్ హీరోగా, అగ్ర దర్శకుడు శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న 'గేమ్ ఛేంజర్' షూటింగ్ మొదలై చాలా కాలం అయినా ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. ఇటీవల తాజా షెడ్యూల్ మొదలు పెట్టారు. అక్టోబర్‌లో విడుదల చేయాలన్న తాపత్రయంతో శరవేగంగా చిత్రీకరణ చేస్తున్నారు. ఈ చిత్రం తర్వాత రామ్‌చరణ్ 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'ఆర్‌సీ 16' వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రం చేయబోతున్నారు. ఇటీవల గ్రాండ్‌గా ఈ చిత్రం పూజా రెగ్యులర్ షూటింగ్ ఇంకా మొదలు కాలేదు. దర్శకుడు బుచ్చిబాబు అయితే షూటింగ్ ఎప్పుడు మొదలుపెడదామా అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అయితే 'గేమ్ చేంజర్' షూటింగ్ పూర్తి కాకుండా రాంచరణ్ ఈ సినిమా షూటింగ్ పాల్గొనకూడదని ఫిక్స్ అయ్యారట. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. 'ఆర్‌సీ 16' షూటింగ్‌ను జూనలో ప్రారంభించ నున్నట్లు సమాచారం. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్ ఎంపికయ్యారు. గేమ్ ఛేంజర్ చిత్రాన్ని అక్టోబర్ 10 న విడుదల చేయాలని మేకర్స్ ఎలాన్ చేస్తున్నట్లు సమాచారం.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741